: యూపీఐ సరికొత్త చరిత్ర..

భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) చారిత్రక మైలురాయిని అధిగమించింది. చరిత్రలో తొలిసారిగా ఒకే నెలలో 20 బిలియన్ల (2000 కోట్లు) లావాదేవీల మార్కును దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ఆగస్టు నెలకు సంబంధించిన గణాంకాలను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) సోమవారం విడుదల చేసింది.



# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | మంగళవారం | 02-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:167 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## ప్రజలను మోసం చేసేవాళ్లే
# గొప్ప లీడర్లు

- రాజకీయాలపై మరోసారి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు
- తాను పనిచేసే రంగంలో నిజం మాట్లాడటం నిషిద్ధమని వ్యాఖ్య
- షార్ట్‌కట్‌లు జీవితాన్ని షార్ట్‌గా కట్ చేస్తాయని ప్రజలకు హితవు లీడర్లు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్01,(నిజం చెపుతాం)**

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి రాజకీయాలపై తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలను మోసం చేసేవారినే గొప్ప నాయకులుగా పరిగణిస్తారని, తాను పనిచేసే రంగంలో మనస్ఫూర్తిగా నిజం మాట్లాడటం నిషిద్ధమని అన్నారు. నిర్మొహమాటంగా మాట్లాడతారనే పేరున్న గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.వివరాల్లోకి వెళితే, నాగ్‌పూర్‌లో 'అఖిల భారత మహానుభావ పరిషత్తు' నిర్వహించిన ఒక కార్యక్రమంలో నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవితంలో విజయం సాధించడానికి అడ్డదారులను ఎంచుకోవద్దని ప్రజలకు సూచించారు. "ఏదైనా సాధించడానికి ఒక షార్ట్ కట్ ఉంటుంది. కానీ, మీరు షార్ట్ కట్ వాడితే, అది మిమ్మల్ని షార్ట్‌గా కట్ చేస్తుంది.

## ఉప రాష్ట్రపతి బరిలో నిలిచిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి
# మద్దతు ఇవ్వాలి



- చంద్రబాబు, పవన్, కేసీఆర్, జగన్‌కు విజ్ఞప్తి చేస్తున్నా... తెలుగువాడికి అవకాశం వచ్చింది: రేవంత్ రెడ్డి
- రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలు పక్కన పెట్టాలన్న రేవంత్ రెడ్డి
- ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతివ్వాలన్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్,సెప్టెంబర్01, (నిజం చెపుతాం)**

ఉపరాష్ట్రపతిగా తెలుగు వ్యక్తిని గెలిపించుకునే అవకాశం వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మద్దతు ఇవ్వాలని తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులకు ఆయన విజ్ఞప్తి చేశారు. "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కన పెట్టి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలి" అని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని తెలిపారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యం ఉందని అన్నారు.రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలనే అజెండాతో ఎన్డీయే అభ్యర్థిని నిలబెట్టిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు.రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపిందని చెప్పారు. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చని, కానీ తెలుగు వ్యక్తికి అవకాశం వచ్చిందని వ్యాఖ్యానించారు.



## ఉత్తర తెలంగాణలో భారీ నుంచి
# అతి భారీ వర్షాలు

- వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం
- తెలంగాణ, ఏపీలలోని పలు జిల్లాల్లో వర్షాలు
- వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

**హైదరాబాద్,సెప్టెంబర్01,(నిజం చెపుతాం)**

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాబోయే రెండు రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, పెద్దపల్లి, హన్మకొండ, జగిత్యాల, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.



## చిరు వ్యాపారికి
# రూ.141 కోట్ల షాక్

- చిరు వ్యాపారికి రూ.141 కోట్లకు పైగా అమ్మకాలపై ఐటీ నోటీసులు
- తన పాన్ కార్డును దుర్వినియోగం చేశారని బాధితుడి ఆరోపణ
- ఢిల్లీలో తన పేరుపై ఆరు కంపెనీలు ఏర్పాటు చేసిన మోసగాళ్లు

**సెప్టెంబర్01,(నిజం చెపుతాం)**

ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో ఓ చిన్న కిరాణా దుకాణం నడుపుకునే వ్యక్తికి ఆదాయ పన్ను (ఐటీ) శాఖ నుంచి ఊహించని షాక్ తగిలింది. ఏకంగా రూ. 141 కోట్లకు పైగా అమ్మకాలు జరిపినట్లు ఆయనకు నోటీసులు అందాయి. తన పాన్ కార్డును ఎవరో దుర్వినియోగం చేసి ఈ భారీ మోసానికి పాల్పడ్డారని బాధితుడు వాపోతున్నాడు.

## కాళేశ్వరంపై కుట్ర..
# నీళ్లన్నీ ఆంధ్రాకే..

**రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల ఆందోళనలకు బీఆర్ఎస్ పిలుపు**



- కాళేశ్వరం దర్యాప్తును సీబీఐకి అప్పగించాలనుకోవడంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- ఇది ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసే కుట్ర అని సంచలన ఆరోపణ
- గోదావరి జలాలను ఆంధ్రాకు తరలించేందుకే ఈ ప్లాన్ అని విమర్శ
- కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ధ్వజం
- తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసి, కాళేశ్వరాన్ని ఎండబెట్టి, మన నీటిని పక్క రాష్ట్రాలకు తరలించే పెద్ద కుట్ర
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్01, (నిజం చెపుతాం)**

కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలనుకోవడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని, తెలంగాణ జీవనాడి అయిన ఈ ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించేందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పాటు ఆందోళనలు చేపట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పార్టీ నేతలతో సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగించడం అంటే, దానిని పూర్తిగా మూసివేయడమేనని అన్నారు. "ఇది కేవలం కేసీఆర్‌పై జరుగుతున్న దాడి కాదు. తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసి, కాళేశ్వరాన్ని ఎండబెట్టి, మన నీటిని పక్క రాష్ట్రాలకు తరలించే పెద్ద కుట్ర" అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి ఈ కపట నాటకం ఆడుతున్నాయని, ఈ రెండు పార్టీల కుట్రలను సమర్థంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.నిన్నటి వరకు సీబీఐని వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి, ఒక్కరోజులోనే మాట మార్చడం వెనుక ఉన్న శక్తులు ఏంటో ప్రజలకు తెలియాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తెలంగాణ ప్రయోజనాలకు గండి కొడుతోందని ధ్వజమెత్తారు. తమకు కేసులు, విచారణలు కొత్త కాదని, ఏ ఏజెన్సీతో విచారణ జరిపించినా భయపడేది లేదని ఆయన తేల్చిచెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని, ఈ కుట్రలను ప్రజల ముందు ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు.చంద్రశేఖర్ రావును అప్రతిష్టపాలు చేయడానికి, నదీ జలాలపై తెలంగాణ హక్కులను బలహీనపరచడానికి కాంగ్రెస్ బిజెపితో చేతులు కలుపుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఇటువంటి బెదిరింపులకు భయపడబోనని ఆయన ప్రతిజ్ఞ చేశారు.

## కాళేశ్వరంపై మా పోరాటం
# ఫలించింది

**బీఆర్ఎస్ బాధ్యత వహించాల్సిందే: కేంద్ర మంత్రి బండి సంజయ్**

- కాళేశ్వరంపై బీజేపీ వైఖరే సరైందని రుజువైందన్న బండి సంజయ్
- బీఆర్ఎస్‌ను కాపాడేందుకే కాంగ్రెస్ చర్యలు ఆలస్యం చేసిందని ఆరోపణ



**హైదరాబాద్,సెప్టెంబర్01,(నిజం చెపుతాం)**

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై తమ పార్టీ బీజేపీ మొదటి నుంచి అనుసరిస్తున్న వైఖరే సరైందని మరోసారి స్పష్టమైందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు బీఆర్ఎస్ పూర్తి బాధ్యత వహించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.ఈ అంశంపై ఈరోజు ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం అవినీతిపై తాము మొదటి నుంచి సీబీఐ విచారణ కోరుతున్నామని గుర్తుచేశారు. అయితే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను కాపాడే ఉద్దేశంతోనే ఇన్నాళ్లూ చర్యలు తీసుకోవడంలో జాప్యం చేసిందని ఆరోపించారు.

## శాంతి ప్రయత్నాలకు భారత్ పూర్తి
# మద్దతు...

- ఎస్‌సీఓ సదస్సులో రష్యా అధ్యక్షుడి కీలక వ్యాఖ్యలు
- అమెరికాతో అవగాహన శాంతికి మార్గం వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిన పుతిన్
- సదస్సులో పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశమైన ప్రధాని మోదీ



**సెప్టెంబర్01,(నిజం చెపుతాం)** ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించే దిశగా భారత్ చేస్తున్న కృషిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఎంతగానో ప్రశంసించారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఈ విషయంలో భారత్, చైనా సహా ఇతర వ్యూహాత్మక భాగస్వాముల సేవలను తాము ఎంతగానో గౌరవిస్తున్నామని స్పష్టం చేశారు. అంతర్జాతీయ వేదికపై భారత్ పాత్రను పుతిన్ బహిరంగంగా కొనియాడటం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికాతో చర్చలు సానుకూలంఇదే సదస్సులో పుతిన్ మాట్లాడుతూ.. గత నెలలో అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సమావేశంలో కుదిరిన అవగాహనలు.



## స్మితా సభర్వాల్‌పై
# చర్యలు తీసుకోండి

**ప్రభుత్వానికి పీసీ ఘోష్ కమిషన్ సిఫార్సు**

- కాళేశ్వరం బ్యారేజీలపై పరస్పర విరుద్ధ సమాధానాలిచ్చిన స్మితా సభర్వాల్
- బ్యారేజీల నిర్మాణంలో తన ప్రమేయం లేదని విచారణలో వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్01,(నిజం చెపుతాం)**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు కీలక బ్యారేజీల నిర్మాణ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ బ్యారేజీల నిర్మాణంలో ఆమె పాత్ర అత్యంత కీలకమని తేల్చిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన విధుల్లో స్మిత తీవ్ర నిర్లక్ష్యం వహించారని ఘాటు వ్యాఖ్యలు చేసింది. అంతేకాకుండా, ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి గట్టిగా సిఫార్సు చేసింది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అమలు చేసినందుకు,సీఎం రేవంత్ రెడ్డి కృషి

రామగుండం సెప్టెంబర్ 1,( నిజం న్యూస్) రాహుల్ గాంధీ సూచన మేరకు భారతదేశంలోనే, ఎక్కడ లేనటువంటి బీసీలకు న్యాయం చేయాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధముగా కృషిచేసి, మంత్రివర్గ సహకారంతో అసెంబ్లీలో బిల్లు పాస్



చేయడం జరిగింది.ఈ సందర్భంగా..బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా, రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు పోలవేణి నరేష్,బీసీల అభ్యున్నతికి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రామగుండం ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాల గణపతికి పూజలు నిర్వహించిన గూడూరు సీఐ సూర్య ప్రకాష్

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 01 నిజం చెబుతాం గూడూరు మండల పరిధిలోని సనాతన శివాలయంలో ఆరవ రోజు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాల గణపతికి పూజలు నిర్వహించి స్వామివారి సేవలో పాల్గొన్న గూడూర్ సి ఐ సూర్య ప్రకాష్ ఈ కార్యక్రమంలో మేరెడ్డి సురేందర్ ఆలయ అర్చకులు పోలీస్ సిబ్బంది రాజేష్ భక్తులు పాల్గొన్నారు



## పదవి విరమణ పొందిన జనరల్ అసిస్టెంట్ కు,ఘన సన్మానం

రామగుండం సెప్టెంబర్ 1, (నిజం న్యూస్) అర్జీ వన్ ఏరియా వర్కుషాప్ లో.. సోమవారం రోజున,38 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకొని,పదవి విరమణ పొందిన పంగ పోచయ్య జనరల్ అసిస్టెంట్ ని,ఏరియా వర్క్ షాప్ కార్మికులు, అధికారులు,యూనియన్ నాయకులు ఘనంగా..సన్మానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో..వర్క్ షాప్ డీ.జీ.ఎం గీతేంద్ర సింగ్,ఇంజనీర్లు చంద్ర శేఖర్,శ్రీనివాస్,రామకృష్ణ మరియు ఆఫీస్ సూపరిండెంట్ నార్ల శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ మనోహర్,వర్క్ షాప్ పిట్ సెక్రటరీ బలుసు రవి,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చంద్రమోహన్,యూనియన్ నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.



# నగల దొంగలు దొరికారు





రామగుండం సెప్టెంబర్ 1, (నిజం న్యూస్)చెన్నూరు ఎస్ బీ ఐ శాఖలో ఆభరణాలు కాజేసిన కేసులో 44 మంది అరెస్టు నిందితుల్లో బ్రాంచ్ మేనేజర్,క్యాషియర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి 15 కిలోల ఆభరణాలు రికవరీ మీడియాకు వివరాలు వెల్లడించిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝామంచి ర్యాల జిల్లా, చెన్నూర్ ఎస్ బిఐ శాఖలో బంగారు ఆభరణాలు,నగదు దుర్వినియోగం విష యంలో బ్యాంకు ఉద్యోగులు ముగ్గురితో పాటు..44 మందిని అరెస్టు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఆదివారం రామగుండం పోలీస్ కమిషన రేట్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో..చెన్నూర్ బ్యాంకు నేర వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..చెన్నూర్ ఎస్ బిఐలో జరిగిన నేర విషయమై ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్ రితేష్కుమార్ గుప్తా,ఈ నెల 23 వ తేదీన,చెన్నూర్ పోలీస్ స్టేషన్ లో 402 గోల్డ్ లోన్ ఖాతాల ఆభరణాలు (25.17 కిలోల బంగారం), రూ.1.10 కోట్ల నగదు దుర్వినియెగం జరిగిందని,ఫిర్యాదు చేశారని అన్నారు.ఆయన ఫిర్యాదు మేరకు,మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ పర్యవేక్షణలో.. నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. దర్యాప్తు బాధ్యతలను జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్ కు అప్పగించామని అన్నారు.ఆధారాల సేకరణలో..అదే బ్యాంకులో పనిచేస్తున్న క్యాషియర్ నరిగే రవీందర్ ఖాతాలో.. ఆడిట్ నిర్వహించగా, అనుమానస్పద డిపాజిట్లు ఉన్నట్లు తేలిందని తెలిపారు.రవీందరును విచారించగా..2024 అక్టోబర్ కు ముందే,ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ లో రూ.40 లక్షలు పోగొట్టు కున్నట్లు తెలిపాడని,నష్టాన్ని పూడ్చు కోవాలని,మళ్లీ బెట్టింగ్ కొనసా గించాలని బ్రాంచ్ మేజేజర్ వెన్నపురెడ్డి మనోహార్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగి లక్కాకుల సందీప్ తో కలిసి,మోసానికి పాల్పడ్డాడని అన్నారు. బ్యాంక్ కరెన్సీ చెస్ట్ తాళం మేనేజర్,క్యాషియర్ వద్ద ఉండేదని,మనోహర్ తాళాన్ని రవీందర్ కు ఇచ్చాడని అన్నారు. 2024 అక్టోబర్ నుండి, తరచూ..గోల్డెన్ చెస్ట్ నుండి బంగారం తీసి తన స్నేహితులు కొంగోండి భీరేష్ (సేల్స్ మేనేజర్,ఎస్ బి ఎఫ్ సి మంచిర్యాల),కోడాటి రాజశేఖర్ (కస్టమర్ రిలేషన్ మేనేజర్,ఎస్ బీ ఎఫ్ సి మంచిర్యాల),బొల్లి కిషన్ (సేల్స్ ఆఫీసర్,ఎస్ బి ఎఫ్ సీ మంచిర్యాల)కు అప్పగించే వాడని తెలిపారు.వారంతా ఆ బంగారాన్ని ప్రయివేటు ఫైనాన్స్ కంపెనీలలో తాకట్టు పెట్టి,డబ్బును ముందుగా తమ ఖాతాల్లో జమ చేసుకొని,అనంతరం కమీషన్ తీసుకొని మిగతా డబ్బును రవీందర్ కు బదిలీ చేసేవారని తెలిపారు.నిందితులు 44 మంది పేర్లతో..10 ప్రయివేటు గోల్డ్ లెండింగ్ కంపెనీలలో 142 గోల్డు లోన్లు తీసుకు న్నట్లు తెలిపారు.క్యాషియర్ రవీందర్ బ్రాంచ్ మేనేజర్ మనోహార్ తో కుమ్మక్కై తనభార్య, మరిది,స్నేహితుల పేర్లతో తప్పుడు గోల్డ్ లోన్లు42 మంజూరు చేసి, ఎలాంటి బంగారం కుదవ పెట్టకుండానే రూ.1.58 కోట్లు (4.14 కిలోల బంగారం విలువ)విత్ డ్రా చేసుకున్నాడని తెలిపారు.రవీందర్ ఏ టి ఎం లలో..నగదు రీఫిల్ చేసే సమయంలో కూడా,డబ్బు అపహరించేవాడని, తెలిపారు.ముగ్గురు బ్యాంకు ఉద్యోగులతో సహా..44 మంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు.15.23 కిలోల బంగారు ఆభరణాలురికవరీ కాగా,మరికొన్ని రికవరీ కావాల్సి ఉందని అన్నారు.బ్యాంక్ కేసును తక్కువ కాలంలోనే, చాకచక్యంగా ఛేదించినందుకు డిసిపి భాస్కర్,ఎసిపి వెంకటేశ్వర్,చెన్నూర్ సిఐ దేవేందర్,రూరల్ సీఐ బన్సీలాల్,శ్రీరాంపూర్ సీ.ఐ వేణుచందర్,మంచిర్యాల రూరల్ సిఐ అశోక్,తదితరులను పోలీస్ కమిషనర్ అభినందించి,రివార్డులు అందజేశారు.

# మోడీ కెసిఆర్ ల నియంత పాలన వల్ల వామపక్ష ఉద్యమకారులపై అక్రమ కేసులు

**- అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి బి విజయ సారథి సాధుల శ్రీనివాస్ మండల వెంకన్న డిమాండ్**

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్,01(నిజం న్యూస్ )నాడు బీఆర్ఎస్ బిజెపి పాలనలో మోడీ కేసీఆర్ నియంతృత్వ పోకడల నల్ల చట్టాలు తీసుకోవచ్చి రైతులను ఇబ్బంది పెడుతున్న బిజెపి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయకుండా ఇబ్బందుల గురి చేస్తుంటే వామపక్ష మేకలు వారికి మద్దతుగా అండగా నిలిచి పోరాటాలు చేసిన భాగంగా నేడు కోర్టుకు హాజరవడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నేత మండల వెంకన్నలు మాట్లాడుతూ నాడు వామపక్ష పోరాటాల వల్ల మోడీ నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నాడు అన్నారు కార్మికుల కోసం చేసిన పోరాటంలో భాగంగా ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేశారన్నారు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వామపక్ష నేతలపై ఉన్న అక్రమ కేసులు ఎత్తివేయాలి అన్నారు ఈ



సందర్భంగా కోర్టుకు హాజరైన వారిలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆకుల రాజు గుణగంటి రాజన్న పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న నర్రా శ్రావణ్ లింగ్య నాయక్ గుజ్జు దేవేందర్ సామ పాపయ్య వరిపల్లి వెంకన్న మేక వీరన్న తండా మాధవి కుంట ఉపేందర్ సమ్మెట రాజమౌళి జగ్గన్న హేమానాయక్ రావుల రాజు గౌని వెంకన్న శ్రీలత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,... అదనపు కలెక్టర్ డి.వేణు

రామగుండం సెప్టెంబరు 1, (నిజం న్యూస్) అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని, అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారుసోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లాగలమర్రి గ్రామానికి చెందిన గొర్రె సునీల్ నంది మేడారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల విద్యాలయంలో.. ఆరవ తరగతిలో సీటు ఖాళీగా ఉన్నందున ఆ సీటు తన కూతురు గొర్రె సమన్వితకు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్సి శాఖ అధికారి కు రాస్తూ.. అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గోదావరిఖని నగరం శాద్ నగర్ కు చెందిన ఎం.శేషగిరి రావు తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ..దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.గోదావరిఖని జవహర్ నగర్ కు చెందిన షహీదా బేగం తనకు ఎక్కడైనా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు



చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవకాశం అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారుఅంతర్గాం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన సుంకరి రవీందర్ తన కరెంట్ బిల్లులో ఎస్.రవీందర్ కు ఏ.రవీందర్ అని వస్తుందని తన పేరును మార్పు చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్.ఈ ఎలక్ట్రిసిటీ కు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేయిట్ ఆసుపత్రుల్లో జర్నలిస్టుల కుటుంబాలకు రాయితీపై వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ కు టిఎస్ జేయు వినతి.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 1: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్ట్ కుటుంబాలకు జిల్లాలోని అన్ని ప్రైవేటు, కార్పోరేట్ ఆస్పత్రులు, డయోగ్నస్టిక్స్ సెంటర్ లలో 50శాతం రాయితీ పై వైద్య సేవలు అందించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ టిఎస్ జేయు(తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్) జిల్లా నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిఎస్ జెయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్ లు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రింట్స్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎలాంటి జీతభత్యాలు లేకుండా పనిచేస్తూ అహర్నిశలు ప్రజాసేవకు పాటుపడుతున్నారని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమం, అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్తూ పరిష్కరించేందుకు అలుపెరుగని కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంలో



జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే చాలా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్ట్ కుటుంబానికి జయశంకర్ భూపాలపల్లిలోని అన్ని ప్రైవేటు, కార్పోరేట్ ఆస్పత్రులతో పాటు డయోగ్నస్టిక్స్ సెంటర్లలో 50%శాతం రాయితీతో వైద్య సేవలు అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ తరుపున కలెక్టర్ కు విన్నవించుకోవడం జరిగిందని వారు తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు జిల్లా ఉపాధ్యక్షులు వలి, గట్టు రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు, జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపాక రవి, బొచ్చు భూపాల్, బొల్లెపెల్లి జగన్, మారపెల్లి చంద్రమౌళి, యాంసాని రాజు, ప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్, క్యాతం మహేందర్, సోడ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# లింగ్యా తండా హెల్ప్ సోసైటీ వారిచే 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత.

**- సంస్థ వ్యవస్థాపకులు బాదావత్ రఘు నాయక్.**

మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 1 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లింగ తండా గ్రామంలోని బాధావతు రమేష్ ప్రమాదవశాత్తు బావిలో పడి గాయాల పాలైన సంగతి అందరికీ తెలిసిన విషయమే వారి కుటుంబానికి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలని ఉద్దేశంతో కొంతమందిని లింగయ్య తండా హెల్పింగ్ సొసైటీ తరుపున సహాయం అడగగా వారు వెంటనే స్పందించి సహాయం చేసేందుకు మంచి మనసుతో ముందుకు వచ్చిన గ్రామస్తులు బానోతు రాజేష్ , బానోతు బాలు, భూక్య లింగన్న, జరుపుల అజయ్, భూక్య కళ్యాణ్ , సహాయం చేయాలనే ఉద్దేశంతో రమేష్ పెద్ద కుమార్తె అయిన



బాదావత్ నిఖిత పేరు మీద 25 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి ఫిక్స్ డిపాజిట్ చేసినందుకు వారికి వారి కుటుంబానికి రుణపడి ఉంటాను అని బాధావత్ రఘు వారికి కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు బాదావత్ రూపు, జగిత్యా బానోత్ కిషన్, బానోత్ దసరా, గ్రామ మాజీ సర్పంచ్ బాదావత్ రవి నాయక్ ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య , డప్పు అఖిల్ బాదావత్, పండరి మరియు లింగయ్య తండా హెల్ప్ సొసైటీ వ్యవస్థాపకులు బాధావత రఘునాయక్ పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ యాదవ్**



నారాయణపురం,సెప్టెంబరు01,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సెప్టెంబర్ 07,వ తారీకున ఉచిత మైగా వైద్య శిబిరాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సౌజన్యంతో ఎమ్మెల్యే తల్లి అయినటువంటి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని మునుగోడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన తలపెట్టిన ఉచిత మెగా వైద్య శిబిరాల వలన ఎంతోమంది పేద ప్రజలకు కంటి తొలగుతున్నాయని,అవసరమైన వారికి కళ్ళ అద్దాలు,కంటి ఆపరేషన్లు చేయించి నియోజకవర్గం ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని ఈ సందర్భంగా కిరణ్ కుమార్ యాదవ్ ఆయనకు నియోజకవర్గ ప్రజల నుండి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# రిక్షా కార్మికునికి రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుని చేయూత....

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) సెప్టెంబర్ 1 :- కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామానికి చెందిన రిక్షా కార్మికునికి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం తనయుడు పంతం సందీప్ రిక్షా కార్మికుడికి ఆర్థిక సహాయం అందజేసి ఉపాధి కల్పించారు.కార్మికుడు మారిష్ తన రిక్షాలో మంచినీరు,టెంట్ హౌస్ సామాన్లు సప్లై చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. కొన్ని రోజుల క్రితం మారీష్ రిక్షా దొంగలించబడటంతో తన ఉపాధి ఉపాధి కోల్పోయాడు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ వెంటనే స్పందించి నూతన రిక్షాను కొనిచ్చి రిక్షా కార్మికుని ఆదుకున్నారు.ఈ సందర్భంగా ఇంద్రపాలెం జనసేన నాయకులు రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు సందీప్ కు జనసేన ఇంద్రపాలెం గ్రామ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మరెన్నో ఇలాంటి సేవా కార్యక్రమాలు చెయ్యాలని



వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గవర శ్రీరాములు, పల్లా జగదీష్, పల్లా విజయ్, మణికుమార్, రాయుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక పింఛన్లు

మచిలీపట్నం,సెప్టెంబర్ 1,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కూడా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు అందించాలని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు పేర్కొన్నారు.పట్టణంలో సామాజిక పింఛన్లు పంపిణీ లో కొనకళ్ళ నారాయణరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగ అనర్హులకు పింఛన్లు ఇవ్వటం లేదని అన్నారు. వైసిపి నాయకులు తమ కార్యకర్తలకు అర్హత లేకపోయినా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారని ఆరోపించారు.అర్హత కలిగిన టీడీపీ కార్యకర్తలకు పింఛన్లు ఇవ్వలేదని విమర్శించారు.కానీ తమ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ కూడా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో



పార్టీ నాయకులు కోస్తా మురళీ కృష్ణ, యార్లగడ్డ సీతా రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో డయల్ యువర్ కమిషనర్ - ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 1 : - ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ఆదేశించారు.సోమవారం ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఇద్దరు పౌరులు ఫోన్ ద్వారా తమ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు.టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ వంటి విభాగాలకు సంబంధించిన 12 పైగా సమస్యలు కూడిన అర్జీలను ప్రజలు కమిషనర్ భావనకు అందజేశారు.. వాటిపై సంబంధిత శాఖాధికారులను వెంటనే స్పందించాలని కమిషనర్ సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని కూడా ఆదేశించారు."ప్రజా ఫిర్యాదులు




పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి" అని ఆమె అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎంహెచ్ఓ డా. పృథ్వీచరణ్, ఎస్.ఈ పి. వెంకట్రావు, మేనేజర్ సీతారాం, టిపిఆర్ఓ శైలజ, అకౌంటెంట్ రామశాస్త్రి, ఉద్యానవన శాఖ ఏడి సిరిల్. ఏఈ లు తదితరులు పాల్గొన్నారు

# జీవో 84 ను సవరించి చిన్న, మధ్య తరహా దినపత్రికలకు అక్రిడేషన్ పెంచాలి

**- జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) డిమాండ్.**

**- స్పందించిన జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**

కాకినాడ,సెప్టెంబర్ 1(నిజం ప్రతినిధి):ప్రభుత్వం ఇటీవల విడుదల చేసినజీవో 84ను సవరించి చిన్న,మధ్యతరహా పత్రికలకు అక్రిడేషన్లు పెంచాలని జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జాప్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పాత్రికేయుల సమస్యలను గుర్తించి మెరుగైన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడానికి నియమ నిబంధనలను విడుదల చేయడం పట్ల"జాప్"హర్షం వ్యక్తం చేసింది.ఇటీవల విడుదల చేసిన ప్రెస్ అక్రిడేషన్స్ జీవోఎం. ఎస్ నెం. 84/ 2025 సవరించాలని కోరుతూ ప్రభుత్వానికి పంపే నిమిత్తం జాప్ ప్రతినిధి బృందం సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినతి పత్రాన్ని అందజేశారు.జెసి రాహుల్ మీనా స్పందిస్తూ ప్రభుత్వానికి పంపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ఎస్.ఎమ్.కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ జీవో స్థానిక చిన్న,మధ్య తరహా దినపత్రికలకు నష్టం కలిగించే విధంగా ఉందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం స్థానిక దినపత్రికల జర్నలిస్టులకు ప్రెస్ అక్రిడిటేషన్లు తగ్గిస్తే ఈ జీవోతో అంతకంటే తగ్గే ప్రమాదం ఉందన్నారు. జిల్లా అధ్యక్షులు ఎం.ఎన్ఎస్.కనకాద్రి మాట్లాడుతూ గతంలో 10 అక్రిడేషన్లు పొందిన నాన్ ఎంప్యానల్డ్ దినపత్రికలకు, పదివేల లోపు సర్క్యులేషన్ కలిగిన ఎంప్యానల్డ్ దినపత్రికలకు పెంచకపోగా 4కు కుదించడం దారుణమన్నారు. ఆయా పత్రికలకు స్టేట్ హెడ్



క్వార్టర్, పబ్లికేషన్ సెంటర్, ఉమ్మడి జిల్లాలలో నియోజక వర్గాల వారీగాను,ఇతర జిల్లాల్లోనూ అక్రిడేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి (అప్పటి ప్రతిపక్ష నేత)నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తూ జర్నలిస్టులకు ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇస్తామని, గత ప్రభుత్వం ప్రెస్ అక్రిడిటేషన్లు ఘోరంగా తగ్గించి వేసిందని,తాము అధికారంలోకి వస్తే పెంచుతామని నాగ్దానం చేశారని, గత సంవత్సరం నవంబర్ 29న సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అమరావతిలో జర్నలిస్టు సంఘాల ప్రతి నిధులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఇదే విషయంపై మరొకసారి వాగ్దానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మంతెన శ్రీనివాస వర్మ,కమిటీ సభ్యులు ప్రకాష్,కుమార్,ఫరీద్,బాల, వెంకట్,కెజెడబ్ల్యూ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు బలమైన తోడు: లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు పార్టీకి చేరిక!

జడ్చర్ల ఆగస్టు 31, (నిజం చెపుతాం) ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అభివృద్ధికి ఆకర్షితులై 40 మందితో కూడిన బలమైన బృందం కాంగ్రెస్‌లో చేరిక జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు లారీ ఓనర్స్ నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున పార్టీలోకి అనిరుధ్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మునవర్ జడ్చర్ల నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి నాయకత్వం పట్ల ఆకర్షితులైన లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మునవర్ భాష గారు, నాయకులు ఎండి ఖదీర్, సయ్యద్ వాజిద్ చారి, జాంగిర్ అన్వర్, ఫయాజ్ మోసిన్, నాజీర్ బషీర్, రెహమాన్ లతో పాటు మరిన్ని 40 మంది సభ్యులు నేడు జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "జడ్చర్ల అభివృద్ధి కోసం మన ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాపోషక కార్యక్రమాలకు అన్ని వర్గాల



నుంచి వస్తున్న మద్దతు హర్షణీయం. లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా మన బలాన్ని మరింత పెంచినట్టు అయింది. వారితో కలిసి జడ్చర్ల ప్రజల కోసం మరింత నిబద్ధతతో పనిచేస్తాం" అని పేర్కొన్నారు.

# ఆశ్రయం కల్పించండి కలెక్టర్ కి జర్నలిస్టుల వినతి



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 01 నిజం న్యూస్ ప్రజా సమస్యల పరిష్కారంలో నిస్వార్థంగా సమాజ హితం కోరూతూ ఫోర్త్ ఎస్టేట్ గా పని చేస్తున్న జర్నలిస్టులు కనీసం అవసరాలైన నివాసవసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఎందరో సమస్యలు పరిష్కరించిన జర్నలిస్టులకు తమ సమస్యల పరిష్కారంలో అధికారులు, రాజకీయ నేతలు చొరవ చూపించాలని మరిపెడ ప్రెస్ క్లబ్ బాద్యులు విజ్ఞప్తి చేశారుమహబూబాబాద్ కలెక్టరేట్లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జర్నలిస్టులకు నివాస వసతి కల్పించాని కోరుతూ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో జర్నలిస్టుల ఇండ్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మూడు శ్రీకుమార్ నాయక్, మహేందర్, ఉపాధ్యక్షులు గండి నాగరాజు, తప్పెట్ల సురేష్, మరియు ప్రెస్ క్లబ్ బాద్యులు రేఖ అశోక్ , బోడ శ్రీను నాయక్ ,ఉప్పల రమేష్, భాషిపంగు వెంకన్న ,భాషిపంగు సోమన్న,షేక్ యాకుబ్ పాష , అలువాల ఉమేష్ చంద్ర, మూడు విజయ్ కుమార్, ఇస్లావత్ హేమా నాయక్ పాల్గొన్నారు

# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- హెల్త్ మెడికల్ క్యాంప్ పి హెచ్ సి ఇచ్చోడ**

ఇచ్చోడ సెప్టెంబర్ 01,(నిజం చెబుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తలమద్రి గ్రామం లో మెడికల్ హెల్త్ క్యాంపులు నిర్వహించారు. తల మద్రి గ్రామంలో డ్రైడ్ చేసి వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు జలుబు దగ్గు జ్వరలను గుర్తించి, మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా రక్తపోటు, బిపి, మధుమేహం,షుగర్ వ్యాధులను గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది .గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలిపారు. ఈ వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్లు,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు. అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల




అవగాహన కల్పించారు .మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి ప్రశాంత్ , హెల్త్ అసిస్టెంట్ సుభాష్ , సంగీత, ఏఎన్ఎంఎస్ విజయ , ఆశ ,కార్యకర్త పుష్పాలత, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

నేరడిగొండ సెప్టెంబర్ 01,(నిజం చెబుతాం) నేరడిగొండ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ప్రధాని మోదీ తల్లి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, సోమవారం అంబేద్కర్ చౌక్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని అన్నారు.లెని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు రోడ్ల పై తీరగలేరని ఆయన హెచ్చరిస్తు తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి,అడెపు రమేష్, సురేష్, ఉత్తమ్ సింగ్, ప్రధాన కార్యదర్శి రజింత్, కార్యదర్శి భీం రావ్, మాజీ ఎంపిటిసి దురువ రాజు, శ్రీధర్ రెడ్డి,అంత్రం భీం రావ్, విలాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మేము నడిచేది ఎలా అంటూ ఆవేదన

**- వర్షం వస్తే బురదమయం**

**- అధికారులు స్పందించాలంటూ కాలనీవాసుల డిమాండ్**

నాగారం సెప్టెంబర్ 01.నిజం చెపుతాం...గ్రామంలో వర్షం పడితే ఉపశయనం కలగాల్సింది పోయి, కాలనీవాసులకు ఇబ్బందులు మొదలవుతున్నాయి. వాహనదారులు, పాదచారులు, కాలనీవాసులు, ఇరకాటంలో పడుతున్నారు.జారి పడే పరిస్థితులు కనబడుతున్నాయి. వివరాల్లోకి వెళితే నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో కాలనీవాసులు మేము నడిచేది ఎలా



అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత గ్రామ అధికారులు ఈ కాలనీవాసులు కోరుతున్నారు

# బాసర సరస్వతి దేవస్థానానికి ప్రత్యేక అధికారిగా భైంసా సబ్ కలెక్టర్ నియామకం



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 01 (నిజం చెపుతాం) బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానానికి గత రెండేళ్లుగా రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లేని నేపథ్యంలో ఆలయ పరిశుభ్రత, నిర్వహణపై ఫిర్యాదులు ఉన్నాయని, ఈ నేపథ్యంలో ఆలయ వ్యవస్థను బలోపేతం చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సబ్ కలెక్టర్ దేవస్థానం యాజమాన్యంతో సమన్వయం చేస్తూ ఆలయ పరిశుభ్రత, భద్రత, ప్రజా సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్య పండుగలు, భక్తుల రద్దీ సందర్భాలలో జిల్లా కలెక్టర్ ప్రతినిధిగా సమన్వయంతో పనిచేస్తూ ఆలయ పరిపాలనలో అభివృద్ధి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 01 (నిజం చెపుతాం)జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ప్రతి ప్రజావాణి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు., మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలి అని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులు వరద సమయంలో తీసుకున్న తగు చర్యలను ప్రశంసిస్తూ, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా, వరద నష్ట నివేదికలు సిద్ధం చేయడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక సర్వేను త్వరితగతిన పూర్తి చేయడం, వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయడం, ప్రభుత్వ బడులను



ఎప్పటికప్పుడు పరిశీలించి తక్షణ చర్యలుఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా?

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01 (నిజం చెపుతాం): నిజామాబాద్ జిల్లా లో ఆశ వర్కర్ల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా ?కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అక్రమ అరెస్టులా ?సిఐటియు జిల్లా కార్యదర్శి.నూర్జహాన్,అరెస్టులతో నిర్బంధాలతో కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వం తెలుసుకోవాలి.ఆశాలకు ఫిక్స్ వేతనం రూ 18000,/లు అమలు చేయమంటే అరెస్టులా?అక్రమ అరెస్టుల పట్ల సీఐటీయూ ఖండన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆశ వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని శాంతియుతంగా చలో హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న ఆశ వర్కర్లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తీసుకుపోవడం చాలా దారుణమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు.అర్ధరాత్రి ఇండ్ల దగ్గరకు వచ్చి డోర్స్ కొట్టి నాయకులను అక్రమంగా అరెస్టు పోలీస్ స్టేషన్లో పెట్టడం ఏంటి కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు అంటే ఇదేనేమో ? అని అనిపిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి.నూర్జహాన్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఆశ,వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 అమలు చేయాలని కోరితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అర్ధరాత్రి కార్మికుల ఇళ్లల్లో వెళ్లి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం చాలా దారుణం అని అన్నారు ఇలాంటి అరెస్టులతో భయపడే ప్రసక్తి లేదని అన్నారు ఆశ వర్కర్లు పారితోషికం వద్దు పిక్స్ వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని 15 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టిన కనీస వేతనం 18000 రూపాయలు ఆరోగ్య కమీషనర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ హైదరాబాద్ బయలుదేరుతున్న ఆశలను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లు నిర్బంధించడం అన్యాయమని వ్యక్తం చేశారు. ఇండ్లకు వెళ్లి అర్ధరాత్రిలో పోలీసులు అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు.అరెస్టులతో నిర్బంధ లతో ఉద్యోగ కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వం



తెలుసుకోవాలని హితవు పలికారు.కెసిఆర్ పదేళ్ల పరిపాలన నిర్బంధాలతోని సాగిందని అందుకే ప్రజలు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ కార్మికుల పక్షపాతిక వివరించాలని కోరారు.వారి శ్రమకు వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.అరెస్టు అయినా కార్మికులను భేషరతుగా తక్షణమే విడుదల చేయాలని ఆమె ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రేణుక లలిత విజయ సుకన్య రేఖ శోభ సిహెచ్ నర్స లక్ష్మి సలీమా సరూప రాధా రమా పద్మ బలమని స్వప్న రేవతి విజయ సాహిర ఆసియా. లావణ్య వనిత దివ్య సబిత ఇందిరా లతా.భాగ్య రేణుక చంద్రకళ భారతి చందన విజయ అరెస్టు అయ్యారు.

# ఆరంభ్ టౌన్షిప్ గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న బి ఆర్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్.

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – బి ఆర్ ఎస్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ పాపిరెడ్డి కాలనీ ఆరంభ్ టౌన్షిప్ లో జరిగిన గణపతి పూజలో పాల్గొనటం జరిగింది.ఈ సందర్భంగా రవి యాదవ్ ఆరంభ్ టౌన్షిప్ అసోసియేషన్ సభ్యులని,ఉత్సవ కమిటీ సభ్యులని మరియు మండపాన్ని డెకొరేట్ చేసిన నవ్య శ్రీ నీ సన్మానించారు,అనంతరం రవి యాదవ్ మాట్లాడుతూ ఆ గణనాథిడి ఆశీషులు అందరి మీద ఉండాలి అని మనస్పూర్తిగా కోరుకుంటున్నా అని చెప్పటం జరిగింది. గణేష్ ఉత్సవం అంటేనే చుట్టు పక్కన వాళ్ళు బంధుమిత్రులు అందరూ కలిసి చేసుకునే పండుగ ఈ గణేష్ ఉత్సవం చిన్న పెద్ద తేడా లేకుండా డోలు బాజాలతో నృత్యాలతో గణనాధుని పూజించడం చాలా అద్భుతంగా ఉంటుంది. కులమత బేధాలు లేకుండా జరుపుకునే పండుగనే ఈ గణేష్ ఉత్సమని తెలుపుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మరోజు పవన్,సుశీల,అజయ్, అనీల్, సుధా, బస్సవయ్య, సుధాకర్,శ్రీనివాస్,రవి, కవిందర్, మధుసూదన్ రెడ్డి, రాజేష్,సూరిబాబు, వాసు, గుప్త, గోపి రెడ్డి, రవీందర్, ప్రకాష్ తదితరులు పాలుగోన్నారు.



# రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలను విజయవంత చేయాలి

జనగాం జిల్లా సెప్టెంబరు 1(నిజాం చెపుతాం): సిపిఐ జనగాం జిల్లా జెండావిష్కరణ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ స్థలంలో సీపీఎం జిల్లా టౌన్ కార్యదర్శి గోపి ప్రకాష్ అధ్యక్షున సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది . సెప్టెంబర్ 1 నుండి 17 వరకు జిల్లా వ్యాప్తంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ పట్టణ కార్యదర్శి జండా ఆవిష్కరించిన తర్వాత పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి, ప్రకాష్, ఆలియా పల్లెల లలిత, విజేందర్, బిక్షపతి, ఆడపు రామ్ మల్లయ్య, మైలేబుల్ మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# లింగ నిర్ధారణ పరీక్షల, అబార్షన్ గర్భిణీ స్త్రీ మృతి కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

ఆగస్ట్ 1 నిజం చెపుతాం సూర్యాపేట సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్సై ఏడుకొండలు.ఇలాటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.ఆర్ఎంపీ లు ఇలాంటి వాటిని ప్రోత్సహించవద్దు.లింగ నిర్ధారణ, అక్రమ అబార్షన్ నేరం.– నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు, వారికి ప్రోత్సాహం ఇవ్వాలి.ప్రసన్న కుమార్, డి.ఎస్.పి సూర్యాపేట సబ్ డివిజన్.మోతే మండలం రాఘువాపురం గ్రామానికి చెందిన ఐదు నెలల గర్భవతి బయ్య అనూష మృతి చెందిన కేసులో నమ్మదగిన సమాచారంపై ఈరోజు ముగ్గురు నిందితులను సూర్యాపేట పట్టణం రితిక హోటల్ వద్ద అరెస్టు చేయడం జరిగినది. అబార్షన్ చేయడానికి సూర్యాపేట పట్టణం ఒమేగా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఆస్పటల్ నిర్వాహకులు ఎ1 గోరంట్ల సంజీవ, ఎ6 వీరబాయిన వేణు, స్కానింగ్ చేయడానికి అబార్షన్ చేయడానికి ఏర్పాటు చేసిన ఎ2 జాల జానయ్య లను అరెస్ట్ చేయడం జరిగినది.

**ఈరోజు అరెస్ట్ చేసిన నిందితులు....**

ఎ1 – గోరంట్ల సంజీవ, సూర్యాపేట పట్టణ, ఒమేగా హాస్పిటల్ మేనేజ్మెంట్.

ఎ2 – జాల జానయ్య టేకుమట్ల గ్రామము, సూర్యాపేట మండలం, ఆర్ఎంపీ డాక్టర్.

6 – వీరబోయిన వేణు, సూర్యాపేట పట్టణం, ఒమేగా హాస్పిటల్ మేనేజ్మెంట్.

**కేసు వివరాలు...**

మోతే మండలం రాఘవపురం గ్రామానికి చెందిన భయ్యా నగేష్ ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు భార్య బయ్య అనూష మూడోసారి గర్భం దాల్చి ఐదో నెల గర్భవతి ఉండగా గర్భంలో ఉన్నది ఆడ, మగ శిశువు అని తెలుసుకోవాలని ఉద్దేశంతో తన దగ్గరి బంధువైన అదే గ్రామానికి చెందిన ఎ8 ఉప్పల సందీప్ ద్వారా టేకుమట్ల గ్రామంలో ఆర్ఎంపీ గా పని ఎ2 జాల జానయ్య ను సంప్రదించి నకిరేకల్ కు చెందిన ఆర్ఎంపీ ఎ3 బాత్క యాదగిరి వద్ది 17/05/2025 రోజున అల్ట్రా సౌండ్ స్కానింగ్ ద్వారా అక్రమ స్కానింగ్ నిర్వహించి గర్భంలో ఉన్నది ఆడ శిశువు అని తెలుసుకుంటారు. దీనికి గాను జానయ్య మృతురాలి భర్త ఎ9 బయ్య నగేష్ నుండి రూ.12 వేల రూపాయలు తీసుకున్నాడు. గర్భంలో ఉన్నది ఆడ శిశువు అని తెలిసిన అనంతరం అబార్షన్ చేయించాలనే ఉద్దేశ్యంతో ఎ2 జానయ్య ద్వారా తేది: 17/05/2025 రోజున సూర్యాపేట పట్టణంలో గల ఒమేగా హాస్పటల్ (సంజీవిని హాస్పటల్ ) కు వచ్చి ఎ1 గోరంట్ల సంజీవ, ఎ6 వీరబోయిన వేణును సంప్రదించి కూసుమంచి కి చెందిన నాగరాజు, అర్వపల్లి కి చెందిన చెవుగొని గణేష్ లతో అబార్షన్ చేయిస్తారు. అబార్షన్ వికటించి తీవ్ర రక్తస్రావమై పరిస్థితి విషమించడంతో ఖమ్మంలో ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరీక్ష చేసిన వైద్యులు 5నెల గర్భవతి అయిన భయ అనూష మృతి చెందినది అని నిర్ధారించారు, మృత్చెందిన అనూషను అదే రోజున రాఘవపురం గ్రామంలో అంత్యక్రియలు చేశారు. ఈ విషయమై జిల్లా వైద్యాధికారి కార్యాలయం వారు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా నేరం సంఖ్య 197/2025 ప్రకారం సెక్షన్ 105, 90 భారతీయ న్యాయ సంహిత మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ 23, ప్రి




కన్సెప్షన్ ప్రి నటల్ దయాగ్నటిక్ టెక్నిక్స్ ఆక్ట్ 1994 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి పదిమంది నిందితులుగా చేర్చడం జరిగినది.

**నిందితులు ..**

ఎ1 – గోరంట్ల సంజీవ, సూర్యాపేట పట్టణ, ఒమేగా హాస్పిటల్ మేనేజ్మెంట్.

ఎ2 – జాల జానయ్య టేకుమట్ల గ్రామము, సూర్యాపేట మండలం, ఆర్ఎంపీ డాక్టర్.

ఎ3 – బాత్క యాదగిరి, నకిరేకల్ పట్నం, ఆర్ఎంపీ డాక్టర్. (అరెస్ట్ 08/08/2025)

ఎ4 – నాగరాజు, కూసుమంచి, ఖమ్మం జిల్లా, ఆర్ఎంపీ డాక్టర్.

ఎ5 – చౌగాని గణేష్, అర్వపల్లి గ్రామం, ఆర్ఎంపీ డాక్టర్. (అరెస్ట్, మే 29వ తేది)

ఎ6 – వీరబోయిన వేణు, సూర్యాపేట పట్టణం, ఒమేగా హాస్పిటల్ మేనేజ్మెంట్.

ఎ7 – పిడమర్తి శోభ సూర్యపేట టౌన్, హాస్పిటల్ నర్స్.


ఎ8 – ఉప్పల సందీప్, సర్వారం గ్రామం, మోతే మండలం. (అరెస్ట్, మే 29వ తేది)

ఎ9 – భయ్యా నగేష్, మృతురాలి భర్త, రాఘవపురం, మోతే మండలం.

ఎ10 – తొట్ల గణేష్, వర్ధమానుకోట గ్రామం, నాగారం మండలం, నివాసము విద్యానగర్ సూర్యాపేట.

కేసు దర్యాప్తు చేసి ఇందులో నిందితుడైన ఎ8 ఉప్పల సందీప్ హాస్పటల్లో పనిచేసిన అనుభవం నుండి టేకుమట్ల గ్రామానికి చెందిన జానయ్యను సంప్రదించదానికి మృతురాలి భర్తకు సహాయం చేశాడు, సందీప్ ను మే నెల 29వ తారీఖున అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగింది, అబార్షన్ చేసిన ఎ5 చౌవుగోని గణేష్ ను మే నెల 29వ తారీకు అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగింది. నకిరేకల్ నందు మృతురాలికి స్కానింగ్ చేసి ఆడ శిశు అని నిర్ధారించిన ఆర్ఎంపీ డాక్టర్ బత్క యాదగిరిని ఆగస్టు ఎనిమిదో తారీఖున అరెస్టు చేసి రిమాండ్ పంపడం జరిగింది. కేసు తదుపరి విచారణ జరిపి నమ్మదగిన సమాచారంపై ఈరోజు ఉదయం 6:30 గంటల సమయంలో హొటల్ రిదిక వద్ద ఉన్నారనే సమాచారం పై పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు అరెస్టు నిందితులైన ఎ1 గోరంట్ల సంజీవ, ఎ2 జాల జానయ్య, ఎ6 వీరాబోయిన వేణు లను నమ్మదగిన సమాచారం పై ఈరోజు ఉదయం అరెస్టు చేయడం జరిగినది. ఎ2 నిందితుడైన జాల జానయ్య అబార్షన్ చేయడానికి ఏర్పాట్లు చేశారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎ1 సంజీవ, ఎ6 వీరబోయిన వేణు అబార్షన్ చేయడానికి హాస్పిటల్లో ఏర్పాటు చేయడం జరిగింది.

# సుందరయ్య నగర్‌లో విజయ విఘ్నేశ్వర స్వామి కి 108 ప్రసాదాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సుందరయ్య నగర్ శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో 108 ప్రసాదాలు సమర్పించగా ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.స్వామివారి ప్రత్యేక అలంకరణను దర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆనందభాష్పాలతో పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సహకారంతో పూజా కార్యక్రమాలను విజయవంతంగా



నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేయగా, భక్తులు స్వామి అనుగ్రహం ఎల్లప్పుడూ లభించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బీసీలకు42% రిజర్వేషన్లు చారిత్రాత్మకం

**- నేలకొండపల్లి ఏఎంసి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు**
**- నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్**
**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు**
**- కూసుమంచి కాంగ్రెస్ నాయకులు పెండ్ర అంజయ్య**



పాలేరు, సెప్టెంబర్ 01 ( నిజం చెపుతాం న్యూస్ )తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు.బిసి 42% రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం.పంచాయతీల్లో రిజర్వేషన్లలో గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285 (ఏ)కు సవరణ బిల్లు మున్సిపల్ చట్ట సవరణ బిల్లులు. కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో ఆమోదం పొందాయి. దీని ద్వారా రిజర్వేషన్లలో స్థానిక సంస్థ ల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తూ జీవో తీసుకురావాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.ఈ నిర్ణయం పట్ల బీసీ లందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీలకు. బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటుందని మరోసారి రుజువైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్ర ప్రజలంతా మరియు పాలేరు నియోజకవర్గ ప్రజలు అండగా ఉండాలని అన్నారు.

# కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి..





చర్ల సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం) బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భద్రాచలం నియోజకవర్గం పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ పిలుపునిచ్చారు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 11 వ తారీకు నాడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయవలసిందిగా కోరారు. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు అతి త్వరలో భద్రాచలం నియోజకవర్గం లో ఉప ఎన్నిక రాబోతోంది ఉప ఎన్నిక లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని భద్రాచలం లో మళ్లీ గులాబి జెండాను ఎగురవేయాలి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి ప్రజ వెతిరేకత పరిపాలన చేస్తుంది నిరుద్యోగులను మోసం చేసింది మహిళలను మోసం చేసింది ఉద్యోగులను మోసం చేసింది రైతులను గోరంగా మోసం చేసింది ఆకరికి యూరియా కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉంది కాంగ్రెసు ప్రభుత్వం ఏమీ చేయలేని ప్రభుత్వం కాళేశ్వరం ఫ్రోజక్ట్ పై అబద్ధాలు చెప్పి బూతద్దం లో చూపిస్తున్నారు ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు తెలియజేలని కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలోపార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ గొర్ల రాజబాబు ఏనాటి జనార్ధన్ దినసరపు భాస్కర్ రెడ్డి పంజా రాజు డివిజన్ యూత్ నాయకులు కాకి అనిల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంబత్తిని రాము ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం రవి.. మండల మహిళా కార్యదర్శి చందమల్ల వాణి. ఉపాధ్యక్షురాలు కుప్పాల సౌజన్య ఎస్టీ సెల్ కార్యదర్శి కోరం కన్నారావు మండల యూత్ అధ్యక్ష కార్యదర్శులు అంబోజీ సతీష్ కుప్పాల నిరంజన్ తడికల బుల్లెబ్బాయి సిద్ది రాజశేఖర్ బట్ట కొమరయ్య గుమ్మల నరేంద్ర తడికల చంద్రశేఖర్ మునిగల సాంబ సిద్ధి సంతోష్ సిద్ది కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# అశోక్ నగర్ లో వినాయకుడు ని దర్శించుకున్న సీఐ నాగబాబు, ఎంపీడీవో శ్రీనివాసరావు





**- అశోక్ నగర్ ఉత్సవ కమిటీ**
**- విగ్రహ దాత పింగటి వెంకటేశ్వర్లు - సులోచన**
**- ప్రవీణ్ - సంఘవి దంపతులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని అశోక్ నగర్ వినాయక మండపంలో మణుగూరు సిఐ నాగబాబు, కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా ఎంపీడీవో శ్రీనివాసరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం మండపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ వినాయక మండప విగ్రహ దాత పింగటి వెంకటేశ్వర్లు %-% సులోచన దంపతుల కుమారుడు ప్రవీణ్ సంఘవి దంపతులు కాగా, వారి సహకారంతో ఈ సంవత్సరం మహోత్సవాలు విశేషంగా జరుగుతున్నాయి.వినాయక మండప నిర్వాహకులు సీఐ నాగబాబు, ఎంపీడీవో శ్రీనివాసరావును ఘనంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రవీణ్, ఎం. నరేష్, యుగంధర్, ఈనాడు నరేష్, లక్ష్మయ్య, చంద్రశేఖర్, నవీన్, మనోజ్ మరియు అశోక్ నగర్ వాసులు మరియు అక్కినపల్లి సత్యనారాయణ రామ్మూర్తి సాయి కార్తీక్ సెక్రెటరీ సాయి మురళి తదితరులు పాల్గొన్నారు.

# విరమణ ఉద్యోగానికి తప్ప సామాజిక సేవకు కాదు

**- కార్మికుడికి ఘన సత్కారం**



భద్రాచలం సెప్టెంబర్ 1(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పదవి విరమణ పొందటం అనేది కేవలం వృత్తికే తప్ప సామాజిక సేవకు కాదని పదవి విరమణ పొందిన అనంతరం విశ్రాంత జీవితంలో అనేక రూపాలలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించి తమ జీవితాన్ని సార్ధకతం చేసుకోవాలని కార్మిక సంఘం నాయకులు షేక్ అజీమ్, గోనె రామారావు జి ఆర్ కే రెడ్డి అన్నారు సోమవారం ఐటీసీ పి ఎస్ పి డి లో పదవి విరమణ పొందిన ఎం హేమాంబరావు నీ 2006 పర్మనెంట్ ఉద్యోగుల సంఘం తరపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ పొందే కార్మికులను సత్కరించి వారు చేసిన సేవలను గుర్తు చేసుకోవటం కార్మిక ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. పదవి విరమణ పొందిన కార్మికులు ఎంత కాలం మన పనిచేసే కంపెనీ తో అదేవిధంగా తోటి కార్మికులతో ఏ సంబంధం లేనట్టుగా వ్యవహరించకూడదని వారి సలహాలు సూచనలు అందిస్తూ నూతనంగా ఉద్యోగం పొందిన కార్మికులకు మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. ఇంతకాలం ఒకే కుటుంబాల కలిసి పనిచేసిన మనలో ఒకరు వైసిరీత్యా పదవి విరమణ పొందినప్పటికీ ఆ కుటుంబాలతో మనకున్న సత్సంబంధాలను కొనసాగిస్తూ కార్మికులందరికీ ఒకే కుటుంబం గా నిలవాలని కోరారు. అనంతరం పదవీ విరమణ పొందిన హేమబరావు దంపతులను కార్మికులందరూ శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పత్తి కోటిరెడ్డి పివి రమణ కే రమేష్ రాము సూరిబాబు శ్రీనివాస్ రెడ్డి కృష్ణారెడ్డి రాజబాబు శ్రీనివాస్ రామకృష్ణ తోపాటు 2006 బ్యాచ్ కి చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి 40 కుటుంబాలు రాజీనామా

**- శ్రీ దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక.**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరిక**




పాలేరు, సెప్టెంబర్ 01 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో పేదల పెన్నిధి తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గ్రామాలలో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై రాయిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి 40 కుటుంబాలు రాజీనామా చేసి ఈ రోజు ఖమ్మం పొంగులేటి గారి క్యాంప్ ఆఫీస్ నందు నంబూరి రామారావు నాయకత్వంలో మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. పార్టీలోకి వస్తున్న వారికి దయాకర్ రెడ్డి గారు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,మహిళలకు ఉచిత బస్సు,పేదలకు రెండోదల ఉచిత విద్యుత్,అనేక పథకాలు అమలు చేస్తుందని ఆయన అన్నారు. పార్టీలోకి వచ్చిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆయన తెలిపారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి తో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయని ఆయన అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం గా పని చేయాలని ఆయన సూచించారుఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొడాలి గోవిందా రావు, మాజీ చైర్మన్ కోర్లకుంట్ల నాగేశ్వరావు,బోయిన బ్రాహ్మం, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలంలోని రైతులందరికీ విజ్ఞప్తి

– 03-09-2025 నుంచి సొసైటీ కేంద్రాల్లో యూరియా పంపిణీ

పాలేరు, సెప్టెంబర్ 01(నిజం చెపుతాం న్యూస్) సెప్టెంబర్ 03 - 09-2025 అనగా బుధవారం నుండి పిఎసిఎస్ ముతాపురం,రాజేశ్వరపురం,ముజ్జుగూడెం, నాచేపల్లి,నేలకొండపల్లి చెన్నారం,రామచంద్రాపురం,అప్పల నరసింహపురం,చెరువు మాదారం,మంగాపురం తండా,పైనంపల్లి,బోదుల బండ,మంద్రాజుపల్లిమరియు కొత్తగా ఏర్పాటు చేసిన సొసైటీ సబ్ సెంటర్ల నుండి యూరియా పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది.రైతులు యూరియా కోసం వచ్చేటప్పుడు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తెచ్చుకోవాలి భూమి ఉన్న రైతు వచ్చినట్లయితే ఈపాస్ మిషన్లో వేలిముద్ర ద్వారా యూరియా ఇవ్వబడుతుంది ఒకవేళ అట్టి రైతు రాలేని పక్షంలో కుటుంబ సభ్యులను పంపిస్తే వారి మొబైల్ కి వచ్చే ఓటీపీని వెంటనే చెప్పే విధంగా చూసుకోవాలి లేదా వారి మొబైల్ నైనా ఇచ్చి పంపించాలి.రైతులు కచ్చితంగా గుర్తించవలసిన విషయం ఏమిటంటే క్రింద సూచించిన విధంగా ఆయా గ్రామాల రైతులు కచ్చితంగా సూచించబడిన సెంటర్ వద్ద మాత్రమే యూరియాను తీసుకోవాలి వేరే సెంటర్ కి వెళ్తే యూరియా ఇవ్వబడదు కావున రైతులు గమనించగలరు.

1. మోటాపురం సెంటర్ నందు
మోటాపురం మరియు శంకరగిరితండా గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులు
2. రాజేశ్వరపురం సెంటర్ నందు
రాజేశ్వరపురం మరియు అమ్మగూడెం గ్రామపంచాయతీ రైతులు
3. గువ్వలగూడెం సెంటర్ నందు
గువ్వలగూడెం, ఆరెగూడెం మరియు ఆచర్లగూడెం గ్రామపంచాయతీ రైతులు
4. ముజ్జుగూడెం సెంటర్ నందు
ముజ్జుగూడెం గ్రామ రైతులు
5. నాచేపల్లి సెంటర్ నందు
నాచేపల్లి మరియు చందాపురం గ్రామ రైతులు
6. నేలకొండపల్లి సెంటర్ నందు
నేలకొండపల్లి,భైరవునిపల్లి, సదాశివపురం,అనాసాగరం, అజయ్ తండా,కొత్త కొత్తూరు, తిరుమలపురం మరియు సింగారెడ్డి పాలెం గ్రామ రైతులు
7. చెన్నారం సెంటర్ నందు
చెన్నారం గ్రామ రైతులు
8. రామచంద్రాపురం సెంటర్ నందు
రామచంద్రాపురం మరియు సుర్దేపల్లి గ్రామ రైతులు
9. బుద్ధారం సెంటర్ నందు
బుద్ధారం,కొంగర,కట్టుకాచారం గ్రామ రైతులు
10. అప్పలనరసింహపురం సెంటర్ నందు
అప్పలనరసింహపురం మరియు రాయిగూడెం గ్రామ రైతులు
11. చెరువుమాదారం సెంటర్ నందు
చెరువుమాదారం మరియు రాజారాంపేట గ్రామ రైతులు
12. మంగాపురం తండా సెంటర్ నందు
మంగాపురం తండా గ్రామ రైతులు
13. పైనంపల్లి సెంటర్ నందు
పైనంపల్లి గ్రామ రైతులు
14. బోదులబండ సెంటర్ నందు
బోదులబండ, కోరట్లగూడెం, కోనాయగూడెం గ్రామ రైతులు
15. మంద్రాజుపల్లి సెంటర్ నందు. మంద్రాజుపల్లి మరియు మంద్రాజుపల్లి కొత్తూరు గ్రామ రైతుల రైతులకు యూరియా పంపిణీ చేయబడుతుంది. కావున రైతులు పైన సూచించిన విధంగా ఆయా సెంటర్ ల నందు మాత్రమే తీసుకోగలరు.

# వినాయక నిమజ్జన ఊరేగింపులకు డీజేకీ అనుమతులు లెవు

**- చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పాదిల వెంకన్న**

బోనకల్ సెప్టెంబర్ 1 నిజం చెపుతాం మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనానికి డీజేకి ఎటువంటి అనుమతులు లేవని ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేను పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పాదిలి వెంకన్న హెచ్చరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని నిమజ్జన ఊరేగింపులో రాజకీయాలకు సంబంధించిన పాటలుగాని, పెద్ద పెద్ద సౌండ్ బాక్సులతో ప్రజలకు ఇబ్బంది కలిగించినా,గొడవలు పెట్టుకున్న చట్టపరంగా తీసుకుంటామన్నారు. నిమజ్జనానికి కేటాయించిన సమయంలోనే మాత్రమే ఊరేగింపును ముగించుకుని నిమజ్జనాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన,బైకులతో రేసులు చేసిన, డీజే లను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కొనసాగాలని మండలం మొత్తం పోలీస్ శాఖ పరిరక్షణలో ఉందని ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని ఎస్ఐ పాదిల వెంకన్న కోరారు.నోట్ : కొంతమంది వ్యక్తులు పోలీసు అధికారులు డిజె అనుమతి ఇచ్చారు అని తప్పుడు ప్రచారం జరుగుతోంది ..... డీజే ,యజమానులు గమని%శీ%చగలరు.

# విజయ క్రాంతి రిపోర్టర్ ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన మరిపెడ ప్రెస్ క్లబ్



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 01 నిజం న్యూస్ మరిపెడ మండల విజయక్రాంతి రిపోర్టర్ ప్రవీణ్ నాయక్ కుటుంబాన్ని సోమవారం మరిపెడ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారు. ప్రవీణ్ నాయక్ భార్య శారద నాలుగు రోజుల క్రితం వ్యవసాయ పనుల నిమిత్తం తన సొంత పొలంలో వ్యవసాయం చేస్తున్న క్రమంలో పాముకాటుకు గురై తీవ్ర అనారోగ్యానికి గురై ఏరియా ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా తన కాలికి ఆపరేషన్ చేసి చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూడు శ్రీ కుమార్ నాయక్ ప్రెస్ క్లబ్ సభ్యులు కలసి బాధితురాలని పరామర్శించారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి మహేందర్, ఉపాధ్యక్షుడు తప్పెట్ల సురేష్, సీనియర్ జర్నలిస్ట్ సిల్వేరు ఉపేందర్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ రేఖ అశోక్ యాదవ్, గండి నాగరాజు, షాన్వాజ్ , బోడ శ్రీను, ఉప్పల రమేష్, అలువల ఉమేష్ చందర్, బాష్పంగు వెంకన్న, బాష్పంగు సోమన్న, షేక్ యాకుబ్ పాషా, ఇస్లావత్ హేమ, మూడు విజయ్, అనంతరం ప్రవీణ్ నాయక్ ధైర్యం చెప్ప ఓదార్చారు.

# సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

**- ఉద్యోగుల జేపీసీ చైర్మన్ బూరుగు రవి డిమాండ్.**




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 1:సెప్టెంబర్ 1, 2004 తర్వాత అమలు పరుస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు పరచాలని జయశంకర్ భూపాలపల్లి టీజీఈ జేఏసి చైర్మన్ బూరుగు రవి డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఏర్పాటుచేసిన పెన్షన్ విద్రోహ దినం కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మెయిన్ రోడ్డు నుండి కలెక్టర్ ఆఫీసు వరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల అందరూ ర్యాలీ గా వెళ్లి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ రవి మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేని, కాంట్రిబ్యూట్ లేని విధంగా పెన్షన్ ను అందించాలని బూరుగు రవి అన్నారు. 0సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఉద్యోగికి, ఉద్యోగ విరమణ అనంతరం ఎంలాటి అస్సూరెన్స్ లేకుండా ఉన్నటువంటి, షేర్ మార్కెట్ పెట్టుబడుల పై ఆధారపడిన ,స్థిరమైన పెన్షన్ లేని లోపభూయిష్టమైన ఈ అసంబద్ధమైన పెన్షన్ విధానాన్ని ,రద్దు చేయాలనీ టీజీఈ జేఏసి కన్వీనర్ టీజీవో అధ్యక్షురాలు ఎల్ విజయలక్ష్మి డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పిన విధంగా, ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు పరచాలని జాక్ కో చైర్మన్ మార్కా రామ్మోహన్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సీపీఎస్ రద్దు , పీఆర్సి సాధన వంటి అంశాలపై సమిష్టిగా ఉద్యమించేటందుకు కార్యాచరణ సిద్ధం చేసుకొని ముందుకెళ్తామని రాబోయే కాలంలో జరిపే పోరాట కార్యక్రమములో ప్రతి సీపీఎస్ ఉద్యోగి భాద్యతగా పాల్గొనాలని సీపీఎస్ ఉద్యోగులు జిల్లా అధ్యక్షులు దిల్షాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా టీజీఈ జేఏసీ కో చైర్మన్ ఏ.తిరుపతి మాట్లాడుతూ పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇచ్చే భిక్ష కాదని, అది ఉద్యోగి హక్కు అని 1982 లోనే సుప్రీం కోర్టు పెన్షన్ ఉద్యోగి ప్రాథమిక హక్కు అని తెల్పిందని, ఉద్యోగి విరమణ అనంతరం పెన్షనర్ ఎలాంటి గ్యారెంటీ పెన్షన్ లేక టెన్షన్ గా బ్రతకవలసి వస్తుందన్నారు. 5 సంవత్సరాలు మాత్రమే ప్రజా ప్రతినిధిగా పనిచేసిన వారికి మాత్రం పెన్షన్ ఉందని , దశాబ్ద కాలంగా సేవలు అందించిన ఉద్యోగికి మాత్రం పెన్షన్ లేదని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం మళ్ళీ కొత్తగా ఏకీకృత పెన్షన్ అనే మరో కొత్త మోసానికి తెర దీసిందని టీఆర్టీఎఫ్ మధుసూదన్ అన్నారు. సీపీఎస్ గాని యుపిఎస్ గానీ రెండు ఉద్యోగి పాలిట శాపంగా ఉన్న పెన్షన్ విధానాలని కేవలం మాకు పాత పెన్షన్ విధానం మాత్రమే కావాలని, ఎలాంటి చందా విధానం లేని పెన్షన్ విధానం కావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ యూటీఎఫ్ నక్క తిరుపతి డిమాండ్ చేశారు .ఈ పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమం లో జిల్లా టీఎన్జీఓ కార్యదర్శి ఏ.దశరథ రామ రావు, టీఎన్జీఓ రాష్ట్ర నాయకులు షఫీ సర్కార్, జ్ఞానేశ్వర్ సింగ్, సురేందర్ రెడ్డి, అన్వర్, మురళీధర్ రెడ్డి, శ్రీదేవి, వంశీ కృష్ణ, టీజీఓ జిల్లా కార్యదర్శి సునీల్, ఆర్టీఓ సందాని, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఏఓ మురళీధర్ రావు, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, పీఆర్టీయుటీఎస్ రాష్ట్ర బాధ్యులు మందల రవీందర్ రెడ్డి, కృష్ణ మోహన్,యూటిఎఫ్ ప్రధాన కార్యదర్శి రమేష్, ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్ నాయక్, గణేష్, పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీను, శంకర్, టీపీటీఎఫ్ భాద్యులు సేవ నాయక్,టీఎస్పిపీఎస్ఈయు జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్, డీటీఎఫ్ భాధ్యులు రమణారెడ్డి, తిరుపతి, పెన్షనర్స్ సంఘ బాధ్యులు మూర్తి,త్తు టీటీయు రఘు వీర్, ధర్నా పరిశీలకులు టీఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరికృష్ణ, వ్యవసాయ శాఖ పోరము నుండి కిరణ్, ప్రవీణ్, నాగరాజు,రమణ కుమార్,గోవర్ధన్, మాళవిక అంగన్వాడీ అసోసియేషన్ నుండి సరోజన మరియు వివిధ మండలాల నుండి అన్ని సంఘాల ప్రధాన బాధ్యులు రాజ్ కుమార్, హరి ప్రసాద్,నాగరాజు,కుమార స్వామి, రామయ్య,కన్నయ్య, స్వామి,అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు

# వర్షాల వేళ సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

**-వైద్యాధికారి ప్రవీణ్ కుమార్**



రాజపేట,సెప్టెంబర్1(నిజంచెపుతాం)సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజపేట మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు.సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. ఈగలు, దోమల కారణంగా మలేరియా,టైఫాయిడ్,చికెన్ గున్యా, డెంగీ వంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయని అన్నారు. గ్రామాల్లో ఫీవర్ సర్వే, లార్వా సర్వేను ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికి తిరిగి నిర్వహిస్తున్నారని, వ్యాధుల బారిన పడిన వారిని గుర్తించి తగిన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని,కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎవరైనా వ్యాధుల బారిన పడితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స చేయించుకోవాలని, కావలసిన అన్ని రకాల పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు.

# రైతులకు యూరియా అందించాలని బీఆర్ఎస్ నాయకులు నిరసన



రాజపేట,సెప్టెంబర్1(నిజంచెపుతాం) రైతులకు యూరియా తక్షణమే అందించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సోమవారం పీఏసీఎస్ రైతు సేవ భవనం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ.. రైతు సమస్యలు పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. యూరియా కోసం రైతులు రోజుల తరబడి క్యూ లైన్ లో ఉండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రైతులకు ఎరువులు అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత పది సంవత్సరాలలో తన ముందు చూపుతో రైతుల ఎరువులకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు అన్ని కష్టాలు మొదలయ్యాయని అన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని, ప్రభుత్వం రైతుకు సరిపడే ఎరువులను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఉపేందర్,సర్పంచ్ ల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి,నాగిర్తి గోపాల్ రెడ్డి, స్వరూప రామచంద్ర రెడ్డి, బొంగోని ఉప్పలయ్య, రామిడి మోహన్ రెడ్డి, రాజు రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానం రద్దు చేయాలి...

**- టిటియు జిల్లా అధ్యక్షుడు కొండికొప్పుల రవి:**




రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 1, (నిజం చెపుతాం)రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ నుంచి నియమితులైన ఉద్యోగ ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని టిటియు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కొండికొప్పుల రవి డిమాండ్ చేశారు. సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ఉన్నత పాఠశాలలో బోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం కలిగించేలా ఉన్న 653, 654, 655 ఉత్తర్వులను రద్దు చేయాలని పేర్కొన్నారు. త్రిపుర, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలోను పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయుల ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఏం. ఏ ఖాద్రీ, పాఠశాల ఉపాధ్యాయులు కైరి పద్మ, గువలకొండ శ్రీనివాస్, వోద్యారం మధుసూదన్, రమా, మిరియం, పద్మజ, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



మునుగోడు సెప్టెంబర్ 01నిజం న్యూస్): మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండలంలోని 18 గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు సంబంధిత శాఖ అధికారులతో కలిసి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, ఇంచార్జ్ తహశీల్దార్ నరేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# గొల్లపల్లి బొల్లిగట్టు వైకుంఠఆశ్రమంలో 33వ ఆరాధన మహోత్సవాలు



ఏదుల మండలం రిపోర్టర్ (నిజం చెపుతాం )సెప్టెంబర్ 0 1 గొల్లపల్లి గ్రామంలో ని వైకుంఠ ఆశ్రమం లో శ్రీ మద్దత్రేయ పీఠ సంవర్ధిత శ్రీ రామావ దూత శ్రీ లక్ష్మి నృసింహ యోగనంద శ్రీ కృష్ణ దేశిక ప్రియశిష్య శ్రీ శ్రీ శ్రీ వెంకటాచార్య శ్రీ సద్గురు స్వాముల వారి మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పాల్గొని భజనలు, కీర్తనలు చేసి రాత్రి 11 గంటలకు రథం ఊరేగింపు నిర్వహించారు, గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూపల్లి భాస్కర్ రావుపాల్గొని వెంకటదాసు అయ్యగారి విగ్రహాన్ని తల పై పెట్టుకొని ఊరేగించారు.

# గుండ్లగూడెం కుమ్మర సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఆలేరు సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని గుండ్లగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం జరిగింది.ఈ సభకు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్,కో కన్వీనర్ కొరుటూరు ఉపేందర్,జివికపల్లి సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని నడిపించారు.గ్రామశాఖ కొత్త కమిటీలో అధ్యక్షుడు గంగాధరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గంగాధరి వేణు లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరులంతా ఏకమై,ఐక్యతతో ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమని,మన కుల సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధరి సత్తయ్య,గంగాధరి మహేందర్,సాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి పరమేష్,గంగాధరి శ్రావణ్ కుమార్,పటేల్ గూడెం గ్రామశాఖ అధ్యక్షుడు తాడూరి గణేష్,తాడూరి సంపత్,టంగుటూరు గ్రామశాఖ అధ్యక్షుడు నిడిగొండ ఆంజనేయులు,నిడిగొండ సత్యనారాయణ,మద్రిపల్లి దేవేందర్,గంగాధరి ఇస్తారి,గంగాధరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌యస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నల్లబ్యాడ్జిలతో నిరసన






డిండి సెప్టెంబర్ 01, నిజంచెపుతాం: డిండి మండల కేంద్రములో శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై నేడు బి ఆర్ యస్ నాయకులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు ఈ సందర్భముగా పట్టణ అధ్యక్షులు గిరామోని శ్రీను మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ పై విచారణ లో భాగంగా దర్యాప్తు చేయడానికి సిబిఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించిన నేపథ్యంలో ఈరోజు రాష్ట్ర పార్టీ ఆదేశాలమేరకు డిండి బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గిరమోని శ్రీనివాస్ బలముల తిరుపతయ్య పున్న లింగమయ్య మూడవత్ జైపాల్ గుర్రం సురేష్ పట్టణ యూత్ అధ్యక్షులు ఎండి రషీద్ కాసుల ఐలేష్ చారి ఎండి బాషీద్ గొడుగు శ్రీశైలం, మొయినుద్దీన్, బలమూరు లక్ష్మయ్య, చంద్రయ్య గౌడ్, రామచంద్రం ఎండి ఖలీల్, పానుగంటి దేవేందర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు

# ఆలేరు మున్సిపాలిటీలో వరద ముప్పు నివారణకు వరద కాలువ నిర్మాణం చేపట్టాలి :ఎంఏ ఇక్బాల్



ఆలేరు సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం) ఆలేరు మున్సిపాలిటీలోని కుమ్మరివాడ,రంగనాయక వీధి ప్రాంత ప్రజలను వరద ముంపు సమస్య నుండి కాపాడటానికి పెద్దమ్మ గుడి నుండి ఈదమ్మ గుడి వరకు వరద కాలువ నిర్మాణం తక్షణం చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ డిమాండ్ చేశారు.సోమవారం రోజున సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కుమ్మరివాడ,రంగనాయక వీధి ప్రాంత ప్రజల ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించి మోకాలి లోతు నీరు నిలుస్తుంది.గతంలో రూ.2 కోట్ల అంచనాలతో వరద కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేసి,ఆ పనిని వాయిదా వేశారు.ఇప్పటివరకు కాలువ నిర్మాణం శిలాఫలకానికే పరిమితమై ఉంది.నూతన ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలు గడిచినా ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.ఆలేరు పాత పట్టణ ప్రాంతమైన కుమ్మరివాడ,పెద్దమ్మ గుడి పరిసరాల్లో అనేక సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని ఆయన తెలిపారు.పాత గ్రామపంచాయతీ కార్యాలయ స్థలంలో కొత్త మున్సిపల్ భవనం నిర్మించాలని కూడా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్,వడ్డేమాన్ బాలరాజు,ఘనగాని మల్లేష్,మొరిగాడి అశోక్,ఎండి.ఖలీల్,మొరిగాడి అంజయ్య,బర్ల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపంలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో యజ్ఞం

మునుగోడు సెప్టెంబర్ 01 (నిజం న్యూస్): మునుగోడు మండలంలో గాంధీనగర్ కాలనీలో ఉన్న యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద యజ్ఞం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏరుకొండ పెద్ద లింగయ్య పార్వతమ్మ, దొమ్మాటి మల్లయ్య అండాలు, యాసరాని లింగయ్య లింగమ్మ, కట్కూరి శంకర్ మాధవి, మరియు భక్త బృందం యాగంలో పాల్గొనడం జరిగింది...



## వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసి గుప్తా జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు.

**- వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో**

తొర్రూరు సెప్టెంబర్ 01 (నిజం చెప్పుతాం)జై వాసవి జై జై వాసవి సోమవారం వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసి గుప్తా జయంతి సందర్భంగా వాసవి క్లబ్ తరుపున తొర్రూర్ అధ్యక్షుడు చిదిరాల నవీన్ కుమార్ అధ్యక్షతన (వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు చిదిరాల గీత ) గణపతి మండపాల వద్ద అన్నదానం మహా ప్రసాద వితరణ నిమిత్తం వాసవి క్లబ్ అధ్యక్షులు సి ఎన్ కే ఇన్ ఫ్రా డెవలపర్ వారి ఆర్థిక సహాయంతో త్రిశూల్ యువ కేంద్రం గణపతి మండపం దగ్గర 100 కేజీల బియ్యం శ్రీ విద్యానగర్ యువ మండల్ గణపతి మండపం దగ్గర 25 కేజీల బియ్యం లంబోదర యూత్ గణపతి మండపం దగ్గర 50 కేజీలు భగత్ సింగ్ యూత్ గణపతి మండపం దగ్గర 100 కేజీల బియ్యం నిర్వహణ కమిటీకి అందజేయడం జరిగింది . వాసవి క్లబ్ తరపున సేవా



కార్యక్రమాలు చేయడం ఆ భగవంతుడు ఇచ్చిన వరమని అధ్యక్షులు నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రెటరీ ఇమ్మడి రాంబాబు ట్రెజరర్ గోపారపు నిరంజన్ విజయలక్ష్మి రైస్ మిల్ యజమాని బోనగిరి .శంకర్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మహంకాళి వెంకటేశ్వర్లు మరియు గణపతి భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

## సేవాతరుణి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు


తొర్రూరు సెప్టెంబర్ 01 (నిజం చెప్పుతాం) లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవాతరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సేవా కార్యక్రమాలను చేపట్టారు. డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ అండ్ సి డబ్ల్యూసి చైర్ పర్సన్ లయన్ డాక్టర్ ఎస్.నాగవాణి - మురళీకృష్ణ దంపతుల కుమారుడు అప్పలశెట్టి రుశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో స్వగ్రామమైన మాటేడులో ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు (80 ) ప్లేట్లు,ఆశా వర్కర్స్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బందులకు చీరలు పంపిణీ చేశారు.ఇనుగుర్తి గ్రామంలో కళ్యాణి - సురేష్ దంపతులకు ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు జన్మించడంతో వారికి తల్లిపాలు సరిపోకపోవడం వల్ల పాలపొడి డబ్బాలు కొనలేని స్థితిలో ఉన్న విషయం మీడియా ద్వారా తెలుసుకున్న నాగవాణి పాలపొడి డబ్బాలు, బియ్యం, బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో లయన్ డాక్టర్ ఎస్.



నాగవాణి, ఎంజిఎఫ్ లయన్ ఎ. మురళి కృష్ణ, మాటేడు గ్రామ పెద్దలు పినాకపాణి, పాఠశాల హెచ్ఎం ఉప్పలయ్య, సేవా తరుణి క్లబ్ ట్రెజరర్ లయన్ వేముల మంజుల, లయన్ ఉమా రెడ్డి, లయన్ సంధ్యారాణి, లయన్ వరలక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రజనీ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల సందర్భంగా హనుమాన్ సత్సంగ్ వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

ఏటూరు నాగారం సెప్టెంబర్ 1 (నిజం న్యూస్) ఏటూరు నాగారం క్రాస్ రోడ్ ఐటిడిఎ నందు వెలిసిన హనుమాన్ సత్సంగ్ వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు ఉత్సవాలు భాగం గా ఘనం గా సామూహిక పూజ,అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ.,హనుమాన్ సత్సంగ్ వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భం గా నిత్యా ప్రసాదం,నిత్య లక్ష్మీ గణపతి హెూమం (నవ-రాత్రులు) నిర్వహిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమం లో మహిళ లు,భక్తులు,కమిటీ ఆధ్వర్యం లో పూజ లో పాల్గొన్నారు.గణపతి పూజ చేయడం జరిగింది. ఆనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు సభ్యుల ఆధ్వర్యం లో మహా అన్నదాన కార్యక్రమం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## మహా ధర్నాకు హైదరాబాద్ బయలుదేరిన పీఆర్టీయూ నాయకులు.

బయ్యారం:సెప్టెంబర్.01.(నిజం చెపుతాం)సీపీఎస్ అంతం పీఆర్టీయు పంతం అనే నినాదంతో పీఆర్టీయు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పీఆర్టీయు ఉపాధ్యాయ సంఘం సోమవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరగబోయే మహాధర్నా కార్యక్రమానికి బయ్యారం మండలానికి చెందిన పీఆర్టీయు మండల అధ్యక్షులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే సీపీఎస్ ను రద్దు చేసి పాత ఫించను విధానాన్ని అమలు చేయాలి అని అన్నారు. అంతేకాకుండా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలు,పీఆర్సీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని




డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ రావు, అజ్మీర కోటేశ్వరరావు,ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.

## హరీష్ రావు, సంతోష్ లపై కవిత సంచలన ఆరోపణలు

హైదరాబాద్: కాళేశ్వరంలో చిన్న భాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు చేస్తున్నారని.. ఎవరి వల్ల, ఎందుకోసం కేసీఆర్(కు అవినీతి మరక అంటింది అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత( మీడియా సమావేశంలో అన్నారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్ల ఆయనకు చెడ్డపేరు వచ్చిందని.. ఐదేళ్లు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీష్ రావు పాత్ర లేదా..? అని మండిపడ్డారు. మాజీ ఎంపీ సంతోష్, హరీష్ రావు, మేఘా ఇంజినీరింగ్ వల్ల కేసీఆర్ కు చెడ్డపేరు వచ్చిందని, కేసీఆర్ జనం కోసం పనిచేస్తే.. వాళ్లు సొంత ఆస్తులు పెంపు కోసం పనిచేశారని కవిత పేర్కొన్నారు. హరీష్ రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారని తెలిపారు. హరీష్ రావు పాత్ర ఉన్నందునే రెండోసారి మంత్రివర్గం నుంచి తప్పించారని, పెద్ద పెద్ద కాంట్రాక్టర్లతో హరీష్ రావు, సంతోష్ కుమ్మక్కు అయ్యారని అన్నారు. నాపై ఎన్ని కుట్రలు చేసినా.. ఏం మాట్లాడినా నోరు మెదపలేదని తెలిపారు. ఈరోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నానని.. హరీష్ రావు,

## పేసా చట్టానికి తూట్లు పొడిసిన కాంగ్రేస్ ప్రభుత్వం

**- మంత్రి సీతక్క సమాధానం చెప్పాలి**
**- (ఏ ఎల్ ఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల.సుమన్**

ఏటూరు నాగారం సెప్టెంబర్ 1(నిజం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గంలో ఆదివాసీ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)ఉన్నప్పటికీ గిరిజన చట్టాలకు రక్షణ లేకుండ పోయిందని నేను ఆదివాసీ ఆడబిడ్డ అని చెప్పుకొని అధికారంలోకి వచ్చిన సీతక్క గిరిజన చట్టాలను విస్మరించడం చాలా బాధకారమని అన్నారు రాష్ట్రంలో హుందాగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో రాష్ట్రంలోని 5%వ% షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనేతరులకు కాంక్రీట్ నిర్మాణంతో కూడిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టవద్దని 1/70చట్టం సూచిస్తున్నా కానీ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు దక్కాల్సిన ఇందిరమ్మ ఇళ్ళు గిరిజనేతరులకు మంజూరు చేసి చాలా గొప్పగా చేప్పుకుంటున్న ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టం ఉన్నది చట్టప్రకారం పేసా గ్రామ సభల్లో తీర్మానంలో ప్రజలు 1/3ప్రకారం తీర్మానం చేసినవారికి ఇళ్ళు మంజూరు చేయాలి కానీ చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వం గిరిజనేతరులకు ఇళ్లు మంజూరు చేసిందని మంజూరు చేసిన ఇళ్లకు



పేసా గ్రామ సభ తీర్మానాలు లేవని అన్నారు గత ప్రభుత్వాలు నియంత పరిపాలన చేసిన కూడా గిరిజన చట్టాలను పరిరక్షించాయని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం గిరిజన చట్టాలకు విరుద్ధంగా పరిపాలన చేయటం చేగ్గుచేటని అన్నారు ఇప్పటి మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను తక్షణమే ఆపాలని లేని పక్షంలో సంబంధిత అధికారులను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో ముద్దాయిగా నిలబెడుతామని హెచ్చరించారు గిరిజన చట్టాలను కాపాడాల్సిన మంత్రి సీతక్క నోరుమేదపకుండా ఉండటం చాలబదకరమని చివరకు ఐటీడీఏ నుండి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు కూడా గ్రామ సభలు నిర్వహించక పోవటం ఐటీడీఏ పిఓ మూరకత్వమని గిరిజన పాలక అధికారులకు జిల్లా కలెక్టర్ సంబంధించిన అధికారులకు గిరిజన చట్టలపైన అవగాహన లేకపోవడం చాలా దారుణమని మంత్రి సీతక్క ఆదివాసీ గిరిజనుల పేసా చట్టాన్నీ విస్మరించినందుకు క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో దశలవారీగా ఆందోళనలు చేపడుతామని రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పక తప్పదని ఆదివాసీ లిబరేషన్ ఫ్రంట్(ఏ ఎల్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల.సుమన్ అన్నారు

## స్మశాన వాటిక కబ్జా చేస్తున్న మండలంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులపై విచారణ జరిపించాలి

**- టిడిపి పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు చిలువేరు అన్నమయ్య కంకణాల రామ్మూర్తి**

ఏటూరు నాగారం సెప్టెంబర్ 1 (నిజం న్యూస్)ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఉన్న స్మశాన వాటికలు మరియు చెరువులు కబ్జా చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు చిలువేరు అన్నమయ్య, కంకణాల రామ్మూర్తి డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం టిఆర్ఎస్ నాయకులు ఇప్పుడున్న ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులు రాజకీయ అండదండతో 40 ఎకరాల స్మశాన వాటికను దొంగ డాక్యుమెంట్లతో మండలంలో ఉన్నటువంటి వివిధ పార్టీల రాజకీయ నాయకులు పట్టాలు చేయించుకుని దాంతోపాటు గ్రామ కంట భూములను స్మశాన వాటికను ప్రభుత్వం మనకు మనుషులు చనిపోతే బొందలు పెట్టుకోమని ప్రభుత్వం ఇస్తే గత ప్రభుత్వము ఇప్పుడున్న ప్రభుత్వం నాయకులు అధికారం బలంతో స్మశాన వాటిక భూములను కబ్జా చేస్తూ మమ్మల్ని ఎవరేం చేయలేరని వారికి ఇష్టం వచ్చినట్టు ఇష్టం సారంగా చేస్తున్నారని ఎవరైతే ఆ



భూములను కబ్జా చేసిన భూములను విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఏటూర్ నాగారం లో ఉన్న ప్రజలను సమీకరణ చేసి పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 48 ఫిర్యాదులు

కాకినాడ, సెప్టెంబర్ 1 (నిజం ప్రతినిధి): పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధానత్యనివ్వాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా ఎస్పీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 48 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి తెలియజేసుకున్నారు. సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీసు స్టేషన్లు, సర్కిల్, సబ్డివిజన్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ ఫిర్యాదులను ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో పోలీసు అధికారులు, ఫిర్యాదుదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగవిరమణ చేసిన పోలీసులకు ఘన సత్కారం

కాకినాడ, సెప్టెంబర్ 1 (నిజం ప్రతినిధి): జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం ఉద్యోగ విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన ఎస్సై, హెడ్కానిస్టేబుల్, హెూంగార్డులను కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జి.బిందుమాధవ్ చేతుమీదుగా, వారి కుటుంబసభ్యుల సమక్షంలో సోమవారం సత్కరించారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఇంద్రపాలెం ఎస్సై ఎన్.సూర్యకుమార్, సామర్లకోట పీఎస్ హెచ్సీ ఇ. ఆనందకుమార్, హెూంగార్డు బి. మురళీకృష్ణ ఉన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను త్వరితగతిన ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు కార్యాలయ పరిపాలనా అధికారిని ఎస్పీ ఆదేశించారు. భవిష్యత్తు జీవితం ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, కుటుంబసభ్యులతో చిరకాలం జీవించాలన్నారు.



ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ, ఏఆర్ ఆస్ఐ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్మా చిక్కుల్లు పంపిణీ లో అధికారులు ప్రోటోకాల్ నిబంధనలు పాటించాలి

నిజం న్యూస్ అల్లూరి జిల్లా జీ కె వీధి మండలం సెప్టెంబర్ 1, జీ కే మండలం లో రాజ్మా చిక్కుల్లు పంపిణీ విషయం లో కూటమి నాయకులు పార్టీ సమక్షంలో పంపిణీ చేయాలి అని చెప్పాడం సరైన విధానం కాదని,అలా అనుకుంటే గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మా వైసీపీ పార్టీ క్యాడర్ బలంగా వుంది, మా పార్టీ కార్యకర్తలు కూడా వివిధ స్థాయిలో వున్నారు అని ఈ విషయం కూటమి నాయకులు గ్రహించాలి అని డిమాండ్ చేస్తున్నాం. కాబట్టి పంపిణీ సమయం లో అధికారులు ఖచ్చితంగా ప్రోటోకాల్ పాటించాల్సిందే, భారత రాజ్యాంగం ప్రకారం ప్రజా స్వామ్య బద్దంగా ప్రజలు చేత ఎన్నికైన వార్డ్ మెంబెర్స్, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,ఎంపీపీ లు,జడ్పీటీసీ లు, ఎంపీ. ఎమ్మెల్యే ల ద్వారా పంపిణీ జరగాలి అని, అలా జరగని పక్షం లో మేము జిల్లా కలెక్టర్, పీ ఓ లకు పిర్యాదు చేయాల్సి ఉంటుంది అని




హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమం లో జీకే వీధి మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, వైసీపీ సీనియర్ నాయకులు కంకిపాటి నారాయణ కంకిపాటి గిరి ప్రసాద్ వైసీపీ మండల అధ్యక్షులుజీకే వీధి పాల్గున్నారు

# పత్తి చేనులను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- న్యూడెమోక్రసీ.**

భద్రాచలం సెప్టెంబర్ 1(నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల దుమ్ముగూడెం మరియు ఇతర ప్రాంతాలలో చేతికొచ్చిన పత్తి చేను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సస్పెండ్ చేయాలని, ఆదివాసీ మహిళలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలనిసాగు చేసుకుంటున్న భూములకి పట్టాలు ఇవ్వాలని కోరుతూ భద్రాచలం ఐటిడిఏ పిఓ ముందు ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేసిన పంటతో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఐటీడీఏ పీవో రాహుల్,కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది.అనంతరం ధర్నా ను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గౌని నాగేశ్వరరావు,భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ లు మాట్లాడుతూ చర్ల దుమ్ముగూడెం ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు సుమారు 30 సంవత్సరాలుగాగడ్డోరుగట్టు,మామిడిగూడెం లాంటి ప్రాంతాలలో వందలాది ఎకరాలలో వందలాది కుటుంబాలు సాగు చేసుకుంటున్నాయి.అట్టి భూములపై ఇప్పుడు వచ్చిన ఫారెస్ట్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కి అనుకూలంగా వ్యవహరించడం లేదని,ఆదివాసీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కి చెప్పకుండా వాళ్ల పంటలను ధ్వంసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఫారెస్ట్ అధికార కండ్ల ముందే ఆదివాసీలు అట్టి భూములలో సాగు చేసుకుంటున్నారనీ అకస్మాత్తుగా ఫారెస్ట్ అధికారులు రాత్రికి రాత్రి పంట చేనులను ధ్వంసం చేసి చేతికొచ్చిన పంటని భూస్థాపితం చేశారని దీనితో అప్పులు తెచ్చి, ఆలు పుస్తెలు తాకట్టు పెట్టి పంట పెట్టుబడి పెట్టిన రైతులకు చావు తప్ప వేరే ఆధారం లేదని వారు అన్నారు.ఈ మధ్యకాలంలో కొత్తగా వచ్చిన ఫారెస్ట్ అధికారులు భూమిని పంపకం చేసుకోవాలని మేము చెప్పిన పంట వేయాలని జాతి వివక్షత తో వ్యవహరిస్తూ ఆదివాసులను కించపరుస్తున్న ఫారెస్ట్ అధికారులని విధుల నుండి తొలగించాలని వారి డిమాండ్



చేశారు.అటవీ హక్కుల చట్టం 1/70 యాక్ట్ పిసా యాక్టు లాంటి చట్టాలు ఉన్న పేరుకు మాత్రమే వాటిని పెట్టి ఫారెస్ట్ అధికారులు ఏజెన్సీలలో పెత్తనం చాలా ఇస్తున్నారని వారన్నారు. ఆదివాసులను అక్రమంగా వేధిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఆదివాసీలను అడవుల నుండి గెంటి వేయడం కోసం ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు తక్షణమే పంటలను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై జాతి వివక్షతో వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులపై మహిళలపై కేసులను పెట్టిన ఫారెస్ట్ అధికారులపై కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని వారు కోరారు. అనంతరం పిఓ,మాట్లాడుతూ గురువారం చర్చలు జరుపుదామని సమస్యను పరిష్కరిద్దామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు సూర్యకాంతం,కొండపనేని సత్యనారాయణ,కాక చంద్రయ్య. మట్ట నరసింహారావు కుంజ జోగారావు మీడియం భద్రయ్య సోడి రమణ పొంది కమల కనితి జయమ్మ మడకం సుక్కమ్మ సున్నం ఆదిలక్ష్మి మీడియం రాధా మరియు నష్టపోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# హెచ్.సీ.ఏ.లీగ్స్‌లో భద్రాచలం క్రీడాకారుల అద్భుత ప్రదర్శన!

భద్రాచలం సెప్టెంబర్ 1(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: హెచ్‌సీఏ హెచ్ సి ఏ హైదరాబాద్ క్రికెట్ లీగ్స్‌లో చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన ముగ్గురు అండర్-14 క్రికెటర్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి తమ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఈ యువ క్రీడాకారుల ప్రతిభకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.ముగ్గురు యువ ప్రతిభావంతులు పట్టణానికి చెందిన ప్రసన్న కుమార్ 75 బంతుల్లో 79 పరుగులు సాధించి జట్టు గెలుపులో అత్యంత కీలక పాత్ర పోషించాడు. అతని బ్యాటింగ్‌తో జట్టు భారీ స్కోర్ సాధించగలిగింది.మరొక క్రీడాకారుడు చంద్ర 8 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 32 పరుగులు మాత్రమే ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని దెబ్బతీశాడు.అలాగే, ప్రేమ్ సింగ్ అనే మరో ఆటగాడు 6 ఓవర్లు వేసి 18 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసి జట్టు విజయాన్ని సులభతరం చేశాడు.ఈ ముగ్గురు క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల శరణ్ తేజను పలువురు అభినందించారు. ఈ యువ ప్రతిభావంతులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.







# బీసీ రిజర్వేషన్ల పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విప్లవాత్మకం

**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

పాలేరు, సెప్టెంబర్ 01( నిజం చెపుతాం న్యూస్)01-09-2025 ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును ఆమోదించిన సందర్భంగా ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్వర్యంలో టాపాసులు,కాల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతు బీసీ రిజర్వేషన్ లు 42 శాతంతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విప్లవాత్మక అడుగు అని పేర్కొన్నారు. 2018 చట్టాన్ని సవరించి బీసీ రిజర్వేషన్లపై తీసుకున్న నిర్ణయం సామాజిక విప్లవానికి నాంది. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్రలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని చేసిన డిమాండ్ ను దేశంలో మొదటగా



తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి మంత్రివర్గానికి ధన్యవాదాలు. తెలంగాణ సమాజం ప్రధానంగా బీసీలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు.

# పీర్జాదిగూడలో వినాయక మండపాల సందర్శన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తుంగతుర్తి రవి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్‌వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి మండపాల్లో భక్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం వితరణ చేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ,వినాయకుడి ఆశీస్సులతో పీర్జాదిగూడ అభివృద్ధి మరింత వేగంగా సాగాలి. ప్రజలతో కలిసి పనిచేస్తేనే సమాజం ముందుకెళ్తుంది. యువత సమాజ సేవలో, అభివృద్ధి మార్గంలో ముందుండాలి. పర్యావరణాన్ని కాపాడుతూ, పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి," అని అన్నారు.అలాగే మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, శుభ్రత పై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల వాసులు, యువకులు, సంఘ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ లలో ఉప వర్గీకరణ హామీ పై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

**- సుంకేట పోశెట్టి, తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 01 (నిజం చెపుతాం)కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీ లకు స్తానిక ఎన్నికలల్లో 42శాతం రిజర్వేషన్ లలో బీసీ ఉప వర్గీకరణ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో చేర్చి విస్మరిస్తే ప్రభుత్వనికి తగిన గుణ పాఠం చెప్పుత్తాం అని బీసీ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకేట పోశెట్టి సోమవారం పాత్రికేయులతో మాట్లాడుతూ అన్నారు.ఇకనైనా బీసీఉప కులాలకు, ఇచ్చిన హామీని నెరవేర్చే



భాగంలో ఏ బి సి డి వర్గీకరణ ప్రకారం బీసీ రిజర్వేషన్ లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మక విజయం

**- డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 01 (నిజం చెపుతాం)అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మక విజయమని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవనంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను శాసనసభ ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందన్నారు. బీసీలకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ ముందుకు వెళ్తుంటే



బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అనంతరం సంబరాలు చేసుకున్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట టపాసులు పేల్చి మిటాయిలు పంపిణీ చేశారు.

# కాలుష్య రక్కసి కోరల్లో ఎదులాబాద్ చెరువు లక్షలాది రూపాయల చేపల మృత్యువాత





**- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం) మేడ్చల్ నియోజకవర్గం రాష్ట్ర ఖజానాకు డబ్బు అందించే ఖర్జానగా మారిన క్రమంలో ఇక్కడ ఏర్పాటు చేయబడ్డ పరిశ్రమలు,డంప్ యార్డులు వెదజల్లుతున్న కాలుష్యం ఈ ప్రాంత ప్రజల జీవితాలకు మరణ శాసనాలుగా మారుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేసిన సుదర్శన్ రెడ్డి చర్లపల్లి పరిశ్రమలు డంప్ యార్డ్ వల్ల వెదజల్లే కాలుష్యం కారణంగా ఎదులాబాద్ చెరువులో దాదాపు 30 లక్షల రూపాయల చేపలు మృత్యు వాత పడ్డ విషయం తెలుసుకొని చెరువును పరిశీలించారుఈ అంశంపై మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ తో వీడియో కాల్ ద్వారా పరిస్థితిని తెలియజేయడం జరిగిందిఈ విధంగా ప్రతి ఏడు మత్యకార సోదరులు లక్షలాది రూపాయల నష్టం జరగడం ఈ కలుషిత నీటి వల్ల పశువుల పాలు కూడా కలుషితం అవుతూ రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు అని ఆయన పేర్కొన్నారు..పాలకులుగా ఉన్న పార్టీలు ఎమ్మెల్యేలు మాత్రం మొద్దు నిద్రను ప్రదర్శిస్తూ ఈ ప్రాంత ప్రజల ఉసురుపోసుకుంటున్నారుప్రభుత్వం లక్షణమే ఈటిపి (ఎఫ్లుయేంట్ ట్రీట్మెంట్ ప్లాంట్) ఏర్పాటు చేసి ఈ కాలుష్య జలాలను శుద్ధిచేయాలి కాలుష్య పరిశ్రమలను ఇక్కడ నుండి తరలించాలి.ఈ కార్యక్రమం లో మండల మత్సకార్యుల ప్రెసిడెంట్ వెంకటేష్, మాజీ సర్పంచ్ వేణు గోపాల్, మండల కార్యదర్శి రమేష్ నాయుడు బాధిత మత్సకార్యుల తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం) ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ ప్రభుత్య కళాశాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సీపీయస్ వ్యతిరేక నిరసన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం) తెలంగాన గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో , ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉద్యోగులు నిరసన తెలియజేశారు. జీ సీ టి ఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ గత 20 సం . రాలుగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం లో ఉద్యోగులు నష్టపోతున్నారని చాలా రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేశాయని ఎన్నికల సమయములో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి నందున తప్పకుండా అమలుచేయాలని , చేస్తుందనే నమ్మకం ఉందని అన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయుటకు ప్రభుత్వం పై ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉందని, పాత పెన్షన్ తీసుకొచ్చేవరకు అందరం కలిసి పనిచేయాలని ఉగ్యోగులకు విజ్ఞప్తి చేశారు. సీపీయస్ ను రద్దు చేసి పాత పెన్షన్ తీసుకొచ్చేవరకు అందరం కలిసి పనిచేయాలని జీ సీ టి ఏ మేడ్చల్ జిల్లా కోశాధికారి డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ 40 శాతం పొగ 60 శాతం రిటైర్ అయినా తరువాత ఇస్తే , అందులో ఇన్కమ్ టాక్స్ పోను ఉద్యోగికి ఉద్యోగికి మిగిలేది శూన్యమని అన్నారు , జిల్లా లేడీ సెక్రటరీ డాక్టర్ యమునా మాట్లాడుతూ 20 నుండి ముప్పది సం . రాలు ఉద్యోగంచేయించుకొని పెన్షన్ లేకుండా ఉద్యోగిని వొట్టి చేతులతో విరమణ చేయిండం దారుణమని అన్నారు కళాశాల విభాగ సెక్రటరీ విశ్వనాథ కుమార్ మాట్లాడుతూ సీపీయస్ విధానం గ్యారంటీ లేని విధానమని , షేర్ మార్కెట్ నిబట్టి. మార్కెట్ పెట్టుబడి పథకాలపై ఆధారపడి ఉంటుందని , ఈ విధానాన్ని నిరసించాలని కోరారు. డాక్టర్ రాజశ్రీ , విజయ్ కుమార్ , డాక్టర్ శ్రీనివాస్ , డాక్టర్ చ%శే%ద్రసాగర్ పాల్గొని ప్రతిజ్ఞ చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమార్ , డాక్టర్ రవిప్రసాద్ గీత సీపీస్ ఉద్యోగులకు సంగిభావం తెకియజేశారు.



# జై బోలో గణేష్ మహరాజ్ కీ



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పలు కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న ... బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ



కంటేస్టేడ్ ఎమ్మెల్యే, ఇంచార్జి రవికుమార్ యాదవ్. గణేష్ నవరాత్రులలో భాగంగా ఈరోజు కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ, పాపిరెడ్డి నగర్ ఈ సేవ గ్రౌండ్ వద్ద, ప్రగతి నగర్, హనుమాన్ నగర్, మాదాపూర్ డివిజన్ చంద్రానాయక్ తాండా, హఫీజ్ పేట్ డివిజన్ సాగర్ సంఘం సొసైటీ వద్ద, హఫీజ్ పేట్ గ్రామంలో ,చందా నగర్ డివిజన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీ, లింగంపల్లి డివిజన్ పరిధిలోని తారా నగర్ తుల్జాభవానీ ఆలయం వద్ద, కూరగాయల మార్కెట్ వద్ద స్థానిక కాలనీల ప్రజలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో నిర్వహించిన వినాయక ప్రత్యేక పూజలు మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టేడ్ ఎమ్మెల్యే, ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు ,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలకు ఆహ్వానించిన స్థానిక కాలనీ నాయకులకు, అసోసియేషన్ వారికి ,ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో , ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు, వినాయక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించి ,నిమర్జన కార్యక్రమ సమయంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ నిర్వహించాలని అసోసియేషన్ సభ్యులను, స్థానిక ప్రజలకు సూచించారు.

# రెవెన్యూ అవినీతి కార్యాలయం

**- జిల్లా వ్యాప్తంగా చర్చనియంశంగా ఇచ్చోడ రెవెన్యూ కార్యాలయం**

**- డబ్బులు ఇస్తే ఏదైనా చేస్తారు**

**- కాసుల కోసం అధికారుల ఇల్లీగల్ పనులు**

**- గతంలో ఇతర రాష్ట్రాల వారికి రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు జారీ**

**- ఇప్పుడు ఓటర్ జాబితాలో పేర్ల తారుమారులకు సహకరించిన రెవెన్యూ అధికారులు**

**- బాధితుల ఫిర్యాదులతో వెలుగులోకి రెవెన్యూ అధికారుల భాగోతం**

**- రెవెన్యూ ఇన్స్పెక్టర్, తహసిల్దారులపై కేసులు నమోదు**

**- రేషన్ కార్డ్ జారిలో సైతం డబ్బులు తీసుకున్నారని ఆరోపణాలు**

ఇచ్చోడ సెప్టెంబర్ 01,(నిజం చెబుతాం) రెవెన్యూ కార్యాలయం ప్రజలకు గుండెకాయ లాంటిది. నిత్యం ప్రజలు, లబ్ధిదారుల రాకతో సందడిగా ఉంటుంది. అలాంటి కార్యాలయం అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారింది సర్వత్ర విమర్శలు



వ్యక్తమవుతున్నాయి. ఏ చిన్న పని కావాలన్నా క్రింది స్థాయి నుంచి పై స్థాయి అధికారి కి నయానా, భయానా చేతిలో పెడితే గాని పనులు కావడం లేదని బహిరంగగా ఆరోపణాలు వినిపిస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో ఉన్న అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రెవెన్యూ కార్యాలయంలో కొందరు అధికారులు ఆడిందే ఆట.. పడిందే పాట గా మారిపోయింది.వివరాలోకి వెళితే అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల రెవెనిన్యూ కార్యాలానికి అవినీతి చెదలు పట్టింది.ఇక్కడ కొందరు అధికారులు లక్షలలో జీతాలు పొందుతున్న తమకు చాలనట్లు లంచాలకు సై మరిగినట్లు ప్రజలు కొడైకుస్తున్నారు. అవినీతి రహిత సమాజం అంటూన్న సర్కారూ.పాలకులను నిలదీస్తున్న, క్షేత్ర స్థాయిలో డబ్బు ఉన్నవారికే న్యాయం అనే సూత్రం ఇక్కడ అమలవుతోంది.

**ఓట్లు తారుమారు..... ఫోర్జరీ పత్రాలతో..**

ఇచ్చోడ మండలంలోని ఆడేగామ(బి) గ్రామానికి చెందిన తాజా, మాజీ సర్పంచ్ కదం అనిత, ఆమె భర్త కతం సుభాష్ ల ప్రమేయం లేకుండా వారి ఓట్లను ఇచ్చోడ కు బదిలీ చేశారు. అదే గ్రామానికి చెందిన ఇచ్చోడ తాజా, మాజీ జడ్పిటిసి (బిజెపి) కుమారుడైన కథ విశాల్ ఈ పాపంలో ప్రధాన నిందితుడు. స్థానిక సంస్థగత ఎన్నికలలో తన కుటుంబానికి ఎదురు ఉండకూడదని పుట్టతో ఉన్న గ్రామానికి చెందిన సిండే అచ్యుత్, ఇచ్చోడ మీసేవ కేంద్రానికి చెందిన కదం ధనరాజ్ కలిసి నకిలీ నివాస పత్రాలను తయారు చేశారు. రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐ హుస్సేన్, తహసిల్దార్ సత్యనారాయణ రావును సంప్రదించి, రూపాయలు 30 లతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. సండే అచ్యుత్ ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించాడు. ఎలక్ట్రికల్ పోర్టల్ లో ఫారం నెంబర్ – 8 హలో ఎలక్ట్రాన్ ఫార్మాట్ లో మాజీ సర్పంచ్, ఆమె భర్త కోట్లను ఇచ్చోడకు బదిలీ చేశారు. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టారు. పదం విశాల్, సండే అచ్యుత్, కదం ధనరాజ్ , ఆర్ఐ హుస్సేన్ ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. సండే అచ్యుత్ ఫోన్ పే నుంచి సదరు అధికారులకు డబ్బులు పే చేసినట్టు విచారణలో నిర్ధారణ అయింది. అనంతరం వారిని రిమాండు కు తరలించారు. ప్రస్తుతం తహసీల్దారు సత్యనారాయణరావు పరలో ఉన్నాడు. ఎం ఆర్ ఓ పొరల్లో ఉన్న విషయం చర్చనీయాంశంగా మారుతుంది.0 ఓట్ల తారుమారులపై అదిలాబాద్ ఆర్డీవో స్రవంతి రెండు రోజుల క్రితం ఇచ్చోడ రెవెన్యూ కార్యాలయనికి వచ్చి రహస్యంగా విచారణ చేపట్టినట్లు సమాచారం ఉంది.

**సమగ్ర విచారణ జిల్లా ఉన్నత అధికారులు చేపట్టాలి....**

“అవినీతి అనేది అంటూ రోగం లాంటిది “అని పెద్దలు చెప్పేవారు. ఇప్పుడు ఆ అంటూ రోగం రెవెన్యూ శాఖలోని కొందరు అధికారులకు అంటిపెట్టుకుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జారీచేసిన రేషన్ కార్డులలో కొందరు అనరులకు సైతం రేషన్ కార్డులు జారీ చేసినట్లు జోరుగాని ప్రచారం జరుగుతుంది. రేషన్ కార్డుల జారీకి డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సరించి , సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మాడ్గుల మాజీ సర్పంచ్ సూదిని కృష్ణారెడ్డి మృతి

**- పలువురు నేతల నివాలులు...**



మాడ్గుల సెప్టెంబర్01(నిజం చెపుతాం):మండల కేంద్రమైన మాడ్గుల పూర్వపు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ సూదిని కృష్ణారెడ్డి(:82) అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతి చెందారు. సోమవారం మాడ్గుల గ్రామంలో ఆయన మృతదేయంపై పీసీసీ సభ్యులు మాజీ ఎంపీపీ సూదిని రాంరెడ్డి,అన్నేపాక జంగయ్య,స్వయంబు శివాలయం చైర్మన్‌హోసూదిని మనోహర్ రెడ్డి,మాజీ సర్పంచులు అంబల్ల జంగయ్య గౌడ్,కాట్ల యాదయ్య గౌడ్, గౌరవరం విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సూదిని కోదండ వెంకటరెడ్డి,సూదిని శరత్ రెడ్డి, ఆలంపల్లి సురేష్ గుప్తాహోభిఆర్ఎస్ నాయకులు సూదిని పట్టాభి నారాయణరెడ్డి,కొత్తపల్లి శివం గౌడ్,ఉడతల యాదయ్య గౌడ్, తోట వెంకటయ్య యాదవ్, రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, సయ్యద్ హుస్సేన్, సూదిని గోవింద్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణారెడ్డికి భార్య, ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు.

# ప్రజావాణి లో ఏడు ఫిర్యాదులకు స్వీకరించిన సీ.పీ.పి.సాయి చైతన్య



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01 (నిజం చెపుతాం):- నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలుసుకొని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.వివిధ ఫిర్యాదు లకు సంబందించిన 7 ఫిర్యాదులను స్వీకరించారు.

# శేరిలింగంపల్లి నుండి అమెరికా టెక్సాస్ టెక్ యూనివర్సిటీ దాకా సాగిన భరత్ కుమార్ విజయ ప్రస్థానం

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆంజనేయులు కుమారుడి గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాంలో పాల్గొని అమెరిక నుండి తిరిగి వచ్చిన సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాగం నాగేందర్ యాదవ్ కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల క్షుణ్ణంగా పరిశీలిస్తూ సన్మార్గంలో నడుచుకొనుటకు మార్గ నిర్దేశం చేయాల్సినది తల్లి తండ్రి బాధ్యత అయితే, గురువులు ఉన్నతమైన విద్యా బోధన చేస్తూ రేపటి భావి భారత పౌరులనుగా తీర్చిదిద్దే విధంగా విద్యారంగంలో గాని క్రీడారంగంలో గాని అన్ని రంగాలలో గాని మార్గ నిర్దేశం చేసి ఉన్నత శిఖరాలలో నిలబెడతారని తెలిపారు. ఆంజనేయులు కుమారుడు భరత్ కుమార్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్ నుండి విద్యను ప్రారంభించి విద్యా అభ్యాసన్ని ప్రారంభించి కేంద్రియ విద్యాలయంలో పదవ తరగతి పూర్తి చేసి అమెరికాలో ప్రతిష్టాత్మకమైన టెక్సాస్ టెక్ యూనివర్సిటీ నుండి గ్రాడ్యుయేషన్ పట్టా పొందడం చాలా గర్వంగా ఉందని కార్పొరేటర్ తెలిపారు. ప్రతిష్టాత్మకం... టెక్సాస్ టెక్ యూనివర్సిటీ అమెరికా పుత్రోత్సవంతో ఆనందపరవశం చెందామని ఆంజనేయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లికి చెందిన దాసరి ఆంజనేయులు పెద్ద కుమారుడు దాసరి భరత్ కుమార్ అమెరికాలోని టెక్సాస్ టెక్ యూనివర్సిటీ నుండి గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్నారు.




యూనివర్సిటీలో జరిగిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి హాజరవడం చాలా సంతోషదాయకంగా ఉందని తెలిపారు. భరత్ కుమార్ తండ్రి మాట్లాడుతూ నీ చిట్టి చేతిని పట్టుకోవడం నుండి నువ్వు డిగ్రీ పట్టుకోవడం వరకు చూశాను. ఎంతో గొప్ప ప్రయాణం అది. నువ్వు చాలా కష్టపడ్డావు. ఎంతో ఎదిగావు. మేమందరం గర్వపడేలా చేశావు అంటూ సంతోషంతో పేర్కొన్నారు. నీకు మేము అమ్మానాన్నగా అయినందున ఎంతో గర్వపడుతున్నామని భావోద్వేగంతో సంతోషం వ్యక్తం చేశారు. పట్టుదల, అంకితభావం, కష్టపడేతత్వం, ఉంటే చాలు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపించారు. యూఎస్ఏ లో చదివి పట్టభద్రుడుగా అవ్వడంతోపాటు డిస్టిక్షన్ లో ఉత్తీర్ణత సాధించడం మాకు ఎంతో గర్వకారణమయ్యావు. భరత్ కుమార్ నీకు అభినందనములు. ఆ దేవుడి ఆశీస్సులు నీపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము. శేరిలింగంపల్లి నుండి అమెరికా టెక్సాస్ టెక్ యూనివర్సిటీ దాకా సాగిన భరత్ కుమార్ విజయ ప్రస్థానం తెలిసిన యూనివర్సిటీ ఫ్యాకల్టీ, విద్యార్థులు చేసిన హర్షద్వానాలతో ఆడిటోరియం మారోమ్రోగింది. నాకు మార్గ నిర్దేశం చేసి సన్మార్గంలో నడిపిన అమ్మా నాన్నకు, నన్ను ప్రొఫెసర్ పల్లే రామారావు సార్ లాగా అవ్వాలని దైవసమానులైన డాక్టర్ రేఖ పల్లె రామారావు మేడం గారు ఆశీర్వదిస్తూ ఆశీస్సులు అందించినందుకు, ప్రొఫెసర్ కల్లూరి సుబ్బారావు లాగా అవ్వాలని దైవసమానులైన డాక్టర్ కల్లూరి కామేశ్వరి దేవి మేడం ఆశీర్వదిస్తూ ఆశీస్సులు అందించినందుకు, ఉన్నతంగా తీర్చిదిద్దిన ప్రతిఒక్క నా ఉపాధ్యాయులకు పాదాభివందనములు ధన్యవాదములు అని భరత్ కుమార్ తెలియజేసినారు అని తండ్రి ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటుగా రాష్ట్ర యువజన నాయకులు, రాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మేనేజింగ్ డైరెక్టర్ రాగం అనిరుధ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ నుండి దేవునిపల్లి గ్రామానికి బస్సు పునః ప్రారంభం

**బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్ నగర్ సెప్టెంబర్ 1(నిజం చెపుతాం )బీంచెంబెడు నీళ్లతో అభిషేకం చేస్తే అనుగ్రహిస్తాడు ఆ శంకరుడు... సమస్య ఉందని చెబితే వెంటనే పరిష్కరిస్తాడు ఈ వీర్లపల్లి శంకరుడు. ప్రతి ఊరికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానని ఎన్నోసార్లు అధికారులతో సమావేశమై ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన ప్రయత్నాలు అన్నీ మనకు తెలిసినవే. అదే రకంగా ఈరోజు షాద్నగర్ నుండి దేవునిపల్లి గ్రామానికి బస్సును పునః ప్రారంభించారు. ఇంతకుముందు కరోనా సమయంలో దేవునిపల్లి గ్రామానికి అధికారులు బస్సు సౌకర్యం నిలిపివేయడంతో ఆయా గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వారందరూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు సమస్య విన్నవించడంతో వెంటనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులను సంప్రదించి దేవునిపల్లి గ్రామానికి బస్సును తిరిగి ప్రారంభింపజేశారు. ఈ బస్సు షాద్ నగర్ నుండి బయలుదేరి శ్రీరంగాపూర్, చిన్న ఎల్కిచర్ల, పుల్లప్ప గూడ, అయోధ్యపూర్ తాండ తదితర గ్రామాల గుండా దేవునిపల్లికి చేరుకుంటుందని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండుసార్లు బస్సు సౌకర్యం ఉంటుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు . బస్సు సౌకర్యం తిరిగి ప్రారంభం కావడం పట్ల విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, మంగులాల్ నాయక్ పురుషోత్తం రెడ్డి, శివ, సాయిలు, నర్సింలు, అరుణ్ కుమార్, శ్రీకాంత్, సునీల్, నరసింహ, జాంగిర్, బసప్ప, రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01 (నిజం చెపుతాం):– నిజామాబాద్ జిల్లా ప్రజావాణికి జిల్లా అధికారులు విధిగా కావాలి ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి.ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. అత్యవసరమైతే తన అనుమతి తీసుకుని,తమ కింది స్థాయి అధికారిని ప్రజావాణికి పంపాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని స్పష్టం చేశారు.సోమవారం ఐ.డీ.ఓ.సీలో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు.74 వినతులు అందగా,వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ఎంతో కీలకంగా భావించే ప్రజావాణికి జిల్లా అధికారులు గైర్హాజరు కాకూడదని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్,నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,




డీపీఓ శ్రీనివాస్ రావు,మెప్మా పీ.డీ రాజేందర్,ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు - వనమా రాఘవేందర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ పాల్వంచ సెప్టెంబర్ 1( నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ యానంబైల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జేపీఎస్ఎస్ స్కూల్ సీనియర్ అసిస్టెంట్ మధువాణి–మోహన్ రావు దంపతులను సన్మానిస్తున్న బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్.ఆదివారం పాల్వంచ పట్టణంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో సీనియర్ స్కూల్ అసిస్టెంట్ మధువాణి పదవీ విరమణ సన్మాన సభకు వనమా రాఘవేంద్రరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో భాగంగా పాల్వంచ మండలం యానంబైల్ గ్రామంలో జడ్పీఎస్ఎస్ లో సీనియర్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన మధువాణి ని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవీ విరమణ



అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేఖ్య దంపతులు,బిఆర్ ఎస్ వి జూపెల్లి దుర్గాప్రసాద్, యాదగిరి,మధువాణి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# డబుల్ గృహాలలో పడకేసిన పారిశుద్ధ్యం

**- రక్షణ లేని మంచినీటి పథకం.....!**
**- సెప్టిక్ ట్యాంకులు నిండి నీళ్లు బైటకి వచ్చి దుర్వసన ఆ నీటిలోనే త్రాగు నీటి పంపులు**

భద్రాచలం సెప్టెంబర్ 1(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పట్టణంలోని ఏ ఏం సి కాలనీ వద్ద ఇటీవల ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసరాలలో పారిశుధ్యం పడకేయడంతో ఎక్కడపడితే అక్కడ మురుగునీరు చేరి దోమలు శైర్విహారం చేయడంతో విష జ్వారాలు ప్రబలుతున్నాయి.ఒక పక్క పారిశుధ్య సమస్యలతో అవస్థలు పడుతుంటే మరోపక్క ఇటీవలే ప్రారంభించిన మిషన్ భగీరథ మంచినీ ట్యాంకు రక్షణ లేకుండా భుమట్టానికే ఉండడంతో ట్యాంక్ పైన ఉన్న నీరు ట్యాంకులో చేరడంతో పాటు మందుబాబులకు సిట్టింగ్ అడ్డాగా మారడంతో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసం మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభిస్తే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మాత్రం దానికి పూర్తి విభిన్నంగా అపరిశుభ్రత నీళ్లను తాగాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఓ పక్క పూర్తి స్థాయిలో రోడ్లు డ్రైనేజీ లేక చెత్తాచెదారం బురదతో నిండిపోతుంటే మరోపక్క తాగే నీళ్లు కూడా కలుషితం అవుతుండడంతో ఈ ఇళ్లలో ఎలా జీవించాలని లబ్దారులు తమ గోడును వెలబోసుకుంటున్నారు. డబుల్ ఇళ్ల నిర్మాణంలో సరైన యుహాన్ని పాటించని ఫలితంగా ప్రారంభించిన మూడు నెలల్లోనే సెప్టిక్ ట్యాంకులు నిండిపోవడంతో



బయటికివచ్చిన మురుగు నీటిలో త్రాగు నీటి పంపులు ఉండటం తో కొత్త సమస్యలు తలెత్తే పరిస్థితి కనపడుతున్నాయి. అనేక రకాల సమస్యల నిలయంగా డబుల్ బెదురూమ్ లు తయారయ్యాయని స్పష్టంగా కనిపిస్తుంది. ఇకనైనా పంచాయతీ అధికారులతో పాటు మిషన్ భగీరథ అధికారులు స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఆవాసాలలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని లబ్ధిదారులు కోరుతున్నారు లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తుంది

# బాధిత రైతులను ఆదుకోవాలి

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి**

బోనకల్: సెప్టెంబర్ 1 నిజం చెపుతాం భారీవర్షాలకు పంటలు దెబ్బ తిన్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బాధిత రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహా రావు డిమాండ్ చేశారు. బ్రాహ్మణ పల్లిలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను సిపిఐ మండల కార్యదర్శి తో కలిసి సోమవారం పశీలించారు. ఈ



సందర్భంగా పారుపల్లి నరసింహా రావు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పంట పొలాలను వరదలు ముంచెత్తాయని, పంటలు నీట మునగడంతో పాటు ఇసుక మేటలు వేశాయన్నారు. పంట పొలాలను పరిశీలిస్తే తిరిగి సేద్యంకు పనికి రాకుండా అయ్యాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టాలను అంచన వేసి, బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఎకరానికి రూ.30 వేలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గుడిద కృష్ణ, ఏలూరి రమేష్, గుడిద నాగేశ్వరావు, వంగాల నరసింహ, వంగాల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కలెక్టరేట్ దగ్గర డ్వాక్రా మహిళల నిరసన దీక్ష

**- నిధులు దుర్వినియోగంపై మహిళా సంఘాలు దీక్ష**
**- కళ్లకు నల్ల రిబ్బెనలు కట్టుకొని నిరసన**

బోనకల్ సెప్టెంబర్ 1 నిజం చెపుతాం బోనకల్ మండలం గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు సంఘంలోని నిధులు దుర్వినియోగం అయినాయని ఆరోపిస్తూ కళ్ళకు నల్ల గంతలు కట్టుకొని నిరసన దీక్ష ఖమ్మం కలెక్టర్ దగ్గర చేపట్టినారు. గత నెల రోజుల క్రితం గ్రూపులలో నిధులు దుర్వినియోగం గుర్తించిన మహిళలు ఏపీఎం సంప్రదించగా అప్పుడు ఉన్న ఏపిఎం కట్టా సురేంద్రబాబు నిధుల దుర్వినియోగాన్ని గుర్తించినారు. ఆయన బదిలీ పై వెళ్ళినారు. కొత్తగా వచ్చిన ఏపిఎం కొట్టే వెంకటేశ్వరరావు దగ్గరికి వెళ్లి ఎన్నిసార్లు విన్నవించినా గాని సమస్యను పట్టించుకోకపోగా పై అధికారులకు తప్పుడు సమాచారం అందించారు. ఇప్పుడు ఉన్న ఏపిఎం గతంలో చాలా కాలం ఈ మండలంలో పనిచేయడంతో ఏపిఎం పాత్ర పై మహిళలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ



విషయంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షను చేసి కలెక్టర్ కి మెమొరండం సమర్పించడం అయినది. ఈ విషయంలో న్యాయం జరిగిన పక్షంలో అవసరమైతే న్యాయపోరాటానికి కూడా సిద్ధమని మహిళలు తెలియజేసినారు.ఈ నిరసన కార్యక్రమంలో డ్వాక్ర సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలోని ఎస్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులు





**- అందజేసిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ సెప్టెంబర్ 1( నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోమవారం న కొత్తగూడెం ఏరియాలోని ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు 01 సెప్టెంబర్ నాటికి అర్హత కలిగిన వారికి కేడర్ స్కీమ్/ టైం బౌండ్ ప్రమోషన్ ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా మొత్తం 35 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారు వారిని జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి/ సెప్టెంబర్ నెలలో కేడర్ స్కీం ప్రమోషన్లు అందజేస్తామని అందులో భాగంగా అర్హత కలిగిన ఉద్యోగులకు ఉత్తర్వులు అందిస్తున్నమని, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధుల యందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని, వారికి కేటాయించిన విధులను రక్షణతో చేసి కంపెనీ పురోభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఉత్తర్వులు అందుకునే ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, డివైపిఎం జి. హరీష్ ఇతర విభాగాల అధిపతులు, ఆఫీస్ సిబ్బంది, ఉత్తర్వులు తీసుకొనుటకు వచ్చిన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

# పోలీస్ బందోబస్తు మధ్య.. గణనాధుని నిమజ్జనం


చర్ల సెప్టెంబర్ 1( నిజం చెపుతాం) గణపతి నవరాత్రులను పురస్కరించుకొని మండలంలోని వివిధ మండపాలలో ఐదు రోజులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 5వ రోజు గణనాథుని నిమజ్జనం కార్యక్రమాలు చేపట్టారు. శోభాయాత్ర సందర్భంగా అన్నదానాన్ని నిర్వహించారు. స్వామివారిని భాజా భజంత్రీల. నృత్యాల నడుమ ఊరేగింపు కార్యక్రమాలు చేపట్టారు. సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన గణనాథుని బందోబస్తు నడుమ మేళ తాళాలు, నృత్యాల నడుమ తాలి పేరు నది వద్దకు శోభాయాత్రగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. ఈ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తేగడ పంచాయతీ కార్యదర్శి




హర్షిణి నేతృత్వంలో అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

# చేపల వేటకు వెళ్లి..యువకుడు మృతి..

చర్ల సెప్టెంబర్ 1(నిజం చెపుతాం) చేపల వేటకు వెళ్లి అదుపుతప్పి ఊటతొర్రె లో పడి యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పర్ణశాల సమీప రాళ్ల గూడెం గ్రామానికి చెందిన బండి భాను ప్రకాష్(34) సోమవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన విర వివరాల ప్రకారం సోమవారం ఉదయం కొందరు యువకులు చేపల వేటకు వెళ్లారు. దాసరి సూర్యరావు బండి భాను ప్రకాష్ ఊట ఒర్రె దాటుతున్న క్రమం లో సుమారు 20 అడుగులలోతులో పడిపోయాడు దాసరి సూర్యారావు వెనుతిరిగి సూచేలోపు. భాను ప్రకాష్ నీటిలో పడి మునిగి పోతుండగా భయపడి చేపల వేటకు వెళ్లిన మరికొందరి వద్దకు పరిగెత్తుకుంటూ వెళ్ళాడు. సమాచారాన్ని తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఈతగాళ్లు వెతుకులాట ప్రారంభించి మృతదేహాన్ని వెలికి తీశారు. స్థానిక పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వడంతో. తాసిల్దార్ ఎం శ్రీనివాస్. సీఐ రాజు వర్మ ఎస్సై కేశవ్. ఘటనా స్థలానికి చేరుకొని. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. భాను ప్రకాష్ మృతితో గ్రామంలో





విషాద ఛాయలు అలుము కొన్నాయి. మృతుడికి భార్య బండి మార్త మార్తమ్మ. ఉన్నారు. భర్త మృతదేహం వద్ద మార్తమ్మ బోరుణ విలపించడం చూసి బంధువులు కంటతడి పెట్టుకున్నారు. మృతదేహాన్ని చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి డాక్టర్ సాయి వర్ధన్ పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు

# విఘ్నేశ్వరుడికి పూజలు...



గండిపేట్, సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం): వాడవాడలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలలో ఘనంగా భక్తులు పూజలు నిర్వహించారు. లంగర్ హౌస్ లో గొల్లబస్తీ ప్రాంతంలో హనుమాన్ దేవాలయం ముందు ఏర్పాటు చేసిన గణేష్ ముండపంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగేందర్ ప్రకాష్ రెడ్డి, కుమార్ లతో పాటు విద్యార్థులు పాల్గొని పూజలు నిర్వహించారు. లంగర్ హౌస్ జన్మభూమి నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ మండపంలో గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు జగదీష్ యాదవ్, వసంత రెడ్డి, అరవింద్ ల తో పాటు స్థానిక నాయకులు కోయల్కర్ శ్రీనివాస్ ఘనంగా పూజలు నిర్వహించారు. కేసారి కొండల్ రెడ్డి, కేసరి కార్తీక్ రెడ్డి, నితిన్ కుమార్, శ్రీనాథ్ గౌడ్ తదితరులు గణనాధునికి పూజలు నిర్వహించారు.



# నేడు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత



మాడ్గుల, సెప్టెంబర్ 01(నిజం చెపుతాం):మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు 115 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యులు సూదిని రామిరెడ్డి విజ్ఞప్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పత్రాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యులు సూదిని రామిరెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఉదయం 11 గంటలకు రైతు వేదికలో అందించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి తెలిపారు.

# ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే గొప్ప వేదికలు గణేష్ మండపాలు

**-అన్ని దానాల కంటే అన్నదానం మిన్న**

కోదాడ , సెప్టెంబర్ 1 ( నిజం చెపుతాం)కోదాడలో అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ధనలక్ష్మినగర్ 14 వ వార్డు లో శ్రీ రామ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు పట్టణంలోని స్థానిక ధనలక్ష్మినగర్ ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద కోదాడ మున్సిపాలిటీ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ కమదన చందర్రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవరపల్లి మల్లీశ్వరి మహిళా భక్తులతో కలిసి పాల్గొని దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి పండగలు నిర్వహించుకోవడం వలన మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం లో కీలక పాత్ర పోషిస్తాయని ముఖ్యంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరినీ ఒకచోట చేర్చి మన దేశ ఐక్యతను చాటిచెప్తాయని అదేవిధంగా గణేష్ మండపాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యము, సమైక్యతను పెంచే



వేదికలు అని మరియు వినాయక మండపాల వద్ద అన్నదానం చేయడం పుణ్య కార్యమని ఇలాంటి అన్నదాన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నదాన వితరణ స్వీకరించి భగవంతుని ప్రేమకు, కృపకు ప్రార్థులు కావాలని తెలిపారు అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున దాతలు ముందుకు వచ్చి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహిళా భక్తులు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శివ సైనిక్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

కోదాడ, సెప్టెంబర్ 01( నిజం చెపుతాం) కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కోమరబండ వడ్డెర గూడెం లో గణేష్ నవరాత్రులలో భాగంగా ఆరవ రోజు అయిన సోమవారం పట్టణ బిజెపి,శివ సైనిక్ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో ఆడవాళ్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి బహుమతి బత్తిని పూర్ణ, రెండవ బహుమతి జల్లా జనార్దన్, మూడవ బహుమతి సతీష్ రాజ్ పురోహిత్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జల్లా జనార్ధన్ , పైడిమర్రి సతీష్, గన్నా కోటేశ్వరరావు, సాయికుమార్, గోపి, వాసు, సుల్తాన్, అఖిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబరు ఒకటి పెన్షన్ విద్రోహక దినం

**- ఇందిరా పార్క్ లో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న.**

**- నేరేడుచర్ల మండల పి ఆర్ టి సంఘం నాయకులు.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 1 /నిజం చెపుతాం న్యూస్:పి ఆర్ టి యు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహక దినం చలో హైదరాబాద్ ఇందిరా పార్కులో జరిగిన మహా ధర్నాకు సిపిఎస్ రద్దుకు జరిగిన మహాధర్నా కార్యక్రమానికి హాజరైన నేరేడుచర్ల పిఆర్టియు మండల అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు పి ఆర్ టి యు సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న జిల్లా కార్యదర్శి కీసర ప్రసాద్ జూకూరు శ్రీనివాస్ రౌతు సత్యనారాయ మండల



అసోసియేట్ అధ్యక్షుడు మూలగుండ్ల వెంకటరెడ్డి పి ఆర్ టి యు సిపిఎస్ ఉపాధ్యాయులు నాయిని శ్రీనివాస్ బి నాగరాజ్ ఎన్ విజయకుమార్ వి నాగ శంకర్ సైదిరెడ్డ బి బి కోజి బి వెంకటేశ్వర్లు బి శ్రీనివాస జానకి రాములు నర్సిరెడ్డి మొదలగు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పెయింటింగ్ వర్కర్స్ కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

హుజూర్ నగర్ సెప్టెంబర్ 1 నిజం చెపుతాం న్యూస్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ విజ్ఞప్తి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కడు పేదరికంలో జీవిస్తున్న పెయింటింగ్ వర్కర్స్ కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఏఐటియుసి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు హుజూర్నగర్ లోని ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన పెయింటింగ్ వర్కర్స్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూనుకొని రాష్ట్రవ్యాప్తంగా అనేక వేల ఇళ్ల నిర్మించడం పట్ల ఏఐటియుసి హర్ష%శీ% వ్యక్తం చేస్తున్నదని,,, అయితే రాజకీయాలకు అతీతంగా అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని దశాబ్దాల తరబడి హుజూర్నగర్ పట్టణంలో కిరాయిలకు ఉంటూ జీవిస్తానికి రెక్కల తప్ప




మరి ఏ ఇతర ఆధారాలు లేని కార్మిక వర్గాన్ని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఆయన సూచించారు.. ప్రజా ప్రభుత్వంగా పిలవబడుతున్న నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలనపట్ల ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నదని ఇటీవల కాలంలో సన్నబియ్యం పంపిణీ గృహాలకు ఉచిత విద్యుత్తు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం లాంటి అనేకకార్యక్రమాలలో ప్రజల నుంచి సానుకూల అభిప్రాయం వస్తున్నదని గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మిస్తామని దళితులకు మూడేళ్ల భూమి ఇస్తామని అబద్ధాల మాటలతో పది సంవత్సరాలు కాలం బుచ్చినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకుఇళ్ల నిర్మాణం పూనుకోవడం ఎంతో హర్షించదగ్గ పరిణామం అని అయితే రాజకీయ జోక్యం లేకుండా అర్హులకే ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# దేశ ప్రధానమంత్రి మాతృమూర్తిని అవమానించిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్**

హుజూర్ నగర్ సెప్టెంబర్ 1 నిజం చెపుతాం న్యూస్భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ మోడీ తల్లి పట్ల చేసినటువంటి అవమానకరమైన వ్యాఖ్యలను ఖండిస్తూ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుటుంబాన్ని, వారి మాతృ మూర్తిని అవమానించే విధంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మరియు రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడం చాలా సిగ్గు చేటు అని ఇది భారతీయ సంస్కృతికి =విరుద్ధమని అన్నారు. దేశ ప్రజల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించే విదానాన్ని రాహుల్ గాంధీ ఇకనైనా మార్చుకోవాలని అదేవిదంగా మహిళలను ముఖ్యంగా దేశ ప్రధాని గారి కుటుంబాన్ని కించపరిచే విధంగా మాటలు మాట్లాడినటువంటి కాంగ్రెస్ నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని దీనికి కారణమైనటువంటి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించి వెంటనే దేశంలోని



మహిళమణులందరికీ మరియు మోడీ గారి అమ్మగారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేనుమకొండ రామరాజు, ఇంటి రవి, మేళ్ళచెరువు లక్ష్మణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి పట్టణ ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, కంటు నాగరాజు, బల్వంత్ సింగ్ మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆర్కే కాంప్లెక్స్ వారి- మహా అన్నదాన కార్యక్రమం





**- ఆర్కే కాంప్లెక్స్ వరిసిద్ధి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల సెప్టెంబర్ 1 నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో గల ఆర్కే కాంప్లెక్స్ వద్ద వరసిద్ధి గణపతి ఉత్సవ కమిటీఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వరసిద్ధి గణపతి విగ్రహం రాచకొండ దినేష్ సింధు దంపతులు ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బైరెడ్డి జితేందర్ రెడ్డి నాగలక్ష్మి దంపతుల సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ పట్వారి కాంప్లెక్స్ నందు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సై రవీందర్ నాయక్, కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి,నాగండ్ల వెంకటేశ్వరరావు,, కట్ట రామారావు" బైరెడ్డి జితేందర్ రెడ్డి" బచ్చలకూరి ప్రకాష్ చ%శీ%దమల్ల జయ బాబు, నాగండ్ల శ్రీధర్, వెంకటరెడ్డి, సోమిరెడ్డి, ఐత సుమంత్, కట్ట రామారావు, అరి బండి సురేష్ బాబు, అల్లు శేఖర్రావు, పచ్చ వెంగళరావు గుర్రం వెంకటరత్నం, కొణతం నాగిరెడ్డి, తాళ్ల సురేష్ రెడ్డి, చింతమల్ల సైదులు, తాళ్ల సురేష్ రెడ్డి, రమావత్ పాండు నాయక్, ఇనపాల పిచ్చిరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, గెల్లి శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, గోల్లా శ్రీనివాస్, పగిడి మర్రి వాసు, చామకూరివీరయ్య మోహన రెడ్డి, అనిల్, కందిబండ రవి, గజ్జల కోటేశ్వరరావు,నటరాజ్, పాలకృష్ణ, పోతుగంటి సత్యనారాయణ వరి సిద్ధి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధన సమితి చేసిన పోరాటలతోనే రిజర్వేషన్లు సాదించుకున్నాం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 1 నిజం చెపుతాం న్యూస్ బీసీ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హక్కుల సాధన సమితి చేసిన పోరాటాల ఫలితమమే నేడు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. సోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని బీసీ భవన్ లో బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ.... స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించిన దాని వెనక తమ సంఘం యొక్క నిరంతర పోరాటం ఉన్నదని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్రస్థాయి నాయకులు కార్యకర్తలు విశ్రమించకుండా పట్టు వదలకుండా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో 600 మండలాల్లో తమ సంఘం కార్యకర్తలు చేసిన ధర్నాలు రాస్త రోకోలు నిరసన ప్రదర్శనలు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు ప్రజాస్వామ్య పద్ధతుల్లో చేసిన అసమాన పోరాటాల ఫలితంగానే బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు సంక్రమించాయని, అనేకమంది బీసీ ఉద్యమాన్నిబీసీ కులాలను అడ్డం పెట్టుకొని తరచూ పార్టీలు మారుతూ అనేకమైన ఉన్నత పదవులు పొందుతూ కోట్లాది రూపాయల అక్రమ సంపాదన అనుభవిస్తూ బీసీలకు ద్రోహం చేసే పార్టీలలో చేరి బూటకం సత్యాగ్రహ దీక్షలు చేసినవారికి ఇది చెంపపెట్టు లాంటిదని ఆయన అన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కనీసం బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని తీర్మానం చేస్తానికి కూడా భయపడి, దాక్కున్నవారు బీసీల గురించి మొసలి కన్నీరు కార్చారని....కారుస్తున్నారని ఏది ఏమైనప్పటికి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఆయన ప్రకటించారు సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు అశోక్, పసుపులేటి సోమయ్య, శ్రీనివాస్ జక్కుల రమణ ప్రసాద్ ఉన్నారు



# ..కాలేశ్వరం ప్రాజెక్టుపై పై దృశ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.

**..నిరసనగా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు రాస్తారోకో .**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 1 /నిజం చెపుతాం న్యూస్:మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆదేశానుసారము నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాలతో మండల కేంద్రంలో నేరేడుచర్ల మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి రాస్తారోకో కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తూరు సైదులు నాగండ్ల శ్రీధర్ ఇంజమూరి రాములు ఇనుపాల పిచ్చి రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య పిచ్చిరెడ్డి హుస్సేన్ రాపోలు నవీన్,అనంతల శ్రీను, గుర్రంమార్కండేయ, పల్లెపంగు నాగరాజు రామస్వామి సుదర్శన్ గురువయ్య పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు

నాగారం సెప్టెంబర్ 01. నిజం చెపుతాం నాగారం మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత కలుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈరేటి స్వప్న, అంజయ్య, ఆకుల నాగయ్య, ధనమ్మ, బుర్ర సోములు, లలిత, శోభన్ బాబు, బుర్ర వెంకటేష్, వెంకన్న, రవి, సోమన్న, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు



# గణపయ్య లడ్డు దక్కించుకున్న శ్రీనివాస్ గౌడ్ (చంటి)

జడ్చర్ల ఆగస్టు 1 (నిజం చెపుతాం )సోమవారం నాడు గణేష్ లడ్డూ వేలంలో శ్రీనివాస్ గౌడ్ (చంటి ) రెండు లక్షల 17 వేల రూపాయలుకు దక్కించుకున్నాడు సాయి నగర్ కాలనీలో శ్రీనివాస్ గౌడ్ చంటిని సాయి నగర్ కాలనీవాసులు శాలువాతో ఘనంగా సత్కరించారు అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాలాది రమేష్ గుప్త ' నరేష్ గుప్త 'గోటూరు సంతోష్ కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డి సతీష్ టీచర్ రాఘవేందర్ రెడ్డి లింగారెడ్డి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




# .కోదండ రామాలయంలో -వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి హెూమం...

**- గణపతి మంత్రోచ్ఛారణతో మార్మోగిన ఆలయం.**



నేరేడుచర్ల సెప్టెంబర్ 1 /నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం గణపతి నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి హెూమాన్ని వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో హెూమానికి కావలసిన పూజా సామాగ్రిని భక్తులతో ప్రదక్షిణలు చేయించి అనంతరం ఆలయ ఆవరణలోని కళ్యాణ మండపంలో మంత్రోచ్ఛారణ చేస్తూ వెయ్యి సార్లు గణపతి స్తోత్రాలను పఠించి పూజా సామాగ్రిని ఆహుతికి సమర్పించారు, నీరాజనం మంత్రపుష్పము పూర్ణాహుతి చేశారు, ఆలయ ప్రాంగణం మొత్తం గణపతి, శ్రీరామ నినాదాలతో మార్మోగింది, మొదట నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, శ్రీ వినాయక స్వామికి పంచామృతాభిషేకం చేశారు, స్థానిక ఎస్ ఆర్ కె అపార్ట్ మెంట్ లో కూడా లక్ష్మీ గణపతి హెూమాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, ఈ కార్యక్రమాలలో శ్రీ కోదండ రామాలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ రవీందర్, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, పులిజాల వెంకటరమణరావు, ఉప్పల కృపాకర్, యడవల్లి వెంకటరెడ్డి, మా శెట్టి సైదయ్య, జగిని సురేష్, నిమ్మగడ్డ సుబ్బారావు, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, జెట్టి వెంకన్న, వెంకట్ రెడ్డి,కొణతం లచ్చిరెడ్డి,తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ నర్సిరెడ్డి, స్వామి, మా శెట్టి సైదయ్య, జగదీ సురేష్, కొణతం కృష్ణారెడ్డి, కొణతం సీతారాంరెడ్డి, రత్నం, కట్టా జాజిరెడ్డి, రంగారెడ్డి, వెంకటరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భువనగిరి అంజయ్య, చిత్తనూరి రామకృష్ణ, కొణతం విజయలక్ష్మి, రంగనాయకమ్మ, పొనుగోటి శోభ, తడకమల్ల అరుణ, నిమ్మగడ్డ అన్నపూర్ణ, పచవపద్మ, రత్తమ్మ, స్వాతి, సునీత, పూలమ్మ, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాను అందించాలి

**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్-**

**- ఆర్డీవోకు వివిధ పంత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు-**



కోదాడ, సెప్టెంబర్ 01( నిజం చెపుతాం) గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా యూరియా కోసం రైతులు రోజుల తరబడి ఇబ్బంది పడుతున్నారు కావున రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాను అందించాలని బోల్లు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ అన్నారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన వినతి పత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రోజుల తరబడి రైతులు పిఏసియస్ కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూ లైనులో ఉంటున్నారు. అయినా ఒక్కో రైతుకు ఒక్క బస్తా యూరియా కూడా అందటం లేదు అని అన్నారు. ఖరీఫ్ లో ఎన్ని లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరము ఉందో దానికి రాష్ట్ర ప్రభుత్వము ప్రతిపాదనల్,పంపించినా సరిపడిన యూరియాని సరఫరా చేయటంలో కేంద్రప్రభుత్వము పక్షపాత ధోరణి అవలంభించడం వలన రైతులు సకాలంలో పంటలకు యూరియా చల్లలేక పోతున్నారని అన్నారు. ఇలా జరిగితే రైతుల పంట దిగుబడి తగ్గి రైతులు ఆర్థికంగాగత నష్టపోతారని అన్నారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారము క్రింద ఎకరానికి వరికి రూ. 20,000/-లు చొప్పున ఇవ్వాలి. వేసంగిలో ప్రభుత్వము కొనుగోలు చేసిన సన్నరకము వరి ధాన్యానికి ప్రభుత్వము ప్రకటించిన పంటకు క్వింటాకు రూ. 500/- చొప్పున బోనస్సు వెంటనే చెల్లించాలి. రెండు లక్షల పైన ఉన్న వ్యవసాయ పంట రుణాలను రద్దుచేసి తిరిగి పంట రుణాలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రప్రభుత్వము చొరవ తీసుకొని తక్షణం యూరియా సరఫరా చేయాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘము డిమాండ్ చేయుచున్నది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య,సిపిఐ తమ్మర గ్రామ శాఖ అధ్యక్షులు మాతంగి ప్రసాద్, కనగాల కొండయ్య, నాగేశ్వరరావు, బి.గోపాల్, ఎం రాజు, పుల్లయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో 42శాతం బీసీ బిల్లు ఆమోదం చరితాత్మకం




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 01(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,టిపిసిసి కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఈవి శ్రీనివాస్,పోత్నక్ ప్రమోద్ కుమార్,మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అసెంబ్లీలో 42శాతం బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మకమైనది. బిసి రిజర్వేషన్లపై టిఆర్ఎస్ బిజెపి పార్టీలు గల్లీలో జై....ఢిల్లీలో నై....బీసీ బిల్లుతో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచింది, డిక్లరేషన్ ఒకటే కాదు, డెడికేషన్ ఉండాలి, కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లు కల్పించడం విప్లవాత్మకమైన ముందడుగు తెలంగాణలోనే మొదటిసారిగా కుల గణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచింది,రాజ్యాంగబద్ధతకు కల్పించేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది. కెసిఆర్ బీసీల వ్యతిరేకి,బిజెపి పార్టీ ముస్లింల పేరుతో సాకుతో బీసీ బిల్లుబిల్లు వ్యతిరేకిస్తుంది. 42 శాతం బీసీ బిల్లు ఆమోదంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ లంతా సంబరాలు జరుపుకుంటున్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్లపై చేసిన పోరాటం అమోఘం,రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీల హామీని నిలబెట్టుకున్నారు. కెసిఆర్ స్థానిక సంస్థల్లో బీసీలకు మరణ శాసనం రాశారు.కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సూత్రాలకు కట్టుబడి ఉంది. బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ బిల్ ఆమోదానికి కృషి అభినందనీయం,బిల్ ఆమోదంతో జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్దా కాంగ్రెస్ పార్టీ బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,రాష్ట్ర సేవా దళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్,మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, జిల్లా అధ్యక్షులు సామల రవీందర్,సేవాదళ్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్,మాజీ కౌన్సిలర్ సల్లావుద్దీన్,మార్కెట్ డైరెక్టర్ చిన్నం శ్రీనివాస్,సేవాదళ్ అధ్యక్షులు కూరి ప్రకాష్,మాజీ ఎంపిటిసి మోహన్ బాబు ఎలగండ్ల సుధాకర్ గుమ్మడిరమేష్,సిరికొండశివకుమార్,జిల్లా కార్యదర్శి నుంచు నాగయ్య మైనార్టీ సెల్ నాయకులు ఎండి.తయర్ బట్టు సందీప్,ఆదర్శ సంఘం అధ్యక్షులు ములుగు లక్ష్మయ్య,కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్,ధర్మశాల చైర్మన్ మంచు కంటి కృష్ణమూర్తి, నల్ల మాస రవి,బ్లాక్ అధ్యక్షులు బత్తిని జితేందర్,జిల్లా కార్యదర్శి సోమ రవీందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఏడుమాకుల మహేష్,తొక్కపురం ఎన్ఎస్ఐ నాయకులు చందు,సర్పంచులు మాజీ చైర్మన్లు కార్యకర్తలను నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

**- భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 01(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ కి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మీద బిజెపి,ఆర్.ఎస్.ఎస్ మీద సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారాలు చేస్తున్నటువంటి ప్రభుత్వ ఉపాధ్యాయుని పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి మాట్లాడుతూ...యాదాద్రి భువనగిరి జిల్లాలో రామన్న పేట సంబంధించినటువంటి ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్.అనిల్ కుమార్ రాజకీయ పార్టీతో కలిసి కార్యక్రమాలు చేస్తూ మన దేశ ప్రధాని అయిన నరేంద్ర మోడీ మీద స్వచ్ఛంద సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ ను కించపరుస్తూ తన సామాజిక మధ్యమంలో భారత ప్రధాని వ్యతిరేకంగా పోస్టు చేస్తూ పెడుతూ...ఉన్న అట్లాంటి వ్యక్తి నేడు ఉత్తమ ఉపాధ్యాయునిగా దరఖాస్తు చేసుకోవడం సిగ్గు చేయడానికి భావించి ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని బీజేవైఎం నుంచి సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ డే సందర్భంగా ఫిర్యాదు చేయడం జరిగింది,స్పందించిన భాస్కర్ రావు వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారుస్వామి జిల్లా నాయకులు మేకల పాండు కత్తుల శంకర్ బాటు క్రాంతి ప్రవీణ్ మంగు నర్సింగ్,కనుకుంట్ల రమేష్ రావు,రావుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య లడ్డు దక్కించుకున్న బురుజుల అశోక్

జడ్చర్ల ఆగస్టు 1 (నిజం చెపుతాం )సోమవారం నాడు గణేష్ లడ్డూ వేలంలో బురుజుల అశోక్ కుమార్ 80 వేలకు దక్కించుకున్నాడు సాయి నగర్ కాలనీలో అశోక్ కుమారుని సాయి నగర్ కాలనీవాసులు శాలువాతో ఘనంగా సత్కరించారు అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాజు గౌడ్ కృష్ణమూర్తి రాకేష్ గౌడ్ శివరాం జి పాండు నాయక్ సాయి ప్రియ అఖిల లావణ్య అనురాధ వసుంధర శ్వేత సంధ్య శ్రియస్నీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




# శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక:

తంగళ్లపల్లి, సెప్టెంబర్ 1, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం జరిగింది. అధ్యక్షుడిగా బొలవేని ఎల్లం యాదవ్, ఉపాధ్యక్షునిగా బోడపట్ల బాబు, ప్రధాన కార్యదర్శిగా జక్కుల రాజు, కోశాధికారిగా జక్కుల తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా వర్కల ఆంజనేయులు, బొలవేని కళ్యాణ్, బోడపట్ల సాయి కుమార్, వర్కల దేవరాజు, ముచ్చర్ల పోచయ్య ను సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. యాదవులు రాజకీయంగా అభివృద్ధి చెందాలని సంఘ సభ్యులు ఆకాంక్షించారు.



# ములుగు జిల్లాలో భారీ వర్షాలు,ఏటూరు నాగారం మండలంలో కుండపోత

ఏటూరు నాగారం సెప్టెంబర్ 1(నిజం న్యూస్)
ఏటూరునాగారం మండలం వ్యాప్తంగా సోమవారం తెల్లవారుజాము నుంచి వర్షం కురుస్తోంది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఇప్పటికే వాగులు, వంకలు నిండుకుండలా మారి ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి.
మరో 2 రోజులు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు సైతం అప్రమత్తమయ్యారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివాసం ఉండొద్దని వాగులు, వంకలు దాటే ప్రయత్నాలు చేయొద్దని సూచించారు.
జిల్లాలో సోమవారం విస్తారంగా వర్షపాతం నమోదైంది. మాన్యువల్ రైన్గేజ్ ఆధారంగా జిల్లా మొత్తం 437.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యిందని అధికారులు వెల్లడించారు. జిల్లా సగటు వర్షపాతం 48.5 మిల్లీమీటర్లుగా నమోదైంది. జిల్లాలో మండలాల వారీగా వర్షపాతం
వెంకటాపురం %-% 42.0 మి.మీ,
ములుగు - 22.6 మి.మీ, గోవిందరావుపేట - 42.4 మి.మీ, తాడ్వాయి - 42.0, ఏటూరు నాగారం - 114.8,
కన్నాయిగూడెం - 12.4,
వాజేడు - 34.2, వెంకటాపురం (భద్రాచలం వైపు) - 54.2,
మంగపేట - 72.6మి.మీ. గా నమోదైనట్టు అధికారులు వెల్లడించారు.
జిల్లాలో అత్యధిక వర్షపాతం ఏటూరునాగారం మండలంలో 114.8 మి.మీగా నమోదైంది. తర్వాత మంగపేట (72.6 మి.మీ), వెంకటాపురం (54.2 మి.మీ) స్థానాల్లో నిలిచాయి. వర్షం కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులు సూచించారు.

# అకాల వర్షానికి కూలిన ఇల్లు

ఇల్లంతకుంట సెప్టెంబర్ 1(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామంలో జుట్టు పోచయ్యకు చెందిన ఇంటి గోడ కూలింది. ఆ సమయంలో గోడ వద్ద ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రస్తుతం వర్షాలకు ఇంటి పైన కవర్ కప్పినప్పటికీ గోడలోకి వర్షం నీరు వెళ్ళటంతో పూర్తిగా నానిపోయి గోడ ఒక్క సారిగా పడిపోయినట్లు పోచయ్య తెలిపారు. దీనిపై స్థానిక పంచాయతీ కార్యదర్శి ని వివరణ కోరగా గతంలో ఒకసారి వర్షాలకు కూలితే దాన్ని బాగు చేపించుకున్నారని, గోడలు నాని ఉండడంతో రెండు రోజుల క్రితం మరోసారి గోడ కూలిందని, ఉన్నతాధికారులకు తెలిపి బాధిత కుటుంబాన్ని పునరావాస కేంద్రానికి తరలిస్తామని తెలిపారు.

# వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**- రావుల గిరిధర్ ఐపీఎస్**
**- ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 01 (నిజం చెపుతాం)శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" 1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, 01-09-2025 నుండి 30-09-2025 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై మహా ధర్నా

**- భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్**





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 01(నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద స్థానిక సమస్యలపై మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అమలు కానీ హామీలు ఇచ్చి యువకులను మహిళలను వృద్ధులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి ఓటు చోరీ చేశారని, కేంద్ర ప్రభుత్వం సబ్సెంట్గా రాష్ట్రానికి యూరియా అందించిన రాష్ట్ర ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ చేసి రైతులకు అందజేయకుండా దళారులకు అందజేస్తున్నారని తక్షణమే రైతులకు అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేశారు,జిల్లాలోని సమస్యలుఅన్ని మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు, ఇప్పటికి కూడా జిల్లా కేంద్రమైనటువంటి భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదు కనీసం కాంగ్రెస్ నాయకులు జ్ఞానోదయం తెచ్చుకుని వెంటనే భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు,కాళేశ్వరం ప్రాజెక్టు నుండి గొలుసుకట్టు విధానం ద్వారా ఆలేరుకు నీరు అందించాలని,బస్వాపురం ప్రాజెక్టు భూనిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం అందించాలని,యాదాద్రి భువనగిరి జిల్లాలోనిలో లెవెల్ బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జిలుగా నిర్మించాలని, మూసి ప్రక్షాళన చేపట్టాలని,పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు కాలువ పనులు వెంటనే పూర్తి చేసి జిల్లాని శష్యశామలం చేయాలని కోరారు.పెండింగ్ లో ఉన్న రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని,ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సదుపాయాలు కల్పించాలని,యాదాద్రి భువనగిరి జిల్లాలో స్థానికంగా ఉన్న కంపెనీలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,మదర్ డైరీలోని రైతు సమస్యలను వెంటనే పరిష్కరించి వారి బిల్లులు విడుదల చేయాలని,హైదరాబాదు నుండి వరంగల్ కు వెళ్లే ప్రతి బస్సు భువనగిరిలో మరియు ఆలేరులో తప్పనిసరిగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి అని, డిమాండ్ చేశారు.మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతూ...సమస్యలపై ప్రతి మండల కేంద్రంలో కార్యక్రమాలు చేసి కొన్ని సాధించుకున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి,వట్టిపలి శ్రీనాస్ గౌడ్,పొత్తంశెట్టి రవీందర్,సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వర రావు,వేముల అశోక్,పడమటి జగన్ మోహన్ రెడ్డి,తరుణ్ రెడ్డి, నర్లనర్సింగ్ రావు,యెన్నం శివకుమార్ రచ్చ శ్రీనివాస్ గూడూరు గోపాల్ రెడ్డి,సుర్వి శ్రీనివాస్,జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి,గూడూరు నారోత్తం రెడ్డి,పట్నం శ్రీను,వేముల నరేష్,కొప్పుల యాదిరెడ్డి,కాదురీ అచ్చయ్య,చందా వ ం ే ఎ ా ం ద ం గుప్తా,వైజయంతి,లక్ష్మీనారాయణ,మల్లారెడ్డి,కమిటీ కరి కృష్ణ,మెడికోటేష్,ఆకుతోట రామకృష్ణ,మంగు నర్సింహ్మా రావు,డి.ఎల్.ఎన్ గౌడ్,రాజేందర్ రెడ్డి, బుగ్గ దేవేందర్,పట్నం కపిల్,మాధురి చంద్ర,నరేష్ నాయక్,రత్నపురం బలరాం,సురేష్ రెడ్డి,కుమారస్వామి,మహేశ్వరి,సుదర్శన్,కాశినాథ్,శ్రీధర్ రెడ్డి,మేకల రమేష్,నంద గాంగేశ్,వినోద్, శ్రీనివాస్,రవీందర్,కుమార్ స్వామి,మణికంత,ఉదుత భాస్కర్,బట్టు క్రాంతి,వివిధ మండల లోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి






**- శ్రీమతి వి.రజని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్.**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 01 (నిజం చెపుతాం)విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు. సోమవారం వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండల కేంద్రంలోని నివేదిత డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి గారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన మేధోపరమైన ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని తెలియజేశారు. మాదకద్రవ్యాలను విక్రయించడం, కొనుగోలు చేయడం చట్ట వ్యతిరేకమని తెలియజేశారు. గూగుల్ లో నషా ముక్త్ భారత్ సైట్ ను విజిట్ చేసి డ్రగ్స్ తీసుకోము అని ప్రతిజ్ఞ చేయాలి అని సూచించారు. అదేవిధంగా కళాశాలలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ను ఏర్పాటు చేయాలని. కమిటీ సభ్యుల వివరాలను నోటీస్ బోర్డులో ఉంచాలని సూచించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో తమ పిల్లలు ర్యాగింగ్ కు పాల్పడారని అంగీకార పత్రం తీసుకోవాలని తెలియజేశారు. మోటార్ వెహికల్ యాక్ట్, పోక్సో యాక్ట్, బాల్యవివాహాల నిర్మూలన చట్టం మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయమూర్తి మోహన్ కుమార్, కళాశాల డైరెక్టర్ సూరిబాబు, కళాశాల ప్రధానోపాధ్యాయులు సహదేవుడు, జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ గౌడ్ మరియు విద్యార్థులు, పాల్గొన్నారు.

# మరిపెడ లో యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు కలెక్టర్ రావాలని డిమాండ్..

**- వాహనాలు రెండు కిలోమీటర్ల వరకు నిలిచిపోయాయి.**
**- ఫర్టిలైజర్ షాపుల్లో యూరియా ఒక్కో బస్తా కి 500 రూ**
**- మరిపెడ సీఐ రాజకుమార్, ఎస్సై సతీష్ లను చూసి -రైతులు జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ నినాదాలు**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 01 నిజం న్యూస్ పంటకు ఆసరా కావాల్సిన యూరియా బస్తాలు సరైన సమయానికి లభించకపోవడంతో అన్నదాతలు రోడ్డెక్కారు. పంటకు కావాల్సిన యూరియా సరైన సమయంలో అధికార యంత్రాంగం అందించకపోవడంతో పంట నష్టపోతామేమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరిపెడ మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో ప్రధాన జాతీయ రహదారిపై నాలుగు గంటలు వాహనాలు రెండు కిలోమీటర్ల వరకు నిలిచిపోయాయి. రైతుల సమస్యలను పట్టించుకునేందుకు స్వయంగా కలెక్టర్ రావాలని డిమాండ్ చేశారు.

### తెలంగాణ జై జై తెలంగాణ అంటూ రైతుల నినాదాలు...

రహదారిపై యూరియా కోసం ఆందోళన చేస్తున్న వారిని అదుపు చేసేందుకు రహదారిపైకి వచ్చిన మరిపెడ సీఐ రాజకుమార్, ఎస్సై సతీష్ లను చూసి రైతులు జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ నినాదాలు హోరెత్తించారు. యూరియాను సకాలంలో అందించి రైతుల సమస్యలను తీర్చాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పడికాపులు కాసిన యూరియా బస్తా దొరకడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ కార్డులు తీసుకొని లిస్టు తయారుచేసి ఇస్తామని అగ్రికల్చర్ అధికారులు చెప్పినప్పటికీ సకాలంలో అందించడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫర్టిలైజర్ షాపుల్లో యూరియా ఒక్కో బస్తా కి 500 రూపాయల వరకు తీసుకుంటాడంతో అంత ఖర్చు భరించలేక రైతులు ప్రభుత్వం అందించే యూరియా పైనే ఆశలు పెట్టుకుంటున్నారు.

### నానో యూరియా మాకొద్దు...

యూరియా కు ప్రత్యామ్నాయంగా తయారుచేసిన నానో యూరియా మాకొద్దంటూ రైతులు తెగేసి చెబుతున్నారు. ఇప్పటివరకు నానో యూరియా వాడలేదని దానివల్ల ఎలాంటి లాభం జరుగుతుందో తెలియదని అలాంటప్పుడు నానో యూరియా ఎలా వాడతామని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వమే సకాలంలో స్పందించి రైతుల కు కావలసిన యూరియా బస్తాలను అందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఫెర్టిలైజర్ షాపుల్లో యూరియాకు 500, నానో యూరియాకు 300 నుంచి 350 రూపాయలు తీసుకుంటున్నారని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే యూరియా బస్తాకు 280 అయితే బయట ఫర్టిలైజర్ షాపుల్లో కొనుక్కోవాలంటే 500 రూపాయలు వెచ్చించాల్సిన దుస్థితి ఉంటుందని చెబుతున్నారు.

### యూరియా కొరత లేదు..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రైతుల కు కావాల్సిన యూరియా ను ప్రభుత్వం సకాలంలోనే అందిస్తుంది. ఎక్కడా కూడా యూరియా కొరత లేదు. ఒక్కో రైతు ముందస్తుగా మేలుకొని తమ వ్యవసాయానికి సరిపడే దానికంటే ఎక్కువ



యూరియాను పిఎసిఎస్ ల ద్వారా తీసుకొని నిలువ చేసుకుంటున్నారు. కొంత ఆలస్యంగా పిఎసిఎస్ సెంటర్లకు వచ్చిన రైతులకు మాత్రమే యూరియా కొరత ఉంది. గత ఏడాదిలో ఇదే సమయానికి పంపిణీ చేసిన యూరియా కంటే ఈ ఏడాది ఎక్కువ యూరియాను రైతులకు అందించాం ప్రస్తుత సమయానికి వేయాల్సిన యూరియా బస్తాల కంటే అదనంగా నెల రోజుల తర్వాత వేయాల్సిన యూరియా బస్తాల కోసం కూడా రైతులు క్యూ లైన్ లో నిలబడి బస్తాల కోసం గాబరా పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు అందించాల్సిన యూరియా ను రైతులకు సజావుగానే అందిస్తుంది. మరిపెడ మండల కేంద్రానికి రావాల్సిన 2000 బస్తాలు వర్షం కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగడంతో సకాలంలో మండల కేంద్రానికి యూరియా చేరుకోవడం లేదు. సోమవారం సాయంత్రానికి 2000 యూరియా బస్తాలు అందుబాటులోకి రానున్నాయి. యూరియా వచ్చిన వెంటనే రైతుల కు పంపిణీ చేస్తాం అని అధికారులు హామీ ఇచ్చారు.

# సీఎంగా 30 ఏళ్లు.. చంద్రబాబుపై తనయుడు లోకేశ్ ప్రశంసల వర్షం

ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళు ్ల పూర్తయిన సందర్భంగా, ఆయన తనయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తన తండ్రిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఈ చారిత్రక మైలురాయిని పురస్కరించుకుని సోషల్ మీడియాలో ఒక ప్రత్యేక పోస్ట్ పెట్టిన ఆయన, చంద్రబాబు నాయకత్వ పటిమను, దార్శనికతను కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఆకాంక్షలకు కొత్త రూపాన్నిచ్చి, వాటిని వాస్తవ రూపంలోకి తీసుకురావడమే కాకుండా, పటిష్ఠమైన వ్యవస్థలను నిర్మించిన శకం ఇదని లోకేశ్ అభివర్ణించారు.పరిపాలనలో టెక్నాలజీని జోడించడం, పెట్టుబడులను ఆకర్షించి ఉ ద్యోగాలు కల్పించడం ద్వారా చంద్రబాబు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేశారని లోకేశ్ పేర్కొన్నారు. హైటెక్ సిటీ, జినోమ్ వ్యాలీ వంటి వాటితో రాష్ట్రాన్ని సాంకేతిక రంగంలో అగ్రగామిగా నిలబెట్టారని, భవిష్యత్ నగరాలకు ప్రతీకగా అమరావతిని నిర్మించాలనే సంకల్పాన్ని చాటారని గుర్తుచేశారు. జవాబుదారీతనంతో కూడిన వేగవంతమైన పాలన అందిస్తూ, పౌరులకు, సంస్థలకు సాధికారత కల్పించే వేదికలను నిర్మించారని వివరించారు. పేదరిక నిర్మూలన పథకాలు, రిజర్వేషన్ల అమలుతో సామాజిక న్యాయం అందించడంలో చంద్రబాబు ఎంతో కృషి చేశారని లోకేశ్ ప్రశంసించారు.రాయలసీమ సాగునీటి సమస్యపై చంద్రబాబు చూపిన చొరవను లోకేశ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను తరలించి కరవుపీడిత రాయలసీమను సస్యశ్యామలం చేశారని అన్నారు.

# ప్రజలు పైరవీలు లేకుండా పోలీసు సేవల్ని వినియోగించుకోవచ్చు







**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 01 (నిజం చెపుతాం)సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ.రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 06మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సైలకు మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.నేడు ప్రజావాణిలో మొత్తం 06 ఫిర్యాదులు

03, భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదుల 02,భార్యభర్తల ఫిర్యాదులు01, పరస్పర గొడవకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# అబ్బదపు ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దు

**- మండలంలో పెన్షన్లు తొలగించారనే ప్రచారం అవాస్తవం**
**- జీ.కే వీధి మండల టిడిపి నాయకులు.**



నిజం న్యూస్ అల్లూరి జిల్లా జీ.కే వీధి,సెప్టెంబర్ 1రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వృద్ధాప్య,వితంతు, వికలాంగులు పెన్షన్లను, పర్సంటేజ్ తక్కువ ఉన్న పెన్షన్ దారలను పింఛన్ తొలగించారని వైసిపి నాయకులు అబ్బదపు ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దని మండలంలో ఏ ఒక్కరిని పింఛను తొలగించలేదని, అర్హులందరికీ పింఛను పంపిణీ చేయడం జరిగిందని టిడిపి మండల,పంచాయతీ నాయకులు మాట్లాడుతూ మండలంలో అందరికీ పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మొట్టడం నూకరాజు,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు,టిడిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో బాధ్యతలు తీసుకున్న ఇమ్మానుయేల్ కు సాల్వతో సన్మానం

**- జీ కె వీధి వైఎస్ఆర్సిపి నాయకులు**




నిజం న్యూస్ అల్లూరి జిల్లా సెప్టెంబర్ 1 జీ కె వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తూ పదవి విరామం పొందిన వై ఉమామహేశ్వరరావు స్థానంలో ఆదివారం అర్ధరాత్రి జిల్లా పంచాయతీ కార్యాలయం విశాఖపట్నం వారి ఆదేశాలు మేరకు స్థానిక ఏవో ఇమ్మానుయేల్ ని అదనపు బాధ్యతలతో ఎంపీడీవో గా ఆదేశాలు ఇచ్చిన సందర్భంగా జీకే వీధి మండల సర్పంచులు ఫోరం అధ్యక్షులు దామనపల్లి సర్పంచ్ కె రామకృష్ణ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్. జీకే వీధి పంచాయతీ వై సర్పంచి రాంబాబు.వార్డ్ మెంబర్ ఆంజనేయులు వైఎస్ఆర్సిపి నాయకులు వెంకట్ సాల్వతో సన్మానం చేస్తూ స్వాగతం పలికారు. అనంతరం సర్పంచ్ కె రామకృష్ణ మాట్లాడుతూ ఎంపీడీవో గా జీకే విధి మండలలో అన్ని శాఖల అధికారులను సమన్వయం పరుస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు.

# కార్మిక శాఖ లో ఏం జరుగుతోంది..?

సోమాజిగూడ సెప్టెంబర్ 1(నిజం చెప్తాం): తెలంగాణ కార్మిక శాఖ%–%భవన మరియు ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు లో జరుగుతున్న అవినీతి, సర్వీస్ రూల్స్ ఉల్లంఘనపై వెంటనే చర్యలు తీసుకోవాలి. %చీఎ=జ% రాష్ట్ర %జుఇవఏెబఅజవ% కమిటీ మెంబెర్ బత్తుల రాజశేఖర్, ద్యాగటి హరీష్ లు డిమాండ్ చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ కార్మిక శాఖలో ముఖ్యంగా భవన మరియు ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు లో సూపరిండెంట్ రెహమాన్ గత 12 సంవత్సరాలకు పైగా అదే స్థానం లో కూర్చుని ఉన్నారు. ఈ పన్నెండేళ్లలో సి.ఈ.ఓలు మారారు, జాయింట్ కమిషనర్లు మారారు, డిప్యూటీ కమిషనర్లు మారారు, అసిస్టెంట్ కమిషనర్లు మారారు. కానీ ఈ ఒక్క అధికారి మాత్రం ఒకే కుర్చీని ఆక్రమించి, కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నాడని వందలాది ఆరోపణలు ఉన్నాయి. వందల సంఖ్యలో వచ్చిన ఫిర్యాదులను ఉన్నతాధికారుల దృష్టికి చేరకుండా అడ్డుకుని వారినే పక్కదోవ పట్టిస్తున్నాడు అనే ఆరోపణలు ఉన్నాయి. ఈయన ముందు ప్రజల ఫిర్యాదులు, కార్మికుల విన్నపాలు లోపలే మూతబడిపోతున్నాయి. ఈ అంశంపై హైకోర్టు, సుప్రీంకోర్టు, గవర్నర్ కార్యాలయం, విజిలెన్స్ విభాగం నుండి నోటీసులు వచ్చినా, లేబర్ కమిషనర్ గారు, %ూజుడఖీ% ప్రిన్సిపల్ సెక్రటరీ గారు ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇది అధికారులను, చట్టాన్ని సవాలు చేసినట్టే. ఒకే చోట 12 సంవత్సరాలు కూర్చోవడం అనేది సర్వీస్ రూల్స్ కు విరుద్ధం, పరిపాలనా నియమావళికి విరుద్ధం. ఇది అవినీతికి, లంచగొండితనానికి ప్రభుత్వం ఇచ్చిన అధికారిక లైసెన్స్ లాంటిదే. కార్మికుల కష్టం మీద కట్టబడిన నిధులను దోచుకోవడం అనేది కేవలం అవినీతి కాదు, అది కర్షకుల చెమటను తాగిన నేరం. మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం.కార్మికుల కోసం వసూలు చేసే కోటిశతకోటి రూపాయల నిధులు, నిజంగా వారికి చేరుతున్నాయా లేక మధ్యలో ఇలాంటి సూపరిండెంట్ల కబంధహస్తాలలో పడుతున్నాయా. న్యాయస్థానాల నుండి, రాజభవనం నుండి, విజిలెన్స్ నుండి ఆదేశాలు వచ్చినా కూడా, ఈ అధికారిని ఎందుకు కాపాడుతున్నారు? ఆయన వెనక అధికార–రాజకీయ దోస్తీ ఉందా? అనే అనుమానం కూడా కలుగుతుంది.ఇట్టి అధికారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న %అష్ట్రతీఏ% కమిటీ మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికుల సమక్షం లో కార్మిక శాఖ ముట్టడి మరియు సెక్రటేరియట్ ముట్టడి చేపడుతాం.




# పోలీస్టేషన్లను తనిఖీ చేసిన జిల్లాజోగులాంబ జోన్ డిఐజి

**- ఎల్ ఎస్, చౌహాన్ ఐపీఎస్**
**- అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డుల పరిశీలన**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 01 (నిజం చెపుతాం)సోమవారం రోజు " వార్షిక తనిఖీలలో " భాగంగా వనపర్తి జిల్లా పరిధిలోని పెబ్బేరు, చిన్నంబావి, పెద్దమందడి పోలీస్టేషన్లను జోగులాంబ జోన్ సెవెంత్ డిఐజి ఎల్ ఎస్, చౌహాన్ ఐపీఎస్. తనిఖీ చేశారు. డిఐజి కి ముందుగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం డిఐజి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీస్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీస్టేషన్లను సందర్శించి స్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ల పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఏ ప్రాంతాలలో నేరాలు, రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి, కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను పెబ్బేరు, చిన్నంబావి,పెద్దమందడి ఎస్సైలను, అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ.. విధుల పట్ల అంకితభావం ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యతని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. గ్రామాలలో, పట్టణాలలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేలా చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు మరియు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో మరియు ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తరుచూ వాహనాల తనిఖీ, నాకాబంది వంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవాలని ఆయన అన్నారు.పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిబద్ధతతో ఉండాలని తమకు కేటాయించిన విధిని సక్రమంగా నిర్వహించినప్పుడే అధికారుల మన్ననలు పొందుతారని, చేసిన పనికి గుర్తింపు లభిస్తుందన్నారు. విధి నిర్వహణలో క్రమ శిక్షణతో ఉండాలని, స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు పాటిస్తూ, ఫిట్ గా ఉండాలని అన్నారు.ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు పెబ్బేర్ ఎస్సై, యుగంధర్ రెడ్డి, చిన్నంబావి ఎస్సై, జగన్, పెద్దమందడి ఎస్సై, శివకుమార్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు

# మహబూబాబాద్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ హాస్టల్స్ ప్రారంభోత్సవానికి మంత్రుల రాక

**- మరియు వైద్య విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం**
**- మహబూబాబాద్ శాసనసభ్యుడు డాక్టర్ మురళి నాయక్**

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్, 01 (నిజం న్యూస్)మీడియా సమావేశంలో డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ స్థావరంలో వచ్చి రేపు బాయ్స్ హాస్టల్ గర్ల్స్ హాస్టల్ రేపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేస్తున్నారు. ముఖ్యంగా 2022 23 వ సంవత్సరమున మహబూబాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్స్ లో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ స్టార్ట్ చేయబడింది.అప్పటి నుండి ఇప్పటి వరకు మూడు బ్యాచ్ లు మూడు అకాడమిక్ బ్యాచ్ లు ఇక్కడ అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. ప్రతి అకాడమిక్ బ్యాచ్ కి 150 మంది విద్యార్థులు ఈ విద్యార్థులు మొత్తం ఆల్ ఇండియా కోటాలో కాకుండా అదేవిధంగా తెలంగాణ కోటాలో కూడా అంటే వివిధ రాష్ట్రాల నుంచి వివిధ జిల్లాల నుంచి ఇంచుమించు 80% మంది విద్యార్థులు ఇక్కడ ఉంటారుమహబూబాబాద్ జిల్లా ఇప్పుడిప్పుడే కొంచెం అభివృద్ధి చెందుతాఉంది.దాదాపు ఈ మూడు బ్యాచ్ లకు గాను 450 మంది విద్యార్థి విద్యార్థులను ఇక్కడ చదువుకుంటున్నారు. వీరికి ఇక్కడ అకామడేషన్ ప్రొవైడ్ చేయడం చాలా ఇబ్బందిగా ఉంది. బయట వారికి హాస్టల్ సరైన సదుపాయాలు లేక గతంలో జెఎన్టీయు ఇంజనీరింగ్ కాలేజ్ హాస్టల్ లో అక్కడ వాళ్ళకి స్టూడెంట్స్ లేక అడ్మిషన్స్ లేక ఖాళీగా ఉండడం వల్ల ఇక్కడ మన మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ విద్యార్థి విద్యార్థులను అక్కడ గత రెండు సంవత్సరాలుగా వాళ్ళకు ఆ హాస్టల్ లో అకామడేషన్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఈ సంవత్సరం కొత్తగా నీట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ జరిగింది.ఇంకొక కొత్త బ్యాచ్ రాబోతా ఉంది.అంటే ఇంచుమించు ఈ నాలుగు బ్యాచ్ లు కలిపి 600 మంది వైద్య విద్యార్థి విద్యార్థులు ఇక్కడ చదువుకోబోతున్నారు కాబట్టి వీళ్ళకు వాస్తవానికి అకామడేషన్ తీవ్ర ఇబ్బంది అందుకే నేను వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను అనేకమార్లు కలవడంతో చాలా బిజీగా ఉండి నేనే స్వయంగా వచ్చి మీ హాస్టల్స్ ని నేను సందర్శిస్తాను అక్కడున్నటువంటి వైద్య విద్యార్థి విద్యార్థులకు వాళ్లకుండే కష్టాలు నేను స్వయంగా తెలుసుకోవాలి అని చెప్పగానే కొంచెం జాప్యం జరిగింది. అందుకే వారు రావడంతోటి ఇక్కడున్నటువంటి మరొక ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మన ఉమ్మడి జిల్లా మంత్రులు శానపతి శ్రీధర్ రెడ్డి కొండా సురేఖ అదేవిధంగా మన డాక్టర్ రాంచంద్ర నాయక్ అదేవిధంగా మన ఎంపీ బలరాం నాయక్ కేంద్ర మాజీ మంత్రి ఇక్కడికి వచ్చి ఇక్కడ ఈ హాస్టల్ అదేవిధంగా హాస్పిటల్ అడ్మిషన్స్ దాదాపు మనకు నాలుగు సంవత్సరాలు అవుతా ఉంది.ఇప్పటికి పనులు నత్తనడకన జరుగుతా ఉన్నాయిఅందుకే స్వయంగా తానే అంటే ఆరోగ్యశాఖ మంత్రి వారే స్వయంగా వచ్చి పర్యవేక్షించి దీనిని రెండు మూడు మాసాలలో ఈ మెడికల్ కాలేజీని ఫుల్ ఫ్లెడ్జ్ గా దీన్ని నడిపించాలని ఒక మంచి గొప్ప ఉద్దేశంతోటి రావడం జరుగుతాఉంది.అందుకే రేపు వారు 11 గంటలకు ఇక్కడ మన గవర్నమెంట్ మెడికల్ కాలేజీ భాగంగానే మంత్రులందరూ చేరుకుంటారు.చేరుకున్న వెంటనే టీచింగ్ హాస్పిటల్ దాదాపు 350 పడకల హాస్పిటల్ ఏదైతే ఉందో అది నూతనంగా రేపు ప్రారంభోత్సవ కార్యక్రమం చేయబో డుతున్నాము. అది కేంద్ర స్థాయిలో ఉంది కాబట్టి వాటికి ఇప్పుడే శిలాఫలకం వేసి రేపు మనం శంకుస్థాపన కార్యక్రమం రేపు చేసుకోబోతున్నాం.అదేవిధంగా క్రిటికల్ కేర్ యూనిట్ కూడా ఇంచుమించు 23 కోట్ల 75 లక్షల రూపాయలతోటి ఆల్రెడీ ఫుల్ ఫ్లెడ్జ్ గా క్రిటికల్ కేర్ యూనిట్ స్టార్ట్ అయ్యింది.దాని ప్రారంభోత్సవం కూడా మనం రేపు చేసుకోబోతున్నాం. అదేవిధంగా బాలురు బాలికల హాస్టల్స్ ఇంచుమించు బాలికల హాస్టల్స్ 19 కోట్ల 6 లక్షల రూపాయలతో అదేవిధంగా బాయ్స్ హాస్టల్ 13 కోట్ల 69 లక్షల రూపాయలతోటి రేపు పూర్తిగా కంప్లీట్ అయిన ఈ రెండు హాస్టల్స్ ను అదేవిధంగా డైనింగ్ హాల్ కూడా మనం ప్రారంభోత్సవ కార్యక్రమం చేసుకోబోతున్నాం. ఇవన్నీ కలిపి ఇంచుమించు 250 కోట్ల రూపాయల శంకుస్థాపన కార్యక్రమం చేసుకోబోతున్నాం. మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మనం ఎంతో కష్టపడి ఏర్పాటు చేసుకున్నటువంటి మన ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్క కార్యక్రమాన్ని స్వయంగా మంత్రులే పర్యవేక్షించి వాస్తవానికి ఎందుకు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ నత్తనడకన జరుగుతా ఉంది. అభివృద్ధికి అదేవిధంగా ప్రారంభోత్సవానికి ఎందుకు నోసు కోవట్లేదు అనే ఉద్దేశంతోనే రేపు మనకు ఆరోగ్యశాఖ మంత్రులు వారు వచ్చి స్వయంగా పర్యవేక్షించి రెండు మూడు మాసాలలోనే ఫుల్ ఫ్లెడ్జ్ గా ఇక్కడున్నటువంటి మెడికల్ కాలేజీని ఇక్కడ మనం స్టార్ట్ చేద్దామని చెప్పడం జరిగింది. ఇంకా మహబూబాబాద్ జిల్లా గిరిజన జిల్లా ఇక్కడ చాలామంది గిరిజనులు చిన్న చిన్న పొరపాట్లకు లేకపోతే ఏదైనా చిన్న మనస్తాపానికి ఏదైనా గుర్రైనా కూడా వెంటనే మనకు హెర్బిసైడ్ అంటే ప్యారాక్విట్ అనే మందును వాళ్ళు తీసుకుంటున్నారుఅది తీసుకోవడంతోటి ఇంచుమించు ప్యారాక్విట్ మెడిసిన్ తీసుకున్న వాళ్ళు నాలుగు



గంటలలోపు ఆ గోల్డెన్ అవర్ ఏదైతే ఉందో నాలుగు గంటలలోపు వాళ్ళు గనుక హాస్పిటల్ కి చేరి అక్కడ వాళ్ళకి డయాల్సిస్ గనుక చేయగలిగితే వాళ్ళు బతికే అవకాశం దాదాపు ఇంచుమించు 60 నుంచి 70% ఉంటుంది. మనకు తెలిసిన సబ్జెక్ట్ ఏంటంటే ఒకసారి గనుక మనం ప్యారాక్విట్ తీసుకుని అదే గనుక రీనల్ డయాల్సిస్ గనుక చేసుకోకపోతే 100% పేషెంట్ మృతి చెందుతాడనేది మనకు తెలిసింది. అందుకే ఆరోగ్యశాఖ మంత్రి గత రెండు రోజుల క్రితం నేను పోయి ఈ ప్యారాక్విట్ తీసుకున్న ఎవరైతే వాళ్ళు పేషెంట్స్ ఉన్నారో వాళ్ళకి మనం రీనల్ డయాల్సిస్ కొరకు మనకు ఆల్రెడీ మన గవర్నమెంట్ హాస్పిటల్ లో 10 డయాల్సిస్ బెడ్స్ ఉన్నాయి. ఒక బెడ్ ను కేవలం ప్యారాక్విట్ పేషెంట్లకే డయాల్సిస్ మనం వాడుకుందాంఅందుకే ఇక్కడ మనం బహిరంగ సభలు పెట్టుకోవడం లేదు దయచేసి ఇది కేవలం ఆరోగ్యశాఖ మంత్రి ఇక్కడికి వచ్చి ఇనాగురేషన్ చేసుకొని మెడికల్ స్టూడెంట్స్ తోనే ఇంటరాక్షన్ కార్యక్రమం పెట్టబోతున్నారు. ఇంటరాక్షన్ కార్యక్రమం వారితోటి పరిచయ వేదిక అదేవిధంగా ఇక్కడ వాళ్ళతోటి పరిచయం అవ్వకుంటూ వాళ్ళకి ఇక్కడున్నటువంటి కష్టనష్టాలు ఇంకా ఏం చేస్తే బాగుంటుంది ఈ హాస్పిటల్ డెవలప్ కావాలంటే ఇంకేం చేయాలి అని సలహాలు సూచనలు వాళ్ళతోటి కూడా తీసుకుందాం. కాబట్టి రేపు మనమందరం సామాన్యం పాటించి ఇక్కడ ఈ కార్యక్రమాన్ని గ్రామగ్రామాల ప్రజలు వచ్చి ఇక్కడ ఇబ్బందులు కలిగించకుండా రేపు జరగబోయే ఏదైతే ప్రారంభోత్సవ కార్యక్రమం ఉందో సజావుగా కొనసాగేటట్టు సహకరించాలి ఈ గొప్ప కార్యక్రమం దాదాపు 250 కోట్ల రూపాయలతోటి మనం చేస్తున్నటువంటి వివిధ శంకుస్థాపన కార్యక్రమాలు విజయవంతం చేయాలి ఈ సమావేశంలో, ఆర్డీవో,అదేవిధంగా హాస్పిటల్ సూపరింటెండెంట్,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, డాక్టర్ వెంకట్. ఎమ్మార్వో, ఆర్ ఐ లు, పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలపై యువత అవగాహన ర్యాలీ

నిజం న్యూస్ అల్లూరి జిల్లా జీ.కే వీధి,సెప్టెంబర్ 1 మండలంలోని రింతాడ ప్రభుత్వ ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు నేషనల్ హైవే పై యువతి యువకులు గంజాయి,మద్యపానం, ధూమపానం అనేక చెడు వ్యసనాలకు యువత బానిస కాకూడదని అవగాహన ర్యాలీని నిర్వహించారు.నేటి సమాజంలో యువతీ యువకులు డ్రగ్స్ పై ఆసక్తి చూపుతున్నారని అలా బానిస అయితే కుటుంబాలతో పాటు జీవితం నాశనం అవుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ గంగ భవాని,సన్యాసిరావు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేను ఇండియా కూటమి అభ్యర్థిని కాదు




**- ఉప రాష్ట్ర పదవి రాజకీయ పదవి కాదు..**
**- అందుకే నేను రాజకీయాల్లో ప్రవేశించలేదు..**
**- చర్చకు భయపడి.. వెనక్కి తగ్గేదే లేదు..**
**- నా ప్రయాణంలో ఎలాంటి బ్రేక్ కాదు.. కొనసాగింపే..**

హైదరాబాద్: ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డితో( పలు పార్టీలు సమావేశం అయ్యాయి. సమావేశంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా నాసిర్ హుస్సేన్ తీవ్రంగా శ్రమిస్తున్నారని చెప్పారు. నా స్నేహితుడు, గైడ్, ఫిలాసఫర్.. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ నాసిర్ హుస్సేన్ అన్నారు. ఈ బాధ్యత మోయగలుగుతానా అనే సందిగ్ధావస్థ ఉ ందన్నారు. రాజకీయ ముళ్ల కిరీటాన్ని నెత్తిన పెట్టుకుంటున్నారని చాలా మంది అడిగారని వివరించారు. న్యాయశాస్త్ర పెనుబంధాన్ని ఎందుకు వీడుతున్నారని అడిగారని చెప్పారు. భారత సంవిధానంతో 53 ఏళ్లుగా నా ప్రయాణం కొనసాగుతోందని వెల్లడించారు. ఉప రాష్ట్ర పదవి రాజకీయ పదవి కాదు.. ఇప్పటివరకు ఐదుసార్లు రాజ్యాంగంపై ప్రమాణం చేశానని తెలిపారు. రాజ్యాంగానికి నిబద్ధుడై.. విధేయుడై ఉంటానని ప్రమాణం చేశానని పేర్కొన్నారు. రాజ్యాంగానికి విధేయతతో పాటు సంరక్షించాలని సంవిధానం చెబుతోందని తెలిపారు. నా ప్రయాణంలో ఎలాంటి బ్రేక్ కాదు.. కొనసాగింపే అన్నారు. అందుకే నేను రాజకీయాల్లో ప్రవేశించలేదని వివరించారు. నేను ఇండియా కూటమి అభ్యర్థిని కాదని, కూటమిలో భాగస్వామ్యం కాకపోయినా ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మద్దతు ఇస్తున్నట్లు చెప్పారని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడటం కోసమే ఉపరాష్ట్ర పతి ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రకటించారు. తనకు ఏ పార్టీలో సభ్యత్వం లేదు.. ఇకపై ఏ పార్టీ సభ్యత్వం స్వీకరించనని స్పష్టం చేశారు. ఓటు వేసే ప్రతి పౌరుడు రాజకీయ అభిప్రాయం కలిగి ఉంటాడని సూచించారు. దేశ పౌరుడిగా క్రమం తప్పకుండా ఎన్నికల్లో పాల్గొంటానని తెలిపారు. పౌర సమాజం ప్రతినిధిగా వివిధ సమస్యలపై మాట్లాడుతానని పేర్కొన్నారు. పౌరహక్కులు, సామాజిక న్యాయం గురించి మాట్లాడుతానని, రాజ్యాంగ ఆదేశిక సూత్రాల గురించి మాట్లాడుతాను.. ఆదేశిక సూత్రాలు అమలు చేసే ప్రభుత్వాల సిద్ధాంతాలకు చెందిన వ్యక్తిని అని జస్టిస్ సుదర్శన్ తెలిపారు. ప్రాథమిక హక్కులతో పాటు ఆదేశిక సూత్రాలు అమలు చేసే బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. వనరుల సంపద ఎవరి చేతిలో కేంద్రీకృతం కాకుండా ప్రణాళికలు రచించాలని సూచించారు. స్త్రీ, పురుష సమానత్వం పాటించాలని ఆదేశిక సూత్రాలు చెబుతున్నాయన్నారు. ఆదేశిక సూత్రాలు అమలు చేయాలని కోరితే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.ఒక తీర్పు గురించి చర్చ ప్రారంభమైతే దాన్ని ఆహ్వానించానని తెలిపారు. చర్చకు భయపడి వెనక్కి తగ్గుతానని అనుకున్నారు.. సవాల్ ను స్వీకరించి ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని తేల్చిచెప్పారు. నేను ఇచ్చిన తీర్పును చదవండి.. చర్చించండి.. సంభాషించండి.. నేను ఎక్కడైనా.. ఎవరినైనా సమర్థించినట్లు ఉంటే శిరస్సు వంచి మీ మాట గౌరవిస్తానని జస్టిస్ సుదర్శన్ వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు గురించి మాట్లాడేటప్పుడు.. అది చదివి మాట్లాడాలని సూచించారు. నాకంటే ముందు.. తర్వాత 11 మంది జడ్జిలు ఆ తీర్పు విన్నారని తెలిపారు. తీర్పులో ఒక్క అక్షరం, ఫులిస్టాప్, కామ ఎవరూ మార్చలేరని వెల్లడించారు. ఈ విషయాలు తెలుసుకుని ఉంటే అలాంటి భాష వాడరని జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

# మోదీ, పుతిన్ ద్వైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ: 25వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా చైనాలోని టియాంజిన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ద్వైపాక్షిక సమావేశం ప్రారంభమైంది. ఉక్రెయిన్ యుద్ధం గురించి సమావేశంలో ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఇరుదేశాల మధ్య బంధాలు మరింత బలోపేతమవుతున్నాయని ప్రధాని మోదీ( అన్నారు. ఇరు దేశాల మధ్య అనేక సవాళ్లను మనం అధిగమించామని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం గురించి తరుచూ చర్చిస్తూనే ఉన్నామన్నారు. ఉక్రెయిన్ యుద్ధానికి( ముగింపు పలకాలని మానవాళి కోరుతోందని మోదీ సూచించారు. యుద్ధం విషయంలో ఇరుదేశాలు నిర్మాణాత్మకంగా వ్యవహారిస్తాయని ఆశిస్తున్నామని నరేంద్ర మోదీ తెలిపారు.కఠిన పరిస్థితుల్లోనూ భారత్-రష్యా భుజం భుజం కలిసి నడిచాయని మోదీ వెల్లడించారు. మన సహకారం ఇరుదేశాల ప్రజలకే కాదు.. ప్రపంచశాంతి, స్థిరత్వానికి దోహదమని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. అధ్యక్షుడు పుతిన్‌తో తన సమావేశం ఎల్లప్పుడూ చిరస్మరణీయని అభివర్ణిస్తూ ప్రధానమంత్రి మోదీఈ భావాలను ప్రతిధ్వనించారు. అనేక విషయాలపై సమాచార మార్పిడికి అవకాశం లభిస్తుందని, తాము నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నామని మోదీ అన్నారు. ఇరువైపులా క్రమం తప్పకుండా ఉన్నతస్థాయి భేటీలు జరిగాయని పేర్కొన్నారు. ఈ ఏడాది డిసెంబర్ లో 23వ శిఖరాగ్ర సమావేశం నిర్వహించనున్నట్లు మోదీ తెలిపారు. శిఖరాగ్ర భేటీ కోసం 140 కోట్ల భారతీయులు ఎదురుచూస్తున్నారని వివరించారు. ఇరుదేశాల విశేష భాగస్వామ్య విస్తృతిని ప్రతిబిస్తోందన్నారు.



# పిజిఆర్ఎస్ నిర్వహణ పై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి

**- పి4 నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**

నిజం న్యూస్ అల్లూరి జిల్లా న్యూస్ జీ కె వీధి మండల రిపోటర్ పాడేరు, సెప్టెంబర్ 01: పిజిఆర్ఎస్ పూర్తి స్థాయి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి, పి4 నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి, పి4 నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు.జిల్లా కలెక్టర్ అందరూ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ లు, మండల స్పెషల్ ఆఫీసర్ లు, వివిధ శాఖ జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, తహాశీల్దార్లతో పిజిఆర్ఎస్, పి4, ఇపిటిఎస్ అప్లోడింగ్ నిర్వహణ పై సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి. నేటికీ నమోదైన పిజిఆర్ఎస్, పి4, ఇపిటిఎస్ అప్లోడింగ్ వివరాలపై మండలాల వారీగా ఆరాతీశారు. ంప్రతి ఒక్క అర్జీదారునితో గ్రీవెన్స్ ని పరిష్కరించే అధికారి మాట్లాడాలి. అర్జీదారిని సమస్య పరిష్కారం కాకపోయినా, అర్జీదారుడు సమస్య పరిష్కారంలో సంతృప్తి చెందకపోయినా సమస్య కొత్తదిగానే రీ ఓపెన్ జరుగుతుంది. కనుక అత్యంత ప్రాధాన్యత తో సమస్యలు పరిష్కరించాలని అందరూ జిల్లా అధికారులకు, మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్ లకు, ఎంపిడిఓ లకు, తహసీల్దార్ లకు ఆదేశించారు. పిజిఆర్ఎస్ నిర్వహణ అమలుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తూ పూర్తి స్థాయిలో పరిశీలించి, ధరఖాస్తూ దారులతో మాట్లాడి వారు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. తహసీల్దార్ లు, ఎంపిడిఓలు పూర్తి భాధ్యతవహించి సరైన ఎండార్స్ మెంట్ ఇవ్వాలన్నారు. వర్క్ షాప్లు నిర్వహించి ఫీడ్ బ్యాక్ తీసుకొని, అందుకు కావలసిన చర్యలు చేపట్టాలన్నారు. రెడ్రసెల్ సంతృప్తి కరంగా లేవని పిజిఆర్ఎస్ అమలులో ప్రగతి సాదించాలంటే సంబంధిత అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి అన్నారు. పాడేరు, చింతూరు, రంపచోడవరం సమగ్ర గిరిజనాభివృద్ధికి సంస్థ కి వస్తున్న దరఖాస్థుల వివరాల పై ఆరాతీసి ఇంజనీరింగ్ ఇఇ మాత్రమే ధరఖాస్తూ దారునికి స్వయంగా ఫోన్ చేసి పరిష్కారం చూపాలన్నారు. అదేవిధంగా అందరూ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ అధికారులు అర్జీదారునికి ఇచ్చే ఎండార్స్మెంట్ లో జిల్లా స్థాయి అధికారి మాత్రమే సంతకం చేసి, వారితో ఫోన్ చేసి మాట్లాడి సమస్య పరిష్కారంలో చూపిన చొరవ వివరించాలి. ఐటిడిఎ పరిధిలో ఉన్న పిజిఆర్ఎస్ అమలుపై సమీక్షలు చేపట్టాలన్నారు.జిల్లాలో నేటికీ 352 సచివాలయాలకు గాను 329 సచివాలయాలలో %ా%4 కింద దత్తత చేసుకోవడం జరిగిందన్నారు. మండలం స్థాయిలో మండలం ప్రత్యేక అధికారి పూర్తి భాధ్యతలు వహించాలన్నారు. మండలం ప్రత్యేక అధికారి మండలం అధికారులు అందరితో ముఖ్యంగా ఎంపిడిఓ, తహసీల్దార్, మండల ఎడ్యుకేషన్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులతో సమావేశాలు నిర్వహించాలాన్నారు. మండల ప్రత్యేక అధికారి, తహసీల్దారులు, మండల అభివృద్ధి అధికారులు సమన్వయంతో మార్గదర్శులను గుర్తించి బంగారు కుటుంబాలకు దత్తత కార్యక్రమాలు టార్గెట్స్ పెట్టుకొని పనులు వేగవంతం చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించి వేగవంతం చేయాలన్నారు. రానున్న వారం రోజుల్లో పి4 దత్తతలో మంచి పురోగతి సాధించాలని కోరారు.ఇపిటిఎస్ అప్లోడింగ్ వేగవంతం చేయాలని కార్యాలయానికి సంబంధించిన జిఓలు, మెమోలు, సర్క్యులర్ లు, ప్రొసీడింగ్స్, వంటి డాక్యుమెంట్లు అన్ని సకాలంలో ఇపిటిఎస్ లో అప్లోడ్ చేయాలన్నారు. మండల కేంద్రంలో అప్లోడ్ చేయడానికి సచివాలయ సిబ్బందిని వినియోగించు కోవాలన్నారు. ప్రతీ రోజు కొన్ని డాక్యుమెంట్లు అప్లోడ్ చేసేలా ప్రతీ



కార్యాలయంలో ఒక ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ కి జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ్, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు కె. సింహాచలం, అపూర్వ భరత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శు భం నొక్వాల్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, జిల్లా %ా%4 ప్రత్యేక అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ మరియు ఇంచార్జ్ డిఆర్ఓ ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కోట ప్రసాద్, డిఆర్డిఎ పిడి వి.మురళీ, డ్వామా పిడి విద్యాసాగర్, ముఖ్యప్రణాళికాధికారి పి.వి.ఎల్.ప్రసాద్, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్, ఎంపిడిఓ లు, తహాసిల్దార్లు, అందరూ మండల, నియోజక వర్గాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి..







**- కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్**

కాకినాడ, సెప్టెంబర్ 1 (నిజం ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్, జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషబీ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సీపీవో పీ త్రినాథ్, ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాల రావు తదితర అధికారులు హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం-517 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కింద ఆయా శాఖల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆయన తెలిపారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒకే అంశంపై మరల మరల దరఖాస్తులు నమోదు అవుతున్న అంశాలపట్ల అధికారులు దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు.(మీకోసం.ఏపీ.జివోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు. విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్ లను పంపిణీ చేసిన జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్.సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ నిధులు రూ.4,05,000 వేలతో రూ. 9 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.45 వేల ఖరీదైన ల్యాప్ టాప్ లను కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్.. జేసీ రాహుల్ మీనా, డీఆర్వో వెంకటరావు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ ఎవై.శ్రీనివాసు ఇతర అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ద్వారా అర్హులైన డిగ్రీ చదువుతున్న దివ్యాంగులకు కొత్తగా ల్యాప్ టాప్ అందించడం గొప్ప శుభ పరిణామం అన్నారు. దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు వెంటనే ల్యాప్ టాప్ లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ డిగ్రీ ఆ పై చదువుతున్న విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ద్వారా ల్యాప్ టాప్ ను ఉ చితంగా అందిస్తుందన్నారు. అర్హత కలిగిన వారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ల్యాప్ టాపులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛనలు పంపిణీ కింద జిల్లాలో 2,72,497 మందికి రూ.117.66కోట్లు పంపిణీ..

**- కాకినాడ జిల్లా ప్రత్యేక అదిఁకారి జి.వీరపాండ్యన్**

కాకినాడ, సెప్టెంబర్ 1 (నిజం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సామాజిక భద్రతే ధ్యేయంగా ఎన్టీఆర్ భరోసా కింద అందిస్తున్న సహకారాన్ని సద్విని చేసుకోవాలని కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి. వీరపాండ్యన్ పేర్కొన్నారు. సోమవారం పెదపూడి మండలం రామేశ్వరం గ్రామంలో పేదలకు సేవ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి. వీరపాండియన్.. జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీఆర్డీఏ పీడీ జీ.శ్రీనివాసరావు ఇతర అధికారులతో కలిసి పంపిణీ చేశారు. తొలుత వెలగపాటి రామలక్ష్మి కి వితంతు పింఛను, శికోటి రాజేష్ కు విభిన్న ప్రతిభావంతుల పింఛను, కొల్లా బత్తుల కుమారికు వితంతు ఫించను, కొల్లా బత్తుల మణి బాబుకు విభిన్న ప్రతిభావంతుల పింఛను కింద ఆర్థిక సహాయాన్ని ప్రత్యేక అధికారి వీరపాండియన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రతినెల





మొదటి రోజున ప్రభుత్వ ఉద్యోగులు ఇంటి వద్దనే పింఛన్ సొమ్ము అందిస్తున్నారా, కుటుంబ సభ్యుల వివరాలు, ఆర్థిక, ఆరోగ్య పరిస్థితి, ప్రభుత్వం నుంచి అందుతున్న సేవలు వివరాలను పింఛనుదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ బృహత్తర కార్యక్రమం సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛనలు పంపిణీ కి సంబంధించి జిల్లాలో 2,72,497 మందికి రూ.117.66కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పెదపూడి మండలం రామేశ్వరం గ్రామంలో 819 మంది పింఛను దారులకు రూ. 34,11,000 వేలు సచివాలయం సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, డీఎంహెచ్ఓ డా.జె.నరసింనాయక్, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తహసీల్దార్ పీవీ.సీతాపతిరావు, రామేశ్వరం సెక్రెటరీ ప్రసన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.